SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

రంగాచార్యులు, దీవి

తల్లికోటయుద్ధము

ఈగావారిపాళెం, 1927

Record no. 414

Raṅgācāryulu, Dīvi

Tallikōṭayuddhamu

Īgāvāripāḷeṃ, 1927

Record no. 414

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

రంగాచార్యులు, దీవి.

తల్లికోటయుద్ధము : చరిత్రాత్మకమగు డ్రామా / దీవి రంగాచార్యులు వారిచే వ్రాయబడినది.- ఈగావారిపాళెం : డి. రంగాచార్యులు, 1927.

106 p. ;22 cm.

Record no. 414

Rangācāryulu, Dīvi.

Tallikōṭayuddhamu : caritrātmakamagu ḍrāmā / Dīvi Rangācāryulu vāricē vrāyabaḍinadi.- Īgāvāripāḷeṃ : Ḍi. Rangācāryulu, 1927.

106 p. ;22 cm.

Record no. 414

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began:

సారస్వత నికేతనము

వేటపాలెం

పుస్తకము పేరు [illegible]కోటయుద్ధము

గ్రంథకర్త [illegible]

పుస్తకము సంఖ్య 1444

రాజా రామమోహనరాయ్ లైబ్రరీ ఫౌండేషన్
కలకత్తావారి గ్రాంటుతో బైండింగ్ చేయబడినది

రామా బైండింగ్ వర్క్సు. రెడ్డిగారి మేడవద్ద, చీరాల

NBIL-47238 [illegible]

26/21

[illegible]

1444

1444

1444

1444

శ్రీరస్తు.

శ్రీరామచన్ద్రాయ నమః.

శ్రీమద్విఖనస మహాగురవే నమః.

కళాకల్పవల్లీ గ్రంథమాలా—సప్తమకుసుమము.

తల్లికోట యుద్ధము.

(చరిత్రాత్మకమగు డ్రామా)

బాపట్ల, శతావధాని, శ్రీమాన్, దీవి. రంగాచార్యులు

(నేచ్యురోపతిక్ డాక్టర్)

వారిచే వ్రాయబడినది,

Saraswata Niketanam Acc. No. Vetapalem.

1444

894.8132

తె॥సా౦-212
ర౦.ది-ల

1444

శ్రీమాన్, భిషగ్వర డి. రంగాచార్యులు, ఏ. ఎం. ప. సి. వారిచే

శ్రీవైఖానస ముద్రాక్షరశాలయందు ముద్రించి

ప్రకటింపబడినది.

ఈగావారిపాలెం.

1937.

కాపీరైట్ రిజిస్టర్డు]

[వెల. 0—12—0

ఈ నాటకమున వచ్చుపాత్రలు.

పురుషులు.

1. రామరాజు (విజయనగర చక్రవర్తి.)
2. బుద్ధిసాగరుఁడు (మంత్రి)
3. తారానాథుఁడు (గోలకొండమంత్రి)
4. చక్రధరుఁడు (రామరాజు రెండవమంత్రి)
5. విజయసింహుఁడు (సైన్యాధిపతి)
6. శ్రీధరుఁడు (దేశభక్తుఁడగు యోగి)
7. తిరుమలరాయుఁడు (రామరాజు సోదరుఁడు)
8. వెంకటాద్రి (రామరాజు ద్వితీయసోదర
9. అదిల్ షహా (బీజపూర్ నవాబ్)
10. గోలకొండనవాబు
11. అహమ్మదునగర నవాబు
12. బీదర్ నవాబు
13. బీరార్ నవాబు

స్త్రీలు.

1. జగన్మోహిని (విజయసింహుని ప్రేయ రాయచూరు దుర్గాధిపుని పుత్రి
2. స్వర్ణకుమారి (జగన్మోహిని చెలికత్తె)

ఇంకను రహస్యవార్తాసంగ్రహ శాఖాధికారి రక్షకభటా పెక్కండ్రు యోధులు సేవకులు, నావికులు తలవరులు రక్షకభ పౌరులు మున్నగువారు వత్తురు.

పీఠిక.

ఆర్యులారా?

ఈనాటకము "విజయనగరసామ్రాజ్యము"ను నవలయందలి యా ఖ్యాయికను నాధారముగాఁగొని వ్రాయఁబడియె. దీనినిమన్మిత్రులు గొంటఱ ప్రోత్సాహముచే నాలు సంవత్సరములకు ముందే వ్రాసితిని. కారణాంతరములచే దీనినిగూడ నాశాల్యమున వ్రాసిన నాటకములు నవలలువలెఁ బ్రచురింపనొల్లకుని, నావ్రాతపొత్తముల పెట్టెయందుంచి అస్మన్మిత్రులును, బంధుగులునగు బాలకళానిధి శ్రీమాన్ దీవి. చార్యులుగారు మాగృహమునకు విచ్చేసినప్పుడీ నాటకమునుజూచి రెడఁకి నాందిన వ్రాసి తమ గ్రంథమాలయందుఁ బ్రచురించెద మని ప్పినందున వారికిదీని నొసంగితిని. వారునాయందు నిర్వ్యాజానురాగ న నాందిప్రస్తావనలు వ్రాసి యీ నాటకమును లోకమునకు వెలుగ ఁజేసి నందున వారికెంతయుఁ గృతజ్ఞుడను.

నేను దాపున నుండకయే యీపుస్తకము ముద్రింపఁబడినందున సంఖ్యాకములగు ముద్రణాస్ఖాలిత్యము లున్నవి. అయినను నాసా మునంతవఱకు సవరించి హానినీగ్రంథము తుదిఁ దప్పొప్పుల పట్టికయుఁ చ్చితిని. గుణగ్రహణపారీణులు దోసఁగులేవేని సదయులై తెలిపిన ద్వితీయ ముద్రణమున సవరించి ముద్రించెదను. గుణదోషములు ర లే నిర్ణయించెదరు గాక.

దీవి, రంగాచార్యులు.

కృతజ్ఞత

చరిత్రాత్మకమగు నీపొత్తమును చక్కని (ప్లాటు) కథావిధానమర్చి మా "కలాకల్పవల్లీ గ్రంథమాల"కొసంగిన (బాపట్ల) శతధాని ప్రకృతిశాస్త్రవిద్వాన్ (నేట్యురోపతిక్ డాక్టర్) శ్రీ దూర్వాసుల రంగాచార్యులవారి కెంతయు నాకృతజ్ఞతను వెలిబరచు చున్నాను. గ్రంథమును ముద్రింప నారంభించిన మాసోదరులగు కీ. శే. బాలనిధి, డి. శేషాచార్యులవారి పేరుతో సయ్యది ప్రచురింపబడు నవము గలుగకుండి నందులకు మాత్రము మనం బెక్కుడు తపించుచున్నను గానివారిసంకల్పము పూర్తియైనదని తృప్తి జెందుచున్నాను.

భావపుష్టియు, భాషాప్రౌఢిమయు, కథావైచిత్ర్యమును యీయుత్తమగ్రంథము పాఠకమహాశయుల మన్ననలకు పాత్రిభూతం రాగలదను విశ్వాసముతో దీనిని కలాకల్పవల్లీ గ్రంథమాలయందు మకుటముగ ముద్రించుటయైనది.

ఇది చారిత్రికమగు కథయగుటచే పాఠకుల కెక్కుడుగ నీతిభద్యవ సాహయోద్బోధకంబగుట యుండెంటి మాత్రము సందియముతో ఆచార్యులవారికిగల ప్రకృతిశాస్త్రపరిజ్ఞాన మీతీరునను ద్బోధము చేననుటలో హాశ్చర్యమేమున్నది!

దయామయుడగు పరమేశ్వరుని కృపచే గ్రంథమా చంద్రార్కముగ వర్ధిల్లుగాక యని విశ్వసించు చున్నాను.

ఇట్లు

యీగావారిపాళెం ౨౦–౧౨–౨౬
డి. రంగాచార్యులు ఎ. ఎం. ఎ.
సంపాదకుడు

శ్రీరస్తు.

తల్లికోట యుద్ధము.

తప్పొప్పుల పట్టిక.

పే	పంక్తి	తప్పు	ఒప్పు
౧	౬	కంఠెబ్రాణ	కంఠెంబ్రాణ
౧	౨	గొల్లగొట్టె	గొల్లంగొట్టె
౨	౫	పతిబ్రతా	పతిబ్రత
౮	౪	హితమార	హితమార్గ
౮	౮	కంణి	కరణి
౯	౯	గఱువని	గఱవని
౮	౧౭	—	భటానీకముల్
౮	౨౩	ముపేక్షించ	మపేక్షించుట
౧౦	౩	—	మండిరిశేముషీమహిత యుగంధర
౧౦	౪	—	కృతగౌరవోన్నతి
౧౦	౨౧	మద్రిక్తుడై	మద్రిక్తుండై
౧౧	౨౦	బీజన్	బీదర్
౧౧	౨౦	నవాబువెల్లి	నవాబువెల్ల
౨	౧౩	చేరగన్	చేరంగన్
౨	౧౭	పేరొందు	పేరొందు
౨	౧౯	వెసమూనికి	వేసమూనికి
౨	౨౩	సంఖ్యాకులగు	సంఖ్యాకులరగు
	౧	జేయుదివురట	జేయుందివురటు
	౮	నిక్పృష్టులై	నికృష్టులై
	౧౦	ప్రయోజనంబు	ప్రయోజనంబుకై
౯		గుండియలాగ	గుండియలాంగ
౨౧		గ్రాలెండిన్	గ్రాలెడిన్
౧౪		భక్తిన	భక్తిన
౧౬		రక్షుణజేయు	రక్షుణంజేయ
౧౭		త్యాజింతు	త్యజింప
౧౫	౨౨	ఎణుంగ	ఎఱుంగ
౧౬	౧౮	చేయుచున్న	చేయుచున్న
౧౬	౨౨	చ్చరితుల్	చ్చరితుస్
౧౭	౮	శేముషీమతులచే	శేముషీయుతులచే
౧౯	౪	యంబుసన్	యంబుసున్
౨౦	౪	బుద్ధిసాగరునివాశ్రితవరె-బుద్ధిసాగరునివాశ్రితవతె	
౨౦	౧౫	పంచితివా	పఱచితిరా
౨౦	౧౩	కేటికా	కేటికో
౨౩	౨౫	దురాలోచన	దూరాలోచన
౨౪	౭	శేముషీమతియైన	శేముషీమంతుడౌ
౨౫	౭	మాత్రము	మాత్రమున
౨౫	౧౦	నైయ్యముగ	నైయ్యమున
౨౫	౧౪	కూరు	కూర్చిరు
౨౫	౨౭	జగన్మోహినింజూచితనలో (జగన్మోహినింజూచితనలో)	
౨౬	౮	పద్మనేత్ర	పద్మనేత్రి
౨౬	౧౭	జ్రాలగుంబండ్లు	జ్రాలునుబండ్లు
౨౬	౨౭	యోగవరా	యోధవర
౨౭	౩	స్వస్థంత	స్వస్థత
౨౭	౧౬	యోగింద్రుడుంగాచు-యోగింద్రుడుగాచు	
౨౮	౧౮	తీరా	ధీరా
౨౮	౨౧	పారస	సార
౨౯	౧౦	సాద్య్వము	సాధ్యము[లికా
౨౮	౨౪	తరంగమైమాలికా	తరంగమా

పే	పంక్తి	తప్పు	ఒప్పు
౩౦	౧	దలచి	దలఁచి
౩౩	౧	చక్రధరుడు	చక్రధరుఁడు
౩౩	౯	ప్రోద్ధాము	ప్రోద్ధామ
౩౩	౧౭	డెవ్వడై	డెవ్వఁడై
౩౩	౨౨	తోదజెప్పు	తోడఁజెప్పును
౩౪	౯	ద్యోగియులలోగాదు	ద్యోగియులలోఁగాదు
౩౫	౧౦	యనరోపకారము	యనర్ఘోపకారము
౩౫	౨౧	తనలో	(తనలో)
౩౬	౫	దేయనగా	దేమనఁగా
౩౬	౨౩	నిర్వ్యాజ్యపూజ్య	నిర్వ్యాజపూజ్యా
౩౬	౨౬	దర్పంబున	దర్పంబునఁ
౩౭	౧౦	దుస్సహాకవర్ధండహ్య	దుస్సహాకనద్ధందహ్య
౩౮	౨	మెల్లగలేచి	(మెల్లగలేచి)
౩౮	౬	రాజ్యకార్య	రాజకార్య
౩౮	—	రాగాన్విగుడు	రాగాన్వితుఁడు
౩౮	౧౫	కృత్యముల	కృత్యములఁ
౩౯	౬	నీమ్రోహుల్	నీద్రోహుల్
౩౯	౬	గలరాండ్రరాష్ట్ర	గలరాంధ్రరాష్ట్ర
౩౯	౮	మోసగాండ్రనిక	మోసగాండ్రనిఁక
౩౯	౯	మరియు	మఱియు
౩౯	౧౦	మనువకుడీవేళ	మఱువకుఁడీవేళ
౩౯	౧౨	తీగుర్రిలు	తింపుర్రిలు
౩౯	౧౩	డీకాలము	డేకాలము
౪౧	౩	కొందరు	కొందఱు
౪౧	౧౦	సాగరుడు	సాగరుఁడు
౪౧	౧౪	యపరాధమ్మును	యపరాధము
౪౧	౧౫	మాయుకాంత	మాయకాఁత
౪౨	౨౦	బ్రయోగించి	ప్రయోగించి
౪౨	౨౪	జెండాచ్చి	జండాచ్చి
౪౨	౨౯	అస్యమిత	అత్యమిత
౪౩	౨	మగుపింటా	మగునపింశా
౪౫	౧౪	చున్నాఁడని	చున్నారని
౪౫	౧౫	మిమ్ముబ్రార్థించు	మిమ్ముఁబ్రార్థించు
౪౫	౨౭	బూనినచోఁపనులు	బూనినచోఁబనులు
౪౭	౨	అప్పటికైనా	అప్పటికైన
౪౮	౮	తముద్వల్లి	తమర్వల్లి
౪౮	౧౬	దీర్ధాలోచన	దీర్ఘాలోచన
౪౯	౬	శోకమునకృశిం	శోకమునఁగృశిం
౪౯	౯	యుక	యుఁక
౫౦	౩	కేలజిక్కి	కేలచిక్కి
౫౦	౧౦	సంతసముకోపాడు	సంతసముఁగాపాడు
౫౦	౨౧	నితో	నీతో
౫౦	౨౨	అవతలికి	అవలకు
౫౦	౨౨	లేముం	లేకుండ
౫౧	౨	వరలు	వఱలు
౫౨	౧౦	[illegible]ట్టెదాన	యట్టెదానఁ
౫౨	౨౬	నివ్వెరఁజెంద	నివ్వెఱఁజెంద
౫౩	౪	ధీంశతుర్రి	ధీరశతుర్రి
౫౩	౨౧	సంశయించ	సంశయింప
౫౪	౪	నిశ్చలమ్ములై	నిశ్చలములై
+౫౪	౮	విబుధనమ్మతము	విబుధసన్నుతము
౫౪	౧౪	గాక	కాక
౫౫	౫	అసురాళి	అసుర
౫౫	౭	వేమంబున	వేమంబు
౫౭	౧౬	అట్టివే	అట్లే
౫౭	౨౧	అనుతాపము	అనుర

రామ:—(దఃఖముతో) అనఘులారా! నన్నుఁ బోలు దురదృష్టవంతుల నెందును మీరు కానఁజాలరు.

మ. భరమై శాంతకరంబునై భయదమై ప్రాగ్భారఖేదంబునై
దురితోద్యద్వడబానలావృతమునై దుఃఖప్రహారంబునై
స్థిరమై దుర్ఘటమై యలంఘ్యమగు నీ పుత్రసంతాప సా
గరమేరీతిని దాఁటువాఁడ బ్రతుకంగా లాభమున్నే యిఁకన్

నిక్కముగ నాజీవితముపై నాకు నిరాశ జనించుచున్నది. ఇపుడు జీవన్మృతుఁడ. నా నెయ్యంపుసుతునితో నాయసువు లపుడే దివికేఁగెను.

తిరు:—అన్నయ్యా! ఉపశమిల్లుఁడుపశమిల్లుఁడు. ఎప్పుడు నీవిధముగ విచారమువొందఁదగునా!

వెంక:—అన్నయ్యా! నీవంటి ధీరోత్తములాపదలయందు నితరులవలె విలపించుట పాడియా?

రామ:—తమ్ములారా! మీరెంత యోదార్చినను నేలులై, [illegible] సముద్రములై, పయోనిధులై, పొంగి పొఱలివచ్చు నాదుఃఖము మాత్రి మాఁగకున్నది.

చక్రి:—పుత్రసంతాపము భరించువారికే తెలియును గాని యొరుల కూహించుటకు నైన నలవికాదు.

బుద్ధిసా:—మహారాజా! తమ రెఱుఁగని ధర్మమేదియు లేదు, మీదు రాజ్యకార్యముల యందలి దృష్టియుంచక సతత చింతా నిమగ్న హృదయులయి యుండుట పాడికాదని మీ యీ భృత్యుఁడు విన్నవించుచున్నాఁడు.

విజయ:—తమ రెల్లప్పు డీవిధముగనే యున్నచో శత్రువులు మఱల విజృంభించి మనరాష్ట్రముపై వారిమాడ్కుల పాఱింతురు. కాన మీరు మాయందును బ్రజల యందును అపారవాత్సల్యముంచి యుపశమిల్లుదురుగాత.

రామ:—బుద్ధిసాగర విజయసింహులారా! మీరుచెప్పినచొప్పెల్ల యథార్థమే. ఆ వర్తిలుట నాకధికృత్యమే కాని:

తే.గీ. ప్రిదిగిజీర్ణంబయిన యీ శరీరమిఁక న
హీనరాజ్యభరంబు వహించు టెట్లు!

పుత్రసంతాప భారంబు మోయు టెట్లు?
చటుల శత్రువిజృంభణ సైఁచు టెట్లు?

మసలతు రాష్ట్రీయుల యందఱిలో విజాపుర నవాబగు నదిల్ శహాయును నాతఁడు సరసుని వలెఁ గాన్పించుచున్నాఁడు. అతనితాతదండ్రుల నాఁటినుండియుఁ గూడ వారు మన సామ్రాజ్యమునకు లోఁబడియే యున్నారు.

(భటుఁడు ప్రవేశము.)

భటుఁడు.—మహారాజా! విజాపురసుల్తానగు అదిల్ శహా తమదర్శనార్థమై నిరీక్షించుచున్నాఁడు.

మహా.—సరే ఆనవాబుగారి నిటకుఁ దోడ్కొనిరమ్ము.

(భటుఁడు నిష్క్రమించును.)

రామ.—ఈ నవాబునకు మనయందుఁ బ్రేమయు విశ్వాసము భక్తియు మెండు. మన మతనిగుఱించి సంభాషించుచుండఁగనే కాకతాళీయముగ నాతఁడే యిట కేతెంచెను.

(అదిల్ శహా ప్రవేశము)

అదిల్.—(తనలో) ఓహో! ఇదియే రామరాజు సభాస్థానము. ఇపుడీతఁడు పుత్రశోకవ్యాకుల మానసికుఁడై యున్నట్లు వింటి. నేనిపు డీతని నూరడించి యితనియనుగ్రహము వడసిన పిదప నే నుద్యమించిన కార్యక్రమము నిరభ్యంతరముగ నెఱవేర్తును.

(రామరాజును సమీపించి)

భూపాలాగ్రణి! యుష్మత్కుమారరత్నము మరణవార్త వినినప్పటినుండియు నా శరీరము కంప మొందుచున్నది. నేను నాపురమునందుండఁజాలక తమస్థితియెట్లున్నదో తెలియమి దిగులొంది తమ దర్శనార్థము వచ్చియున్నాను.

రామ.—(దుఃఖముతో) నాయనా! అదిల్ శహా! తుదకు నాకీస్థితి సంప్రాప్తమాయెను. కష్టసుఖములు నిర్ణయింప నెవరు కర్తలు. నాయనా! ఇటఁ గూర్చుండుము. (తనప్రక్కనున్న పీఠికఁ జూపుచున్నాఁడు.)

అదిల్.—అయ్యో! నీకుమారుని మఱువఁగ దిక్కులేని నేను జనిపోఁగూడదా, ఎట్టిసత్కీర్తిపరుఁడు ఎట్టి సుగుణాలవాలుఁడు ఎట్టి బుద్ధికౌశలుఁడు తలఁచుకొనిన నా[illegible]వానికే గుండియలు ఝల్లుమనుచుండ సకల సుగుణరాశియగు సుతునిఁ గోల్పోయిన[illegible] మీ రెట్లు దివానిశలు పలవించుచున్నారో కదా!

బుద్ధి.—(విజయసింహునితో రహస్యముగా) ఇదియంతయుఁ గృత్రిమముగఁ గన్పట్టుచున్నది.

విజయ:—నాకు నట్లేతోఁచుచున్నది.

రామ:—నాయనా! అదిల్ శహా! అయ్యో నీవట్లనుకొనియెదవేల (తనలో) ఎందులకో కాని యీతనిపై నాకు నితనిఁ జూడఁగనే నిర్వ్యాజానురాగము వొడముచున్నది.

అదిల్:—రామరాజుగారూ! తమరీదుఃఖము వాసి యెప్పటివలె నుండుఁడు. లేనిచో కంటకులగు రిపులు మఱల విజృంభింతురు. మీరు నన్ను మీకిష్టమున్నచో—నామీఁద నపారవాత్సల్యమున్నచో—నాపై విశ్వాసమున్నచో ఈమీభక్తుని—ఈమీవిశ్వాసపాత్రుని—ఈ మీకంటె నొండులు దిక్కుగాని యండగాని లేనివీనిని—మీ కుమారుని మాఱుగఁ జూచుకొనుఁడని వేఁడుచున్నాను.

బుద్ధి:—(రహస్యముగా) విజయసింహా! నిక్కముగ నీవనినట్లే యితఁడు తేనెఁబూసినకత్తియే—గోముఖవ్యాఘ్రమే—పయోముఖ విషకుంభమే—చూడుము వాని టక్కరి మాటలు.

రామ:—(తనలో) నిజముగ నీతఁడు మహమ్మదీయుఁడైనను నితనికి నాయందు భక్తి విశ్వాసములు గలవు. వీనిగుఱించి వినినప్పటికంటెఁ జూచినప్పుడే సుగుణములు విస్పష్టముగాఁ దెలియుటే కాక వీనియం దనురాగము జనించుచున్నది. యథార్థముగ నీతఁడు విశ్వాసపాత్రుఁడని నానమ్మకము.

(ప్రకాశము) అదిల్ శహా! నీవనినయట్లె నాపుత్రతుల్యునిగ నెంచి ప్రేమించెదను గాని నే నుడివినటుల సల్పెదనని వాగ్దానము చేయవలయును.

అదిల్:—(తనలో) ఓహో! యేకు మేకైనదే. అయిన నితఁడేమిచెప్పునో చూతునుగాక. చూచుటయే కాదు. చెప్పినటుల చేయుదునని నుడువుదునుగాక (ప్రకాశము) తండ్రీ మీపుత్రుఁడు—మీభక్తుఁడు—తమ చిత్తానుసారముగ వర్తించుటకు సంసిద్ధుఁడై యున్నాఁడు.

విజ:—(రహస్యముగ బుద్ధిసాగరునితో) ఏమీ ఈతని జిత్తులు. మనకన్నుల దొందుటనే మోసముచేయుచున్నాఁడు.

బుద్ధి:—స్త్రీహత్యయు భ్రూణహత్యయుఁ జేయఁజంకనియితఁడు స్వవాగ్దాన వ్యాఘాతమునకుఁ గాని స్వప్రమాణ వ్యాఘాతమునకుఁ గాని శంకించునా?

క్ష:—సార్వభౌమా! నిశ్చయముగ నితనికి మనపై నత్యధిక భక్తి గలిగి యున్నది.

తోఁచుచున్నది. మీరేది జెప్పిన నితఁడు తప్పకవినును.

రామ:—అట్లయిన నిదిగో వినుము:—

సీ. హిందూముసల్మాను । లేకోదరులరీతి
నెంచి యొండొరులఁ బ్రే । మించవలయు
ద్వేషముల్ పోనాడి । దేశరక్షణకునై
యిరువుర మేకీభ । వింప వలయు
మీమతస్థుల మేము । మామతస్థుల మీరు
హింసింప కుండఁ బా । లింపవలయు
మీభటవర్గముల్ । మొలఁతల దీనుల
శిక్షింపకుండ శా । సింప వలయు.

గీ. గ్రామములదోచి జనులను । గాల్చివైచి
పుస్తకాలయముల నెల్ల । బూదిసేసి
గోవులను వధియించెడి । క్రూరులకెల్లఁ
గఠినశిక్ష విధింపఁగ । గడఁగ వలయు.

ఇంకను.

సీ. అన్యదేశీయ సా । హాయమ్ముచేత స్వ
దేశము గూల్పయ । త్నింప కన్న!
ఒకజాతి నడఁచి వే । ఱొకజాతిఁ గాచెడి
పాక్షిక న్యాయంబు । వలవ దన్న!
ప్రజల హింసించెడి । రాజకీయోద్యోగి
బృందంబులెల్ల శి । క్షింపుమన్న
మనపరిశ్రమలను । మాటు పఱచు విదే
శీయ జాతులఁ జేఱ । నీయకన్న

గీ. జనుల కనుకూల కార్యముల్ । సలుపుమన్న
దేశగౌరవమునకు ను । తిపురు మన్న
ఎట్టివిధమునఁ బ్రజల బా । ధింపకన్న
ఎల్లయెడలను శాంతి స్థా । పించుమన్న.

ఇంతియే కాక.

మ. తలపన్నుల్ విధియింపకే జనులమి । థ్యా దోషులన్ జేసి కా
రలఁ ద్రోయింపక యాశతప్పక యథ । ర్థ్యవ్యాప్తికై దుర్వ్యయం
బులఁ గావింపక నీతివీడక మదా । మోదంబులే [illegible]
[illegible] సంధిపొనర్పకున్న యెడఁ బు । త్రున్ బోలె నిన్ జూచెదన్.

అదిల్:—ఇంతియేకదా తండ్రీ! నావర్తనము మీకిదివఱకే విశదముకదా! తేమరు [illegible]న విషయములెల్లను నికఁ జెప్పఁబోవు విషయములను మీసాక్షిగ నేశిరసావహించెదను. [illegible]కుఁ దప్పిన మీ పాదములయాన.

రామ:—నాయనా! నీవట్లు చేయుదువనియు సత్ప్రవర్తన పరుఁడవనియు నాకుఁ జెల్లముగఁ దెలియును. తమ్ములారా! ఈతని గురించి మీయభిప్రాయమేమి!

తిరు:—అగ్రజా! యితఁడుత్తముఁడు. ఇట్టి సుగుణవంతునిఁ దురకులలో నెందుఁ గానను.

వెంకటా:—ఇతఁడు చాలవిశ్వాసపాత్రుఁడుగఁ గాన్పించుచున్నాఁడు.

రామ:—సచివరులారా! మీ యభిప్రాయము లేమి?

చక్రి:—రాజేంద్రా! ఏకదేశస్థులగు వివిధరాష్ట్రాధిపతు లన్యోన్యాంతః కలహ నిగ్నులయి యుండుటకంటె నందఱు నేకీభవించియుండుట దేశీయులకును దేశమునకును [illegible]యప్రదము. లేకున్న.

ఉ. తప్పవు ఘోరయుద్ధములు । దాన నశించుఁ బ్రజాసమూహముల్
తప్పదసాధ్యమౌ కరువు । దాడియు నందునఁ గూలు రాష్ట్రముల్
దప్పకయిట్టిమైత్రియె ము । దావహమయ్యెడిఁ గాన నిందుకే
[illegible]ప్రీతి నించుకేని మది । యోజన యేటికి నిట్టొనర్పఁగన్.

బుద్ధి:—నృపాలాగ్రణీ!-తమరడిగితిరి గాన నాకుఁదెలిసినంతవఱకుఁ బ్రత్యుత్తరమీయకుండుట యుచితము గాదు. కావున నాయభిమత మెద్దియన.

మ. సుగుణాలంకృతుఁడైన సజ్జన గరిష్ఠుండైన సద్ధర్మపా
రగుఁడైనన్ ప్రియభాషియైన హితమార్గప్రాప్తుఁడైనన్ దఁ
జెంగ విశ్వాసకరుండునైనఁ బలుబాసల్ జేసినన్ నమ్మఁగాఁ
దగునే? చెల్లునె? అన్యదేశజుని నూత్నాగంతు సుంతేనియున్

క. తిరముగఁ గష్టసుఖంబులు
గరమరయక యుడిన మాటకరణి గుఱునితోఁ
గలువని విద్యావిధంబునఁ
దరువక చేసిన హితంబు తగదు నృపాలా!

గీ. ఏదియో కీడు మీకు చేసె నెంచ యితఁడు
జేరుచున్నాఁడు మీకడఁ జెలిమికొఱకుఁ
పెరిగి వికసించి పూచిన తరువు చెంతఁ
జీడపుర్వొండు మెల్లగాఁ జేరుకరణి.

అదియునుంగాక.

మ. మనవాణిజ్యము నావికాదళము సామ్రాజ్యోద్ధతిన్ దేశశా
తినిఁ ప్రఖ్యాతములౌ పరిశ్రమలు సత్కీర్తిన్ భటానేకము
గని సుంతైన సహింపఁజాలక మహోగ్రక్రోధమున్ బూ
నినమిమ్మున్ మన యాంధ్రరాష్ట్రసకల శ్రీసౌఖ్యముల్ గూల్చ

అదిల్:— (తనలో) ఈతఁడసాధ్యుఁడుగ నున్నాఁడే!

రామ:—అన్నము పక్వమయినదో లేదో యంతయుఁ బరిశీలించి కనుఁగొనవలె[illegible]యున నీతఁడు నీవనుకొనినట్లు నూతనపరిచితుఁడు గాఁడు. అట్లయినను నీతఁడు మాసామ్రాజ్యము వీక్షించి తన మతము పైఁదనకిష్టము లేకుండుటయు, నసాహాయ్యపరుఁడై యుండుటయే కారణములని మనకు స్పష్టముగాఁ దెలియుచున్నవి. విజయసింహా! నీయుద్దేశ[illegible]?

అదిల్:—(తనలో) ఇప్పటికి నృపాలుని బూర్తిగ నా[illegible] చేసి[illegible]

విజయ:—(తనలో) నేనేమి చెప్పినను ప్రయోజనము లేదు (ప్రకాశము) ధరాపాల తిలకా! మీ రెంత కాదనినను నా యభిప్రాయము బుద్ధిసాగరుని యభిప్రాయము నే కీర్తించుచున్నది. ఏలయన్న —

చ. స్వమతము దూరువానిఁ దన జాతికి సహ్యముఁ జేదువాని స
త్యము వచియింపఁ జాలక సతంబుఁ ప్రమాణము జేయువాని నె
య్యము యపకారమూలమని యార్యులు పల్కుదు రెప్పుడుండవిం
దుముగిద యట్టిచో నితని తోడి హితమ్ము ప్రమాదము సేయనే!

గీ. ఇతని మధురోక్తులను విధేయతను జూచి
భ్రమనవీతరేమొ? ఇది మేడిపండు, నేతి
బీరకాయ, పయోముఖ విషకలశము
గోముఖవ్యాఘ్రమని యెఱుంగుఁడు నృపాల.

వివిధరాష్ట్రీయ సమ్మేళనముగాని వివిధజాతీయ సమ్మేళనముగాని పరమ[illegible]మని మాకు మాత్రము దెలియదా! కాని ప్రత్యేకముగ నొక్క రాష్ట్రము నితర రాష్ట్రములనుండి వేఱుచేసి కాని యొక్కని జాతీయుల నుండి విడదీసి కాని [illegible] శుభప్రదమా? అట్లు ప్రత్యేకింపఁబడిన రాష్ట్రము మనసామ్రాజ్య రహస్య[illegible] గ్రహించి పరరాష్ట్రములతోఁ జేరిన మనరాజ్యస్థితి యేమగును? సర్వ[illegible] యేమి చెప్పఁదగు వారమా! కావున యుక్తాయుక్తములఁ బాటించి మీ[illegible] చేయుఁడు.

గీ. కుడిచి కూర్చుండఁజాలక గొంతు పైకి
ఖడ్గముల దెచ్చికొనువానికరణి వీని
మన విచిత్రాంధ్ర సామ్రాజ్యమునను జూచి
కూడి చేర్చుకొనగ నెల్లజోడె భూప.

రామ:—రూపధరా! ఇతనిని శైశవమునుండియు నెఱిఁగియున్నాను. [illegible] మన కథయంత ప్రాణమిచ్చునందును [illegible] చుచు. నేటికి సభచాలించి పోదమురండు. [illegible]

(అందఱును నిష్క్రమింప బుద్ధిసాగరుఁడు [illegible])

హా! ఆంధ్రమాతా!

సీ. శ్రీరాజరాజ నరేంద్ర క్ష్మాపాల
ఘటితోపచారముల్ గాంచినావు
మంత్రిన వృద్ధీవ
~~మహనీయ శేముషీ~~ [illegible] యుగంధర ~~మంత్రి~~
కృపగౌరవోన్నతి నెసఁగినావు.
వేమ క్షితీశ్వర విరచిత సత్కార్య
పటలాతిశయము చేఁ బ్రబలినావు
శ్రీకృష్ణరాయ ధాత్రీనాథ విన్యాస
కీర్తినిధన్యవై కెరలినావు.

గీ. ప్రస్తుతము రామరాజేంద్రు పాలనమున
మ్లేచ్ఛరాజ్యములను దన్ని మించినావు.
కాని యన్యదేశీయు లొక్కండు చేరె
నక్కటా నిన్నుఁ గడతేర్ప నాంధ్రమాత.

(నిష్క్రమించుచున్నాఁడు).

ప్రథమాంకము-ద్వితీయ రంగము.

విజయనగర ప్రాంత నగస్థిత కుహరము.

(శ్రీధరుఁడు కృష్ణాజినముపై నధిష్ఠించియుండును)

శ్రీమద్రాజ రాజ నరేంద్ర గాడ చాళుక్య ప్రభు పాలితాంధ్రదేశమా! ప్రతాపరుద్ర ప్రకటిత నిర్వ్యాజ విక్రమోత్సాహ నిలయమా! ఆంధ్రభోజ బిరుదాంకిత విమలశోభి రాజు కృష్ణరాయ మహామహ జన్మస్థానమా!

శా. ఈనీ భక్తుఁడు శ్రీధరుండు ప్రబల స్వేచ్ఛా నిరూఢాత్ముఁడై
నానాదుర్నయ కారులౌ రిపుల నున్మూలింప నుద్రిక్తుఁడై
మానప్రాణములన్ త్యజింప పటు సంబద్ధోరు సంకల్పుఁడై
కానీ బిడ్డల క్షోభ నూన్పుటకునై తాఁ [illegible] యోగియై

అకటకటా! ప్రతాపరుద్ర సదృశ నిగ్రహ నిరుపమాన వీరరస సమన్వితభటోపేతా! జగదేకపూతా! ఆంధ్రమాతా! నిన్ను హఠాత్తుగఁ దరిసి దొంగిలింపఁ బెను భూతములవలె నీశత్రులు వేచుచున్నారు. అయ్యో! ఇఁకముందు నీగతి యేమి కానున్నదో కదా!

సీ. వితత సత్పట్టణస్థిత కళాశాలలు
గ్రంథాలయంబులుఁ గాల్తురేమొ?
ఆసలు గొల్పి రాజ్యంబున ద్రోహులఁ
గొందఱి నీసుమైఁ గూర్తురేమొ?
దరితవిహీన హైందవమతంబును వీడఁ
దీవ్రముగఁ బ్రజ బాధింతురేమొ
అతులపవిత్ర దేవాలయాల్ గాల్చి మ
సీదుల వ్యాపింపఁ జేతురేమొ!

తే-గీ. నాతులకు మానభంగ మొనర్తురేమొ
గోవులనుబట్టి కూళలై కోతురేమొ
ఎట్టియిక్కట్లు వచ్చునో యేమొ యింక
నాంధ్రసామ్రాజ్యలక్ష్మి! నీకక్కటకట!

ఏమీ! యంతపని రామరాజ బుద్ధిసాగర విజయసింహ శ్రీధరులు జీవితులై యుండఁగనే జరుగఁ గలదా! మన విజయనగర సామ్రాజ్యముపై వారి దృష్టులనింకఁ బ్రసరింపఁ జేయలేరు. అట్లువారు చేయంగఁ దలంచిరేని తత్ప్రయత్నము నిరుపయోగమవునని కూడ నా కెఱుంగుదురు. ఎన్నిమారులు వారిని జయించినను మరల విజృంభించుచున్నారే. అహమ్మదునగర విజాపూర్ గోల్కొండ బీజర్ బీరార్ నవాబులు వెల్లఁబూర్తిగ లోఁబడి వారి రాజ్యములు మా సామ్రాజ్యమునకు స్వాధీనములైన గాని యాంధ్రజనులు సుఖపడరు. అంతవఱకు నాంధ్రరాష్ట్రము మెట్టపీనులఁ గలిగియున్న నేమి? ఎంతవఱకు వ్యాపించి యున్న నేమి? ఎట్టియుచ్చస్థితి నుండున్న నేమి? ఈ యైదుగురు నవాబులైదు ప్రక్కలోని కత్తులే. (ఆలోచించి) మొన్న విజాపుర నవాబగు నదిల్ శహా క్రొత్తగ వచ్చి రామరాజుతో సఖ్యముఁ జేసెననియు, రామరాజతని పెక్కలి ప్రేమతోఁ జూచుచున్నాఁడనియు విని యుంటిని. అతఁడు నిర్హేతుకముగ వచ్చి చేరెనా! ఈవృద్ధనృపాలున కెట్టియిక్కట్లు తెచ్చెదంగు చున్నాఁడో ఎట్టి సమధికానురాగము చూపినను విదేశీయులగు నవాబుల నమ్మవచ్చునా! పాపము రామరాజు తనవలె నా యదిల్ శహా కూడ నిష్కపటుఁడని తలంచెఁ గాబోలు!

అయ్యో! దుష్టసర్పమొకటి మా రాజ్యమునఁ బ్రవేశించెనే? తనివలన సాంధుప్రేలెట్టి కుసుమములఁ బోలెదరో యని నా గుండియలు తటతటఁ గొట్టుకొనుచున్నవి.

గీ. వాఁడు శత్రువని నూకెఱిఁ జేర్చికొనఁ బ్రీతి
నతఁడు విశ్వాసపాత్రుఁ డటంచు నమ్మి
నైమఱచి నిద్రవోయెడి మానవుండు
సెజ్జఁ దీక్ష్ణఖడ్గంబు నుంచికొనినట్లు

అయ్యో! మా సామ్రాజ్య సౌభాగ్యభావిస్థితి యెట్లు కానున్నదో కదా! (అని శోకించును).

(క్రిందిపద్యముతో బుద్ధిసాగరుఁడు ప్రవేశించును)

ఉ. అక్కట ఆంధ్రమాత! విజితారిసమేత! దిగంతపూత! యిం
కెక్కడ నీదు సంపదలిఁ కెక్కడ నీదగు జైత్రయాత్రలిం
కెక్కడ నీయశః ప్రభలిఁ కెక్కడ దుర్గము దుర్గరాజి యిం
కెక్కడ సత్పురాళి నిను హేయముఁ ద్రోహుఁ డొకండు చేరఁగన్.

బుద్ధి:—అహో! ఇచ్చటికి రాఁగనే మన్మనస్థాపితదురంతచింతలెల్ల నణఁగి పవిత్ర భావములంకురించుచున్నవి. ఇదియంతయు నస్మత్ప్రియమిత్రుఁడు-సహాధ్యాయి-సకలశాస్త్రవేత్త-సర్వసంగపరిత్యాగి-ప్రఖ్యాతదేశోపకారి యగు శ్రీధరమహా ప్రభావమ్ముగాని వేరొండు గాదు. విరాగియగు నీ శ్రీధరయోగికిఁ జెల్లుఁగాని [illegible] ప్రవర్తనములకుఁ జెల్లునా?

సీ. కుటిలగుణప్రవర్తనములఁ గొందఱు బూటకవేసముల [illegible]
[illegible] పరులై విరాగులఁ గాఁ బిలువంబడి నామమాత్రులై
[illegible] మోసముఁ బ్రజకు నల్పుచునుందురు మాయవేసము
[illegible] కపటకులద్రోహులై ప్రబలి కామితసిద్ధికిఁ గడంగుచున్

అయ్యో! మనదేశమందెల్ల నీయసంఖ్యాకులగు సన్యాసుల [illegible] గదా! వారుచేయఁగల పనులు పెక్కులున్నను [illegible]

గీ. కులభేదములు లేక మెలఁగుటే దోసమా
చండాలకుల నిరసనముకంటె

దేశసేవను జేయఁ దివురుట హేయమా
శాస్త్రవేదాంతముల్ చదువుకంటె?
సంఘసంస్కారణంబు సలుపఁ దప్పిదమా పు
రాతనాచారాచరణముకంటె?
మతబోధనము చేసి మసలుట నీచమా
పాదసంవాహనావాంఛకంటె.

గీ. నిఖిలజనపీడనము మాన్ప నింద్యమగునె
స్వార్థపరులై సకృత్తులై పరఁగుకంటె
దుగ్ధముఖగరళకలశతుల్యులైన
యోగులవలన నేమి ప్రయోజనంబు.

ఇంతియేకాక యాకపట సన్యాసులు చెప్పునది యొకటి చేయునదియొకటి; [illegible] నీ శ్రీధరయోగికిని హస్తిమశకాంతర వ్యత్యాసము గలదు. ఆహా! శ్రీధరమహాశయా! నిన్నుఁ జూడఁబోవు నా యీకన్నులు ధన్యములు:—

శా. ఏపుణ్యాత్ముఁ డసుల్ స్వదేశమునకై యీయంగ నూహించెనో
ఏపూజ్యుండు విలాతి భూపతుల నిర్జింపంగ నీహించెనో
ఏపారీంద్రబలాఢ్యుఁ డాగ్రఘులను రక్షింపఁ బ్రయత్నించె [illegible]
యా పారంగత శాస్త్రి శ్రీధరుని నాహా కాంతు నుత్సాహినై.

ఈ మహామహానితో నాయంతరంగ కోద్రేకము [illegible] నిపుడుఁ గ్రక్కు సంభాషించినఁగాని యీ నా దడదడఁ గొట్టుకొను గుండియ యాఁగకున్నది. (శ్రీధరుని సమీపించి) శ్రీధరమహాశయా! నమస్కారములు.

శ్రీధర:—బుద్ధిసాగరా! విజయోస్తు. విజయోస్తు. అమాత్యా! విజయనగర కార్యములంత చిక్కులు లేక సరళగతినే నడచుచున్నవి గదా.

బుద్ధి:—శ్రీధరయోగీంద్రా! శత్రురాజ్యము లంతరించు వఱకు మా రాజ్యమున కేఁ చిక్కులు రాకుండు టెట్లు? నాకే పొంగి పొరలివచ్చుచున్న దుఃఖరాద్రిరసము లాఁగకున్నవి. విశ్వరహోవ్యాసి [illegible] గాలనరవర పరివేషించినటుల విదేశీయుఁడు [illegible] మా స్థానమునకుఁ జేరియున్నాఁడు గదా! ఇఁక చిక్కులు రాకుండు నా [illegible]

శ్రీధర:— సరియే నేనిదివఱకే యాతఁడీమన సామ్రాజ్యమున బ్రవేశించిన విషయము నాశిష్యులచే వినియుంటిని. విదేశీయులఁ జేర్పఁగూడదని నృపాలునకు బోధించితివా?

బుద్ధి:— ఆర్యా! చెప్పకేమి? నేనును విజయసింహుఁడును నెత్తినోరు పెట్టుకొని యా కుచ్ఛితుని నమ్మఁగూడదని పలుమాఱు గ్గిడించినను మాపలుకు లాలకింపఁడాయె. వినకుంటయేకాక మాటి మాటికి నతనివిషయమై తనకుఁ జెప్పవలదని మమ్ములనే మందలించెను.

శ్రీధరు:— రామరాజేంద్రా! నీకు విదేశీయుల పైనిగల యంతిస్నేహ మేమాయె? సంపూర్ణకాముని విలాసతుల్య యుమ్మగాంధ్ర సామ్రాజ్యయశః పోషణా ధురంధరత్వమే మాయె? నీరాజనీతి యేమాయె? భవత్ సామ్రాజ్యాభ్యుదయస్థితి కారకులును నతుఁదేశభక్తి యుతులును సత్కార్యనిర్వాహణ బద్ధదీక్షాకంకణులు నగు బుద్ధిసాగర విజయసింహుల మాటలే నమ్మవుగా? ఔను. ఏలనమ్ముగావు!

గీ. ప్రబల సన్నిపాతజ్వర బాధితునకు
నౌషధంబులు రుచియింప వట్లు విజయ
సింహ బుద్ధిసాగరులు నీ శ్రేయమునకుఁ
జెప్పుబోధలు నీకు రుచింప వకట.

బుద్ధి:— ఆర్యా! అంతియేకాదు. ఇఁక నా ద్రోహిసల్పిన దుష్కృత్యములను బన్నె [illegible] గములను విన్నవించెదను వినుఁడు.

శా. రాజున్ జేయుదు నంచుఁ జక్రధరుఁ జేరం దీసె? నమ్మించె మా
రాజున్ గృత్రిమరాగమూని పలునేరాల్ నాపయిం జెప్పి ని
ర్వ్యాజద్వేషము జేసి కిం గొలువఁ గా యత్నించుచున్నాఁడికన్
దేశశ్రీ భిత రాజ్యనాశకరణోద్రేకంబునన్ గ్రాలెడిన్.

శ్రీధరు:— వాని యావచ్ఛక్తులు వినియోగపఱచినను నెన్ని కుయుక్తులను [illegible] కట్టిలుగాని పన్నినను రాజునకు నీపైనిఁగల మమకారముఁ ద్రోలఁగింపఁగలఁడా? [illegible] దు పాపియయినను మనసామ్రాజ్యము సంగ్రహింపఁ గలఁడా?

బుద్ధి:— మహాత్మా! మీకింకను దెలియదు కాఁబోలును. సర్వనాశనముగా నాలోచనలు [illegible] కొనసాగుచునే యున్నవి. రామరాజేంద్రుని మనస్సు విఱచివాఁడు నా

యెడ నతనికిఁ బూర్వమంగల విశ్వాసముగాని ప్రేమగాని గౌరవముగాని యిప్పుడు లేదు. ఇప్పుడు నామంత్రము లాతనికి విషతుల్యములుగ జేసినాఁడు.

శ్రీధరు:— ఓహో! ఆదిల్‌శహా కార్యము నిర్వర్తించుచున్నాఁడు. ఓరీ! నృపాలాధమా! రామరాజా! యీమోసగాని విదేశీయుని మాటలంత విశ్వాసపాత్రములా? పూర్వమునుండియు మంత్రిత్వమున నసమానప్రసిద్ధివహించి నెగడు వంశసంజాతుఁడగు ఆంధ్రరాజ్య సంరక్షణోద్యోగియగు- దేశభక్తియుక్తుఁడగు-సకల శాస్త్రపారంగతుఁడగు-మహామహుఁడగు బుద్ధిసాగరుని మంత్రములం పాటింపవుగా! ఇందులకుండగిన ఫల మనుభవింతువు గాక!

బుద్ధి:— నాగౌరవమును గుఱించి నేనె తమాత్రము విచారింపనుగాని.

శా. నామంత్రిత్వము పోవుఁగాక నను సన్మానింపకే పూర్వపుం
బ్రేమన్ వీడెడిఁగాక లేదు చెఱలో బెట్టించుఁగాకోర్తుగా
నీ మర్షింతునె? శత్రుభీకరమునై నీకాశహీనంబునై
శ్రీమంతంబయి సుప్రసిద్ధ విజయశ్రీయుక్తమై పద్యశో
ధామంబైయలరారునాంధ్రజననీ,ధ్వంసోద్యమ వ్రాతముల్

ఉ. అంతటిభాగ్యమున్న యహహా ననుబోంట్లకుఁ బ్రాజ్యభక్తిఁ న
శ్రాంతము మచ్ఛరీర రుధిరంబు ప్రవాహముఁ గట్టఁ జేసి యు
త్యంతము మాతృభూమిని యథావిధి రక్షణ జేయుచుండినన్—నా
శాంతయశస్సు పొంది పెలు వర్ణ ముదమ్మునదిత్య [illegible] ప్రాణముల్

శ్రీధరు:— నీవట్టిపట్టుదల గలిగియున్నచో నెంత శ్రమఁపడినను నా కోరుల [illegible] మునిద్ధించుట కడుసుగ్గమము. ఓహో మఱచితిని ఇప్పుడు మన విజయసింహుఁ డెక్కడున్నాడు. అతనిని నోమాటిటకు రమ్మని చెప్పుము.

బుద్ధి:— విజయసింహుం డిప్పుడు తండ్రిని జూచుటకై శృంగార [illegible] వనని చెప్పి నృపాలునికడ సెలవుతీసికొనియె.

శ్రీధరు:— [illegible] ఆదిల్‌శహా యెఱుంగునా!

బుద్ధి:— ఎఱుంగకేమి.

శ్రీధరు:— అట్లయినచో నాతఁడెట్టియపకారము విజయసింహునకుఁ జేయ [illegible] చిరియుండఁడో కదా? నేనాతని సంరక్షణార్థము నాశిష్యులఁ గొందఱఁ [illegible] ను. అంతలో నీవు

సీ. ఇల సందియము వీడి నృపుల కదిలి శహా
హన్నాగములు బోధ సేయవలయు
సాహసంబును బూని చక్రధరు విధంబు
నెల్లరకీ చాటింపంగ వలయు
గూఢచారుల నంపి కుటిలవిద్రోహుల
యాలోచనము లెల్ల నరయవలయు
ద్రోహంపుబుద్ధి నా దుష్టువాక్కుల కేరు
జెవియొగ్గ కట్టులం జేయవలయు.

గీ. అలఘుతరమై ప్రబలము నైయమలమైన
ప్రాజ్యపూజ్య సామ్రాజ్య సంరక్షణమున
కస్తువులం దిసుమంతయు నాస లేక
విశ్వాసత్వమునను నీవు నిలువవలయు.

బుద్ధి:— అట్లే నావిశ్వ్యుక్త కర్మంబు నిర్వర్తించెద సెలవిండు పోయివచ్చెద. (వెళ్లును.)

ప్రథమాంకము-తృతీయ రంగము.

(విజయనగరములో నొక రహస్యమందిరము)

(తారానాధుండు ప్రవేశము)

తారా:— ఇట్టి రాజకీయోద్యోగినై యుండుట కంటె పాపకర్మము వేఱొండు గలదా! చేయుచున్న దుష్కృత్యములనెల్ల నొకవ్వ నేమాత్రము జరుగుచున్నవి

ఉ. పరరాష్ట్రంబులం గూల్పనైన జనులన్ బాధింపగానైన దు
ర్భరసంతాప భరంబు గూర్చి యొకరిన్ గొంపన్ దీయంగనైన సుం
దరనారీమణులన్ వధింపనయినన్ దండింపంగా నైన స
చ్చరితుల్ బాల్పడి సల్పంగావలయు దోషంబుచుల్ జూడంపకే.

ఆ గోల్కొండ నవాబు కొలువున మంత్రిత్వమున నుండబట్టి కదా. యీ తారానాధుండు దేశద్రోహియై క్రూరుడై పాపియై ప్రసిద్ధ విజయనగరసామ్రాజ్యమును జేయుటకు ధ్వంసము చేయగలుగుచున్నాడు.

సీ. ఇది దుష్కరతపస్క హృదయశల్యంబునై
ఘన యశంబును బొంది క్రాలుభూమి
ఇది విదేశీయుల నెవ్వారిం జొరనీక
ప్రాభవోన్నతిం గన్న ప్రబల భూమి
ఇది భీతియొఱుంగక స్వేచ్ఛానువర్తులై
విలసిల్లు ప్రజలచే వెలయుభూమి
ఇది వీరశత్రు భీకృత్తులైన శేముషీ
మతులచే నలరారు నతులభూమి.

గీ. అట్టి యీరమ్య గురుతర ఖ్యాతభూమి
మానిత విజయనగర సామ్రాజ్యమింక
నీ భయంకర దుష్కర్మకృతము లగుచు
నెసంగు మత్స్వహస్తముల నశింపంగలదు.

ఛీ అట్లూహింప నేల! అల్పమానవులచే నేకర్జములగుట.

ఉ. సర్వము కాలకర్మములసంగతిం గల్గునుగాని మానవుల్
నిర్వాహణంబుమై సలుపనేరుమరే యొక కర్జమేని ఈ
ఖర్వ విహీన భూవలయకర్తృఘటింపంగ సర్వముల్ జనుల్
గర్వమదాంధులై తమరె కారకులంచుం దలంతు రింతరున్

కావున నీసామ్రాజ్యనాశనమునకుం గాని రక్షణమునకుం గాని నే నెప్పటికిం గారణముగాంజాలను. ఈవిజయనగరసామ్రాజ్యమునం బ్రవేశించి వృద్ధనృపాలు రామరాజు మోసపుచ్చి యీ రాజ్యధ్వంసకరణోపాయము నాలోచింప నదిల్ శహాకు సాయపడుదునని నేనిదివఱకే గోల్కొండ నవాబునకు వాగ్దానము చేసియున్నాను. కనుక నాతనికిం జేసిన వాగ్దానము ప్రకారము చేయకుంట దోసము కదా? అయ్యో అట్లనితలపోసి మదాంధ్రసోదరుల దుర్గతిపాలు చేయ నొడంబడుదునే?

చ. వరులకు సాయముల్ సలుపభ్రాతలం జంపెడి పాపియున్నె ఛీ
పరమ దురాత్ముండనయి పాల్పడి ద్రోహము చేయ నాంధ్రసో
దరులకు మాతృభూమికిని ధర్మము వీడి యఖర్వమూర్ఖతన్
దురకల చేరువాండనె? యధోగతిం గూర్తునె యాంధ్రమాతకున్

అక్కటా! ఖలుఁడనై-ద్రోహినై-దుష్టాత్ముఁడనై-కలిత హృదయుఁడనై-యస్మన్మాతృదేశ ధ్వంసమునకుఁ గడంగుదునే? పరరాష్ట్రవిధ్వంసినై యాంధ్రదేశపోషకుఁడగు కృష్ణరాయక్షితీంద్రుని కపకీర్తిఁ దెత్తునే? అఖిలార్తిహర్తయై యలరారు తిమ్మరుసుమంత్రి ప్రఖ్యాతి బూదిపాలు సేయుదునే? యశోభిరాములై - తేజోధాములై-నిష్కాములై, పాలుపోరు ఖడ్గతిక్కనాది యోధవరుల కవమాన మొనరింతునే? (యోచించి) కాని స్వామిద్రోహినై నేను నవాబునకుఁ జేసిన ప్రతిజ్ఞావాగ్దానములకు భిన్నముగా నెట్లు వర్తింపఁగలను? నన్ను నమ్మినవానిని మోసముచేయఁ దగునా? యజమానునకు ద్రోహముచేయుట దుష్కృత్యము కాదా? (ఆలోచించి) «ఉదరనిమిత్తం బహుకృతవేషం» మన్నసట్లు ప్రపంచ మానవులు చేయుపనులెల్లను స్వప్రయోజనమునకుఁ గదా. కావున స్వలాభార్థమై యేపనిచేసినను దప్పిదములేదని నాయభిప్రాయము. నిరర్థకముగ నాకు దొరకొనులాభము పోఁగొట్టికొననేల! నవాబుగారు చెప్పినటుల నడచుకొని యీరాజ్యధ్వంసకరణోపాయంబు నాలోచించి రామరాజును మోసపుచ్చినచో నాకు రాజ్యము లభింపఁ గలదుకదా. నేను సామంతరాజును గదా! ఆహా! అంతటిమాట వినుటయెప్పుడు? అట్టిపదవి పొందఁగలుగు టెప్పుడు? అంతటియదృష్టము చేకూరునే! ఆదిల్ శహా యీసామ్రాజ్యమంత్రులలో నొకఁడైన చక్రధరుని స్వాధీనము చేసికొని యున్నాఁడు. అతనివలననే నేనీ రామరాజుకొలువునఁ దిన్నగఁ జేరఁగల్గితి. ఇప్పటికిఁ గొన్నిరహస్యముల నాలోచించుటకై అదిల్ శహా నన్ను నుజక్రధరుని రమ్మనెను. ఇంతవఱకు నెవ్వరును రాలేదు. వారువచ్చువంతవఱకిచ్చటనే వేచియుండెదను. (కూర్చుండును).

(చక్రధరుఁడు ప్రవేశము.)

చక్ర:—(తనలో) ఈదుష్ట రామరాజు వంశక్రమాగతముగ నాకు రావలసిన రాజ్యము నపహరించి సదాశివరాయల మూలఁ గూర్చుండబెట్టి యొక్కఁడె రాజ్యముఁ బాలిక తురుష్క-రాజ్యములనెల్ల నాక్రమించి గండుమీఱి యున్నాఁడు. ఛీ! రాజపదవియం దుండవలసిన నేఁ డాతనికడ నొకమంత్రి మాత్రుఁడనై యనఁగా నొకభృత్యమాత్రుఁడనై యుండవలసి వచ్చెఁగదా!

గీ. స్వచ్ఛ జలపూరితంబులై వనజ కునల
యావృతములైన సరసుల యందు నుండు
రాజహంసిక పంకప రాగ కలిత
నీరయుతములౌ కొలఁకుల నిలువఁ గలదె.

కాని నామంత్రిత్వములోఁ దనివినొంది నేనుండ నొప్పుదునా! నేనీ యదిల్ శహాకుఁ దోడుపడి,

ఉ. తుచ్ఛుఁడు రామరాజునకు దుండగముల్ వచియించుచునట్టి యా
కుచ్ఛితు బుద్ధిసాగరునిఁ గూలిచి వృద్ధనృపాలు మోసముం
బుచ్చి వధించి రాజ్యమును బూర్తిగ నాశము జేయకున్నచో
నెచ్చుగ మోము నెత్తి వచియింతునె చక్రధరాహ్వయంబునన్.

(మాచి) ఓహో! ఇప్పటికిఁ దారానాథుఁడు నాకంటె ముందువచ్చియున్నాఁడే (ప్రకాశముగ) తారానాథా! మనయదిల్ శహాగారింకను రాలేదా? (కూర్చుండును).

తారా:—చక్రధరా! యేమో దీర్ఘాలోచన చేయుచున్నట్లు కన్పించుచున్నావే!

చక్ర:—వేఱొక యాలోచన యేమికలదు! రామరాజ రాజ్యధ్వంస కరణోద్యోగినై నిమిత్తుఁడీ చక్రధరుం డహర్నిశములు నిద్రాహారములు వర్జించి యోచించుచున్నాఁడు.

అదిల్:—(ప్రవేశించుచు) తత్ఫల ప్రాప్తికై తమయత్నము కొనసాగుటకై గంటకడనక్కవలె రేయి బవళ్లు నన్నపానీయములు వదలి మీయా[illegible]త్నముల[illegible]పేక్షించిన భక్తుఁడు అదిల్ శహా మీకంటె నెక్కువ యాతురతతో నుత్సాహముతో వేచియున్నాఁడు.

చక్ర:—అదిల్ శహాగారూ! ఇటుదయచేయుఁడు.

(అదిల్ శహా కూర్చుండును)

అదిల్:—తారానాథామాత్య! తమరి విజయనగర సంస్థానమునఁ జేరిన పిమ్మట నేయేవిషయములఁ గ్రొత్తగఁ గనిపెట్టినారు?

తారా:—(ఆలోచించి) ఆ! కనిపెట్టితిని. ఈసంస్థానమునఁ బ్రధానమంత్రి పదవిఁ గొనుచున్న బుద్ధిసాగరుఁడు మనకుట్రలనెల్ల నెఱింగినట్లూహించితి.

చక్ర:—లెస్సగాఁ గనిపెట్టితిరి. కాని యాతనిమాటలయందు రామరాజిప్పుడు మునుపటివలె విశ్వాసములేనియట్లు మేమిరువురము చేసియున్నాముగదా.

అదిల్:—మనకెప్పటికైన నాతనివలనఁ బ్రమాదము సంభవింపకమానదు. ఈతని నేయుక్తిచేతనైన నాస్థానమునుండి తొలఁగించినచో మనముద్యమించిన కార్యము నిర్విఘ్నముగ నెఱవేఱఁగలదు. మనమేయుపాయముచే నతనిపై రాజునకు ద్వేషము గలిగింపఁగలుగుదుమో యోచింపుఁడు.

తారా:—(యోచించి) నాకొక యాలోచన తోఁచుచున్నది. గోల్కొండ[illegible] గరడ్డనుఁడు బుద్ధిసాగరునిపేర నొకయుత్తరముఁ దెప్పించి దానిని పృథ్వీ మహారాజున[illegible]

జూపి దానికిఁ బ్రత్యుత్తరము బుద్ధిసాగరుఁడే వ్రాసినటుల నొకకమ్మ సృష్టించి మనము తేని
రొందుటఁ బెట్టినచో మనకృత్యము చక్కఁగ నెరవేరఁగలదని నమ్ముచున్నాను.

ఆదిల్:—ఆహాహా! మీబుద్ధి కొనియాడఁదగిన దండీ! ఇందువలనఁ దప్పక మనమ
నోరథ మీడేరఁగలదు గాని బుద్ధిసాగరునివ్రాఁతవలె మనలో నెవరుసృష్టింపఁ గలరు?

చక్రి:—అందులకు నేనులేనా! ఈ రాత్రికే సృష్టించి తేఁజేయుచున్నము కొనసా
గునట్లు చేయఁగలను?

ఆదిల్:—ఇంక మనమేమి చేయవలెను?

చక్రి:—చేయవలసినదిలేకేమి? ఈకంటకుఁడగు బుద్ధిసాగరునకుఁ దోడు విజయసిం
హుఁడను యోధవరుఁ డొక్కఁడు గలఁడు. వానిఁగూడ నెల్లేనిఁ గడతేర్పవలెను.

ఆదిల్:—సెభాష్. మంచియాలోచన జెప్పితిరి. నిజముగ వాతని వలనఁగూడఁ బ్ర
మాదము రాక మానదు. అతఁడు సెలవుపుచ్చుకొని తనతండ్రిని జూచుటకై శృంగారపురము
నకేఁగి యుండెను గదా! అతఁడు తిరిగివచ్చుదినములు సమీపించుచున్నవి. మనముకొందఱు
భటులనతనిఁ గడతేర్చునట్లు పంపిన బాగుగనుండదా!

తారా:—అవును! చాలబాగుగనుండును. చక్రధరా! మా నవాబుగారు మాటి
మాటికిను త్తరము వ్రాయుచున్నారు. వారుమిమ్మడిగిన సైన్యపులెక్క సిద్ధపఱచితివా!

చక్రి:—ఇంకను పూర్తిముకాలేదు. శీఘ్రములో సిద్ధపఱచి పంపుదునని వ్రాయుము.
ఇప్పుడే నేనుబోయి మనమనుకొనిన లేఖనుసృష్టింపవలెను; మీరును వత్తురా?

తారా:-ఆదిల్:—ఇదిగో మేమును వచ్చుచున్నాము. (అందఱు వెళ్ళుదురు).

ప్రథమాంకము సమాప్తము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీరస్తు.

శ్రీరామచంద్రాయనమః.

తల్లికోట యుద్ధము

ద్వితీయాంకము—ప్రథమరంగము.

రాయచూరు నగరప్రాంతోపవనము.

[(స్వర్ణకుమారి, జగన్మోహినులు ప్రవేశించుచున్నారు.)

జగ:—నెచ్చెలీ! స్వర్ణకుమారీ! నేనింతమాత్రము నీయభిప్రాయమున నేకీభవింపఁ
జాలను. ఏలయన,

చ. ఒగులకు దుర్గమంబునయి యొప్పెడు దఖండ భటావృతంబునై
తురకల కాత్మశల్యమయి ద్రోహులకుఁ భయదంబునై సదా
స్థిరవర రాష్ట్రమందున నికేసి వినశానె? తురుష్కరాజి ని
బ్బరముగఁ జొచ్చి యోధవరులైఁబడె నంచను సీదువాక్యముల్.

స్వర్ణ:—ప్రియా! జగన్మోహినీ! ఇంకను నీవుఁ దెలియదు కాఁబోలు. మనసార్వభౌ
మునియాస్థానమున నే శత్రులు ప్రవేశించి యాతని నే మోసముచేయఁ గడంగుచుండ మన
యోధవరుని పైఁ బడుట వింతయా?

జగ:—ఆ! ఏమీ! మనవిజయనగర సామ్రాజ్యమునఁ బ్రవేశింపఁగలిగిరా!

చ, శూరతఁబూని ప్రాణములఁ జూడక పోరెడి దేశభక్తులే
మైరి? రిపు పకాండములకే నాహవభూమి జయించు యోధులే
మైరి? భూపతులకే నందఱి నుక్కడఁగించు ధీరులే
మైరి? విరోధి సంఘములకే యాగమనంబును నాంధ్రులోర్తురే?

స్వర్ణ:—విజాపురనవాబగు ఆదిల్‌శహా కృత్రిమానురాగము గనఁబఱచి రామరాజాస్థానమునఁ జేరెనఁట.

జగ:—నీ కావిషయమెట్లు తెలిసెను?

స్వర్ణ:—ఒకనాఁడు శ్రీధరయోగీంద్రుఁడే యను. నీవనో నాయకుండను (వాలుకగొతికికొని) కాదు గాయములు తగిలియుండ నీవు పరిచర్యచేసిన యావిజయసింహుఁడను ప్రసంగించుకొనుచుండ గ్రహింపఁగల్గితిని.

జగ:—స్వర్ణకుమారీ! నీపరిహాసోక్తులు విడువవుగదా!

స్వర్ణ:—ఇప్పుడేమి పరిహాసము లాడితిని? పొరపాటున-కాదు నిజముగనే-నీకా యౌవనపురుషునిపై నపారానురాగ మున్నట్లూహించితిని గాన నీవనో నాయకుఁ డంటిని.

జగ:—ఇఁకఁజాలుఁజాలును. నీమాటలు గట్టిపెట్టుము. పెరవాఁడు నావనో నాయకుఁడెట్లు కాఁగలఁడు.

స్వర్ణ:—అతఁడు నీకుఁబెరవాఁడేమో కాని హృదయమునకు మాత్రము పెరవాఁడు కాని విషయము నే నెఱుఁగుదు,

జగ:—నా హృదయములోని విషయము నీకెట్లు తెలియును.

స్వర్ణ:—నీ వాతనికిఁ బరిచర్యలఁ జేయు తరుణముల నీవాతనిపైఁ బ్రసరింపఁజేసిన తీక్ష్ణములగు దృక్కులనుబట్టియే నూతనులైనను సులభముగ గ్రహించుకొనఁగలరు.

జగ:—(సిగ్గువడి) చాలునిఁక నీచమత్కారములు. నీవెప్పుడు నిట్లేపలుకుచుందువు.

స్వర్ణ:—సఖీ! జగన్మోహినీ నీప్రియుఁడగు నా వీరవరుఁడు - విజయసింహుఁడు నీహృదయదర్పణమున నెప్పుడుఁ బ్రతిఫలించుచుండుఁ గాఁబోలును.

జగ:—(విసుగుతో) అబ్బా! యింక నీప్రసంగములు చాలింపుము.

స్వర్ణ:—చెలీ నాయొకప్రశ్నమునకు నుత్తరము నిత్తువా?

జగ:—అడుగఁదగిన ప్రశ్నయైయుండి జవాబీయఁదగినదైయున్నచోఁ దప్పక యుత్తరమిత్తును.

స్వర్ణ:—నిన్ను నే నడుగఁదగినదే నీవు ప్రత్యుత్తర మీయఁదగినదే.

జగ:—అట్లయిన నేమి నీప్రశ్న?

స్వర్ణ:—ఏమందువా? నీవెవని మనఃప్రియునిగ నెంచితివో యానవయౌవన పూర్ణశోభితుఁడగు విజయసింహుఁ డీయుద్యానవనమున నిప్పుడు మందహాసచంద్రికా సుంద

రవదనేందుఁడై కనఁబడి నీ పాణిగ్రహించుటకుల దనయిష్టము సూచించినచో నీహృదయ మెట్లుండును? నీవతనితో నేమందువు?

జగ:—(తనలో) ఆహా! అంతటి భాగ్యము నాకు లభించునా (ప్రకాశముగా) స్వర్ణకుమారీ ఇటువంటి ప్రశ్న లేకదా నిన్నడుగవలదని చెప్పినది?

స్వర్ణ:—చెలీ! ఛాయవలె నీతో సర్వదా మెలఁగుదును గాన నిన్నడిగితిని. నేనెంత మాత్రము నిన్నడుగ నోమకొనలేదా! ఇంతమాత్రమునకే కోపపడవలయునా! అట్లయిన నేను పోయెదను లెమ్ము (అని పోబోవును)

జగ:—(దారికడ్డుపడి) చెలీ! ఇంతమాత్రమునకే కోపపడవలయునా? నే నించుక విసువుగనుంటిని గాన నట్లంటిని నన్ను క్షమింపుము.

స్వర్ణ:—(తిరిగివచ్చి) పాపమా విజయసింహుని కెమురాత్మ్మలో శృంగారపురము నుండి పోవునప్పుడు మిగుల గాయములు చేసిరిగదా!

జగ:—ఔను పాపము.

స్వర్ణ:—(అటుచూచి తనలో) ఏమిది? కాకతాళీయముగ నేటి కావిజయసింహుఁ డిటకే వచ్చుచున్నాఁడు. నే నేదోయొక మిషమీఁద నిటనుండిపోయి యొకచెట్టుచాటున డాఁగి నాచెలియాతనితో నేమిప్రసంగించునో జూతును. (ప్రకాశముగా) చెలియనీ! మొన్న నీకీ యారామమునఁ గల రాజహంసపైని నభిలాషకలదని చెప్పియుంటివి. నే నతిశ్రమ పోయి తెచ్చెద. నేవచ్చువఱకు నీవిచ్చటనే యుండుము.

జగ:—శీఘ్రముగ రమ్ము.

స్వర్ణ:—ఆజ్ఞ (వెళ్ళును) (జగన్మోహిని పూలుగోయుచుండును)

(విజయసింహుఁడు ప్రవేశించును).

విజయ:—ఆదిలపుకయొకపటియగు నదిల్‌శహా చేసిన గుప్తకృత్యము. ఇంకనెన్ని దురాలోచనలు దుష్కర్మములు. చేయనుద్యమించుచున్నాఁడో కదా! వాకీయపకృతినొనరించుటయే కాక మహామహుఁడగు బుద్ధిసాగరునకు నే హానిఁదూర్చునో కదా! హాయతులకీర్తిస్నత విజయనగరసామ్రాజ్య లక్ష్మీ! నీకెన్ని యిక్కట్టులు రానున్నవో కదా! అవును యెప్పుడు మావృద్ధరామరాజమాయకుఁడై దురాలోచనలేనివాఁడై నిష్కల్మష హృదయుఁడై యాస్వామిద్రోహియు, కాలాహి సదృశుఁడు, కుటిలవర్తనుఁడు నగు నదిల్‌శహాను దన యాస్థానమునఁ జేరఁదీసెనో, యప్పుడే మా సామ్రాజ్యమునకు నిక్కట్టులు సంభవింపనున్న

వనితలంచితిని. అకటా సకల కార్యములును నేనను బుద్ధిసాగరుఁడును దలంచినట్లనే జరుగుచున్నవి గదా, హా! పరరాజన్యాగ్ర మాంధ్రదేశమా !

సీ. చండప్రచండ సౌ । గ్గండ తేజస్వియా
ఖడ్గతిక్కన్నను । గన్నతల్లి
దుర్నిష్ఠుర తురుష్క । దుష్కృతచ్ఛేద ప్ర
తాపరుద్రక్ష్మా । ధవునితల్లి
శ్రేయస్కరాశేష । శేముషీమతి[illegible]
ఘనతిమ్మరుసుఁ బోడఁ । గన్నతల్లి
శస్త్రవిస్తృత[illegible]హుకపుస్తకరచిత పో
తన[illegible]యామల । యనుఁగుతల్లి.

తే-గీ. కటకటా[illegible] ద్రోహుండు కపటమతిని
నీ విభూతిని యశమును । నీఁగలప
నాశ్రయించెను గుటిల దు । ర్మార్గుఁ డగుచు
సాహసులతల్లి యాంధ్ర దేశామతల్లి.

ఆహా! కొన్ని దినములకిందటికంటె నిప్పుడు దేశమున నెన్ని వైపరీత్యము లుత్పన్నములైనవి! ఎన్ని వ్యత్యాసములు బొడఁగట్టుచున్నవి!

సీ. ప్రాణాలపై నాసఁ । బడని యతులదేశ
భక్తులు భక్తి వి । రక్తులైరి
పసిఁడి ముద్దలఁ బడ । వైచినఁ జెదరని
పథములు తస్కరా । స్పదములాయె
ప్రతివీరభీకృత । భట చటులాలాప
ఘూర్ణ దేశము ద్రోహ । పూర్ణమాయె
వెలుపను మాటయే । యెఱుఁగని సామ్రాజ్య
పౌరు లాకులపడి । భీరులైరి.

గీ. అక్కటా యన్యదేశీయు । లాశ్రయించి
ఆంధ్రరాష్ట్రింబునను జేరి । నందువలన
నెన్ని యిక్కట్టుల్ వచ్చునో । యెవ్వఁడెఱుఁగు
ధీజనస్తుత శ్రీయాంధ్ర । దేశమాత!

అయ్యో! పరదేశీయుఁడన్న ద్వేషించు రామరాజు బుద్ధియేమాయెను. మా పయినిం గల విశ్వాసమేమాయె హా! రామరాజా! నీయవివేకము చే భావికాంధ్రజనుల కెల్ల ముప్పవో నఁగూర్తువు గాఁబోలు! పరుల హృదయంబులును నీభావమువలె స్వచ్ఛనిష్కళంకములుగ నుండునని యెంచితివి కాఁబోలు! అయిన నామేన జీవములుండునంతదనుక ఆంధ్రదేశమితరులాక్రమించుకొనఁగలరా? నేనిప్పుడే విజయనగరమునకు రావలయునని బుద్ధిసాగరుఁ డుత్తరము వ్రాసియున్నాఁడు. శ్రీధరుఁడుఁగూడ త్వరితముగ రమ్మని చెప్పిపోయెను. ఆహా ఆమహాత్ముని స్మరించిన మాత్రము మన్మనంబున నుత్సాహము వెల్లుబ్బుచున్నది. అతఁడేకదా నేను శృంగారపురమునుండి విజయనగరమునకుఁ బోవునపుడు తురుష్కులు నావైఁబడి గాయములొనరింప సాయపడి నన్నుఁ గాపాడిన దయార్ద్రహృదయుఁడు ఆమహాశయుని సౌజన్యమంతమువఱకు మఱువఁగలనా! ఇంతియేకాక యా[illegible] నావైఁ గనుపెయ్యముగఁ జూపి పరిచర్యఁజేసియున్న యామందహాసకందళిత సు[illegible]చందురబింబ ఆనన శిరీషకుసుమకోమలాంగి, ఆరాజపుత్రిక కూడ సంతతము నాహృద[illegible]మునఁ బ్రతిఫలించుచున్నది! ఆహా! యేమి యామోహనాంగి నవయౌవన సుకుమారతాశ్రీలు!

శా. ఆవాలుంగనుదోయి క్రూరు సహంహాకయాస్త్రౌము[illegible]
రావిద్యుల్లతగేరు దేహలతగారాకుంతలాల్, బాయునా
చేవంగిత్తిన మోవిసౌరుమదిలోఁ జింతించినన్ తారుమా
ర్గాపించున్ హృదయంబువాతహంతిచేఁ గాసిల్లుఁ జెండావలెన్.

(ఉద్యానవనమునఁ బ్రవేశించును.)

జగ:— (విజయసింహునిఁజూచి తత్తరపడి) ఏమీయీ విచిత్రము మన్మనఃఫలక ప్రతిఫలిత బింబంబు-నావనో నాయందడు రూపవరుండు నాకట్టెదుటనే నిలువఁబడియె. ఇది కలయా! భ్రాంతినొందితినా! నిశ్చయమేనా !

చ. ఇతఁడేఁగదా మనోధవుఁగనెంచి కృశించితి నిన్నినాళ్ళు నే
నితనిఁగదా స్మరించెదను నెప్పుడు నాడగు జీవితంబు నిం
కితనికిఁగా సమర్పణ ఘటించ లంచు నుంటి నట్టి నా
భృతిమతిఁగొన్న యోధవరుఁడేటి కిటుల్ చనుదెంచినాఁడహో!

(సిగ్గునఁదలవంచుకొని పూలుగోయుచుండును).

విజ:— జగన్మోహినిం జూచి తనలో.

సీ. అగుఁగదా యీరామ యాశ్రమంబున నాకుఁ
బరిచర్యఁ జేసిన పసిఁడిబొమ్మ
అగుఁగదా యీప్రేమ యత్యనురాగంబు
ముదమునఁ జూపిన ముద్దుగుమ్మ
అగుఁగదా యీభామ యలరించి మామక
హృదయంబుఁ గైకొన్న హేమగాత్రి
అగుఁగదా యీశ్యామ యత్యంతము మదీయ
భావంబునను దోఁచు పద్మనేత్రి

గీ. లీలనిచ్చోటఁ గాక తాకీయముగను
గాదు మద్భాగ్య వశమునఁ గాదు కాదు
రతికుని ప్రేరణమునఁ గురంగనయన
దృష్టిగోచరమాయె నదృష్టముగను.

నేను కోమలాంగికడకుఁ బోయి యించుకసేపు ముచ్చటించి [illegible]కుటిల కుంతలకు నాపైఁగల యనురాగముఁ గనుఁగొన్న గాని నాస్వాంతము స్వస్థతనొందదు. (జగన్మోహినిని సమీపించుచు).

ఉ. ఈలలితాంగి కన్బొమలు కీడగు పండ్లు శరాలు కండ్లు వ
జ్రాలు గుబండ్లు బాహువులు రాజులు తామరతూండ్లు మారుబూ
తాలను బోలు పిక్కలు లత[illegible] రంభలు పవడంపుడంబు నీ
లాలు నెఱుల్ వరాలు వసలక్ష్మినిబోల్ జవరాలు మేలుగన్.

(సమీపించి)

మ. అతివా! మేనను గాయముల్ దగుల నత్యంతానురాగంబుఁ జూ
పితివే జ్ఞప్తికి దెచ్చుకొమ్మి తఁడె యాపీఠ్యందు నీచెంగటన్
క్షతతృష్ణాతురచిత్తుఁడై నిలచెఁ జేతఃప్రీతిఁ గాపాడెదో?
వెతలన్ బొంపొనరింపఁ జేసెదవో? తన్వీ యేమి కావింతువో?

జగ:—(తనలో) ఇతనికి నాపైఁ బ్రేమ యున్నటులనిప్పటికిఁగదా విశదమాయె. ఈతనిపదగుంభన మందలి గూఢార్థము నరుఁ డెరిగినట్లు నేను [illegible]బత్యుత్తరమిత్తును (ప్రకాశముగా) యోగవరా? నీకుస్వాగతము.

ఉ. సారవచోరమారమణ! సహ్యమె యెవ్వరికిం బిపాస, కా
సారమదేకనుంగొనుము స్వచ్ఛజలంబులఁ గ్రోలి యందుఁ దృ
ష్ణారహితత్వమొందెదవు స్వస్థతఁ జెందఁగలాఁడ వింక శృం
గారవనంబునందుఁ దమకంబునఁ గార్యము సిద్ధిఁ బొందునే.

విజయ:—పొలఁతీ! నీజనకుఁడెవరో నేనెఱుఁగఁదగునా!

జగ:—మజ్జనకుండీ రాయచూరు దుర్గాధిపతియగు వీరసింహుఁడు.

విజయ:—అట్లయిన నీవు మాక్షత్రియ కన్యవేనా? సరే నీయభిధానమేమి?

జగ:—జగన్మోహిని యందురు. కాని.

ఉ. స్వైరవిహారసారలగు సారసలోచనలున్న పజ్జకే
తేరఁగ సాహసించెద రె కోవిదవర నూతను? లీవెఱుంగవే?
చేరి వచోవిలాసములఁ జేఁ దరుణీమనముల్ గలంతురే
దూరరె కోవిదుల్! పెరలతోడుత మాటలనాడ జెల్లునే.

విజయ:—నిజమే కాని.

మ. తరుణీ! నూతనులెవ్వరిం దెలుఁగవా? దాక్షిణ్యతావృత్తి మీ
పుర సామీప్యమునందు గాయపడఁగా పూజ్యస్వరూపుండు శ్రీ
ధర యోగీంద్రుఁడుఁ గాచుచుండ నతివాత్సల్యంబు మెప్పార స
త్పరిచర్యల్ ఘటియింపఁబడ్డ నను గ్రొత్తవా! యిందులో
బెరలెవ్వారలు నీవ నేన? బెఱుకాస్వేచ్ఛన్ వినోదింపఁగన్.

జగ:—(ముఖముటు ద్రిప్పి తనలో) ఇతనికి నామనోనిశ్చయము వెల్లడింతునా! అతనిహృదయంబులో నాహృదయ మైక్యమైనదని చెప్పుదునా! మదంగీకార భావము సూచింతునా! మదఖండోద్దండానురాగము దెలియఁబఱుతునా! మత్పాణిఁ గ్రహింప వచ్చునని తెలుపఁగఁ జేయుదునా!

సీ. భావమా! యూరక పరుగులెత్తెద వేల
యోఁగుము నీవించుక కంతవఱకు
కామమా! దేహమాక్రమణచే యకనిలు!
తిరముగా నీమనస్థీనముగుము

సిగ్గా! యింకను నన్నుఁ గొనకకంపింపకే!
యింతుకు నిన్ని సుకమంతలోన
రాగమా! పెల్లుబ్బిరట్టు పెట్టెదవేమి!
నేనెప్పటికిని నీదాన సుమ్మి
గీ. శాంతమా! వచ్చి చేరుము స్వాంతమునకు
నితనియనురాగమును బరీక్షించువఱకు
ధైర్యమా! ప్రవేశించి చిత్తంబునందు
నీభయము పాఱఁదోలుము మీఱియిపుడె నీవు.

విజయ:— బోటీ! మాటాడ వేమి?

మ. చెలియా దాఁపఁగనేల నీదయిన సచ్ఛీలంబు గోలంబముల్
గెలువంజాలెడి పెన్నెఱుల్ పవడముం గేల్సేయు కెమ్మోవియు
జ్జ్వల లావణ్యపు దేహవల్లి వికచాబ్జాతాక్షముల్ గాంచి నే
నిలువంజాలను ద్రోతువో కఠినతం బ్రేమన్ ననుం బ్రోతువో.

జగ:— ఆఁ! యేమి!

శా. ఔరా యెంతటి సాహసంబిటుల యుక్తాయుక్తముల్లేక మా
యారామంబున కేఁగుదెంచుటలు కాకీ మాంధ్యత్వముం బొంది యి
వ్వారేమందురొ యంచు జంకకయె సంభాషించుటల్ స్త్రీలతో
నౌరా! మీమగవారి నైజములు చింతింపంగ నింకేటికిన్.

విజయ:— చెలీ! నాపై నీకింతని రాదరణమా! నీ సుందర పేశల మనోహర రూపము సతతము నాహృదయ ముకురమునఁ బ్రతిఫలించుచున్న క్షణమేని నిలువఁజాలని యీపీనునిపై నిరంతరము నీవిస్ఫారసారస వచోమృతధారల నాప్యాయనముగఁ గ్రోలి యమందానంద వారిని దేలి జన్మసాఫల్యముఁ గాంచఁ జింతించుచున్న యీవ్యర్థునిపై — అతిమనోజ్ఞములై హృదయాకర్షకములై - నిర్మల భావ ప్రకటనములై - అనర్ఘానంత భావిసుఖసూచకములై - అభంగ దయాతరంగతరఁగితములగు త్వదీయ తరళాపాంగవీక్షణ ప్రసరణ ప్రసాదప్రాప్తికై దివానిశలు వేచియున్న యీ నీభృత్యునిపై. అరుణారవింద మృదుత్వము హసించు - నవకోమల పల్లవ కాంతి దిరస్కరించు - మదనసామ్రాజ్యలక్ష్మీ వాసస్థానమై మించు భవదీయ కమనీయమృదుల పాణిగ్రహణమునకై యనయముఁ గోరిక లీరికలెత్తి పెల్లుబ్బి పొర్లుచున్న నీయా యను

గ్రహపాత్రునిపై - నావంతయైనఁ గనికరము లేదా? ఎన్నటికైనఁ దయరాదా? జాలికలుగదా? నీకరుణారసపూరిత దృగంచలములు మన్నింపనిచ్చలేదా? మన్నించనను మన్నింపకున్నను నీవాఁడనని యెఱుఁగవా? నాహృదయము - నాసకలాంగములు - నాజీవితము నివియన్నియు నీవనేల? నాసర్వస్వము నీవశముఁ జేసి నిన్నే సేవించి తరింపనిశ్చయించిన యుదంతము తెలియదా! తరుణీ! ఏనాఁడు నారు నీవు పరిచర్య చేయు సమయమున నీ సుందరవదనేందుబింబము నామనసార మహానందముగఁ గన్నులపండువుగఁ గాంచితినో యే నాఁడు నీ వేమఱుపాటునను న్నతతి నీకోమలమగు అతి పేశలమగు భాస్వంతమగు కెంగేలుఁ దామర స్పృశించి తత్సౌఖ్యపారోధినోలలాడితినో యానాఁటనుండి నీదివ్యసుందర విగ్రహము నాభావమున నెల్లవేళల మెలంగుట నీవెఱుంగవా? యువతీ! నీవు నావిన్నపము నిరాకరించిన నిరాకరింతువుగాక! నాభావపీఠస్థపమగు నీమహనీయమూర్తినిఁ దొలఁగింప నెవ్వరికి సాధ్యము? కోమలీ! నీకు నాపైఁ బ్రేమ లేకుండిన లేకుండుఁగాక! నాస్వప్నావస్థయందు నలినీలాలకములు ముఖారవిందమున భాసిల్ల స్వచ్ఛదర్పణసదృశములగు గల్లములు విలసిల్ల నాచెంతఁజేరి నన్నాదరించు భవదీయ లలితలావణ్యరూపము లేకుండఁజేయ నెవ్వరికి శక్యము? సఖీ! యథార్థముగ నాపై ననురాగము లేదా? నామనోగత భావములు దెలిసికొనక నన్నుఁ బరీక్షించుచున్నావా? నేను నీదాసుఁడను గానా? నన్నీ దుర్భర దుర్దరగురంతకందర్పఖరశర జాలముల ముంపవ్యాయమా? నన్ను నిష్కారణముగ బాధింప నీయట్టి దయార్ద్రహృదయకుఁ దగునా? నావిన్నపము నమ్మఁజేసి నన్ను బ్రోసిపుచ్చ నెంచితివా? అట్లయిన సెలవిమ్ము. నీమ్రోల నే వ్రాలి నాయీ నిరర్థకములగు నసువుల వదలెదను. సెలవీయవా?

జగ:— (తనలో) నామనోనాయకుని నాపైఁగల నిర్వ్యాజప్రేమ మిప్పటికిఁ గదా బూర్ణముగ విశదమాయె! నాప్రాణప్రియుని నిష్కళంకహృదయ మిప్పటికిఁ గదా యామూలాగ్రముగఁ బరింప సాధ్యమాయె! నా జీవితేశుని నిర్వికారనిశ్చలాంతరంగికోద్దేశము లిప్పటికిఁగదా స్పష్టముగ ద్యోతకములాయె! ఇఁక నైన మదభ్యాగమము వెల్లడింపనగునా? ఇఁకనైన సోత్కంఠముగ నాయంగీకారము ప్రకటింపఁ గూడదా? సంపూర్ణమై నిశ్చలమై నిర్మలమై నిరంతమై ప్రవహించు సరళానురాగలహరీతరంగ మాలికాడోలికల మన్నాథుని యానందపారవశ్యునిఁ జేసి మనుచుట కిప్పటికైనఁ బాధ్యము గాదా? ఇంకెంతసేపని మనోవేదనఁ గ్రహించి సహింపఁగలను? ఇంకెంతకాల మీతని సంతాపము గన్నులారఁ గాంచి భరింపగలను? ఇంకెంతకాల మీతఁడనంగశరవిద్ధుఁడై యీ దుర్బాధలఁ జూచి సైపఁగలను! కాని యొక్కింతసేపు - నాచిత్తము నెట్టన బిగఁబట్టెద! ఈతని మనోనిశ్చయముఁ జూచెద. (ప్రకాశముగా) మీతో నిట్టు లెవ్వరును బ్రసంగములకు

దీనిఁదలచికొనలేను. ఇకనీ మాటలనుజాలించి వచ్చిన దారింబొందుము.

జయ:—చెలీ! ఎట్లుపోఁగలను.

సీ. రమ్యోరువులు కప్పురపు టనంటులు గాఁగఁ
బదతలంబులు పల్లవములుగాఁగ
పొంగారుగుబ్బలు పూవ్రగుత్తులుగాఁగ
లావణ్యశాపలుభ్రుల్ లతలు గాఁగ
మానిత నఖములు మల్లెమొగ్గలుగాఁగ
అలితాధరము ప్రవాళంబుగాఁగ
నుజ్జ్వల నయనంబు లుత్పలంబులుగాఁగ
క్రమనాసిక చంపకంబుగాఁగ
గీ. చారువదనంబు వికసితాబ్జంబుగాఁగఁ
గురులు గంధతుమ్మెదల పంక్తులునుగాఁగఁ
వనశ్రీజగన్మోహినీవనమునందుఁ
గలసల్లుపక యుంక నేలీలఁ జనుదు.

జగ:—ఏమేమి మీ జిత్తులు! పురుషుల నమ్మవచ్చునా? అతిస్వచ్ఛులకులకు-దయార్ద్ర స్వోజ్జ్వలకులకు-విమలంబులకు-కోమలాంగులహృదయంబుల లేనిపోని యాసలఁగొల్పి పెక్కు బాసలొనరించి లోఁగొని కడకు విషాద దవానలకీలలందు గాసిలఁబడఁజేయు మీమగవారి చిత్తములు వజ్రతుల్యములు గావా! కఠినపాషాణసన్నిభములు గావా? అయోమయములుగావా? మనము దైవస్వరూపులని యెంచి పూజించు మహాపురుషులు సైతము నాతులయెడఁ గనికరముఁ జూపిరా!

సీ. అలహరిశ్చంద్రుండు కలుషుఁడై లోభియై
యర్ధాంగి దాసిఁగానమ్ముకొనఁడె
తొలి నలజనభర్తృ వ్యసనుఁడై కఠినుఁడై
భార్యనట్టడవులఁ వదలిపోఁడె

శ్రీరామచంద్రుఁడు దుష్కీర్తుఁడై పాపియై
పెండ్లాడి దారను వెతలనిడఁడె
దుష్యంతుఁడానాఁడు దురితుఁడై ద్రోహియై
ప్రేమసిం దాను గారింపఁ జనఁడె
గీ. వలచి వలపించుకొని మగ వారు వజ్ర
తుల్యహృదయులై కార్యసాఫల్యమైన
పిదప ముగ్ధలై యుస్సట్టి ముదితలకును
బెక్కుకష్టముల్ గూర్చెద రక్కవమున?

విజయ:—పొలఁతీ! యింతను నన్నునమ్మవా! నన్నుఁగూడ నవ్యులరీతి భావింపుచున్నావా! నామనోనిశ్చయ మెఱుఁగవా?

మ, ననుఁ జేపట్టి బహూకరించిన చెలీ! నాప్రాణమున్ మానముక్
ధనమున్ బ్రాయము దేహమున్ సకలమున్ హర్షంబుతో నీ ప్రియం
బునకై నీదుసుఖంబుకై హితముకై మోదంబుకై నిత్యమున్
వినియోగించెద లేనిచో నసువులన్ నీముందటన్ విడ్తునే

(తనలో)

జగ:—ఆహా! నామనోస్థితి నాకే యగమ్య గోచరమగుచున్నదే!

ఉ. ఉత్తలపాటుచేత మన మూరక తత్తర మొందసాఁగె నా
చిత్తమయోమయత్వమును జెందె మనోజుని సూనబాణముల్
రిత్తను జేసె నక్కట భరింపఁగ జాలను మోహమున్ మదిన్
హత్తిన నిశ్చయంబుఁ దెలియంబడఁ జేసెదఁ గాక యుర్మినిఁ

(ప్రకాశముగా)

శా. ధీరా! యారడిఁ బెట్టనేటికి భవ ద్విఖ్యాత ధైర్యప్రమా
శూరత్వంబులు విన్నదానను మన స్స్ఫూర్తి న్భవత్ప్రాణి నిం
పారన్బట్టెద నస్మదీయ జనకుం బ్రార్థించి యొప్పింతు, వి
స్తార ప్రేమను నన్నుఁ గైకొనుము యూ దాన్యస్వభావుండవై

విజయ:—అంతకంటెఁ గావలసినదేది!

ఉ. ధన్యుఁడనైతి నేఁటికిఁగదా వనితామణి! నీ ప్రేమ సా
మాన్యమె! యస్మదున్నత సమంచిత రాగరసామృతాబ్ధిన
న్మన్యునిఁగాఁ దలంపక దయామతిముంపఁ దలంచినావు నే
గణ్యుఁడ నెల్లమానవశిఖామణులందున నిన్నుఁబొందినన్.

కర్ణ:—(ఆతురతతోఁ బ్రవేశించి తనలో) అమ్మయ్యా! నేఁటికిఁగదా మాచెలి వాం ఛ పూర్ణతఁగనుఁగొని యుత్సాహమందఁ గలిగినది. (ప్రకాశముగా)

విజయసింహా! కల్యాణమస్తు. కల్యాణమస్తు. సఖీ జానోమ్మోహిని! మనమువచ్చి చాలతడవాయెను. పోవుదమురమ్ము.

విజయ:—చెలీ! నాకుఁజెప్ప రాజకార్యములు గలవు. నేనును బోయివత్తును.

జగ:—(తలవంచికొనును)

స్వ:—మా చెలిని జానోమ్మోహినిని మాత్రము మఱవకుఁడు. చెలీ! రమ్ము పోదము.

(జానోమ్మోహినీస్వర్ణకుమారులు వెళ్ళుదురు).

విజయ:—(జానోమ్మోహిని వైపుఁజూచుచు).

సీ. వదనాబ్జమున వ్రాలు భ్రమరంబులనఁదోలు
కరతమ్మునఁబఱచు క్రేఁగంటి పసలు
పదతలంబులఁ జేసు కోడమఱుంచలఁ జేసు
కారణంబున మీఁదు గమనరుచులు
వల్లుల్ దవుల్కొనఁ బయ్యెద సవరించు
మిషఁగానిపించెడి మేనిహొయలు
చెలువు వెడలఁ గ్రుక్కిచిఱు మొగ్గలను నవ్వు
వ్యాజాన నిక్కు నఖశిఖరులు.

గీ. వనమునందెల్ల వ్యాపించె మనముగలఁచె
సహహా! యాపసలారుచు సెలాహొయలును
నా సిరులు మఱువఁగలనే యితివపాణి
నెన్నఁడు గ్రహింతు నెపుడు సుఖింతు నింక.

(నిష్క్రమించును)

ద్వితీయాంకము—ద్వితీయరంగము.

రామరాజు సభాస్థానము.

(రామరాజు, బుద్ధిసాగరుఁడు, వేంకటాద్రి, తిరుమలరాయఁడు, చక్రధరుఁడు, తారానాథుఁడు, రహస్యవార్తాసంగ్రహశాఖాధికారి, ఆదిల్‌శహా మొదలగువారు కూర్చుండియుందురు.)

రామ.—(క్రోధముతో) ఏమేమీ! జగద్విఖ్యాతమై పరరాజ్యహృదయశల్యమైయొసంగు శ్రీవిజయనగర సామ్రాజ్యమునఁగల యున్నతోద్యోగులలో ద్రోహులుగలరుగా!

ఉ. ఏమీ గర్వితశత్రుమత్తగజసింహేంద్రుండు ప్రోద్దామసం
గ్రామాభీకనద్దవానలుఁడు దుర్వారప్రతాపప్రభా
ధాముండీ గురురామరాజవిభు నాస్థానంబునన్ ద్రోహియై
యేమూఢాత్ముఁడు ప్రాణముల్‌గలిగి జీవింపంగనూహించెడిన్.

ఉ. నాకొలువందునుండి తినినాధనమంత నృశంసుఁడౌచు నా
కే కపటాత్ముఁడై గుణవిహీనుఁడునై ఖలుఁడై కృతఘ్నుఁడై
చేకొని కీడొసర్చుటకు నెంచితనచేసెడి ద్రోహియున్నె? యీ
శ్రీకలితాంధ్రభూమిని వసించునె యట్టి దురాత్ముఁ డెవ్వఁడేన్.

తిరు.—(తనలో) ఇట్టిదురాత్ము డెవ్వడైయుండును! ఎవ్వఁడననేల? దాయాదియచ్చరంబునఁ జక్రధరుఁడే ద్రోహియై చరించుననుటకు సందియములేదు.

బుద్ధి.—(తనలో) ఏమీ! నా కకారణముగ నొడలు కంపించుచున్న దేల? ఈశు షత్రయము.

మ. తమ దుర్మార్గపుఁ గుట్రలున్ మఱికొకృత్యద్రోహముల్ నేను ముం
దు మహీపాలునితోడ జెప్పుదునటంచున్ వీరు భావించి క్రో
ధమనః పూరితులై యొకైన నను నాస్థానంబులోనుండి శీ
ఘ్రమె పంపింపఁగ నెంచి నేరమొదియో కల్పించిరేమో కదా!

ఏమైన నేమిచేయఁ గలను? జరుగునదెద్దియో జరుగక మానదు.

రామ:—రహస్యవార్తాసంగ్రహశాఖాధికారీ! నీవేమియును గనిపెట్టితివో దానినంతఱుకుఁ దెలియఁబఱచుము.

రామ:—(కోపముతో) అమాత్యులారా! సభికులారా! ఈ రాజద్రోహి-మాతృద్రోహి గోల్కొండనవాబుచే వ్రాయఁబడిన యుత్తరమునకు వ్రాసిన ప్రత్యుత్తరము నిదిగో వినుఁడు. (చదువును).

శ్రీగోల్కొండ నవాబుగారి యాస్థానమునకు:— శ్రీవిజయనగర సామ్రాజ్యామాత్యుఁడు బుద్ధిసాగరుఁ డాశీర్వదించి వ్రాయున దేమనగా:—

మీరు వ్రాసిన కమ్మ చేరెను. అందలి విషయంబులు విశదములాయె. సైన్యపులెక్కలెల్ల నడుగుచుంటిరి కాని యింకఁ గొంత కాలమునకుఁగాని పంపఁజాలను. ఇప్పుడీ కోట రాజ్యాంగరహస్యములు పెక్కుఁగలవు. కాని ప్రస్తుతము నేఁ బంపఁజాలను. ఇచ్చటముఖపట్టి వరి స్వాతంత్ర్యములు నిరభ్యంతరముగ సాఁగుటకుఁ గొన్ని యాటంకములు గలిగినవి. ఆయినను మీకు వలసినవిషయములను గొలఁదికాలముననే పంపఁగలను. చిత్తగింపుఁడు.

బుద్ధిసాగరుఁడు.

ఓహో సభాసదులారా? మీరెల్లరు బుద్ధిసాగరుని చేవ్రాలెఱింగియే యున్నారు. కాన యుత్తరమునఁగల నతనిచేవ్రాలును గూడఁ బరికింపుఁడు (ఇచ్చును)

అందఱుఁ జూతురు.

బుద్ధి:—(ఆయుత్తర మందికొని కంపితహస్తుఁడై యబ్బురపడి తనలో)
ఇట్టి చిక్కులుగల నా చేవ్రాలే సృష్టించిరి! ఇంక వారికేది దుర్లభము? (దుఃఖముతో) [illegible]! నేఁటిట్టి దారుణాపనిందలపాలు కావలయునని మల్లలాటమున లిఖించితివి కాఁబోలు హా! అనన్యసామాన్య ప్రాభవాగ్రగణ్య రామరాజన్య పుణ్యతమాస్థానమా!

సీ. నీకారణమునఁగా ♦ నిరుపమప్రఖ్యాతిఁ
బడసి పావనుఁడనై ♦ వఱలినాఁడ
నీకతంబుననుగా ♦ నిర్వక్ర విక్రమ
ప్రకటితోత్సాహినై ♦ ప్రబలినాఁడ
నీహేతువుననుగా ♦ నిర్వ్యాజ్య పూజ్యాంధ్ర
దేశసేవను జేయఁ ♦ దివిరినాఁడ
నీమూలముననుగా ♦ నిత్య సత్కార్య ని
ర్వహణ దర్పంబున ♦ బరఁగినాఁడ.
గీ. నేవలనఁ గాదె యిపుడు తృణీకృతుండ
వగుచు ద్రోహినై దోషినై ♦ యఖిలజనులు

ఛీ! యనంగ నాస్థాన ♦ లక్ష్మీ లలామ!
అసువులనువీడ వలసిన ♦ యదను వచ్చె.

తిరు:—(తనలో) ఇస్సీ! యింతటిపని నిష్కపటుఁడగు బుద్ధిసాగరుఁడు చేయునా!

వేంక:—(తనలో) ఇవంతయు వింతగనున్నది. ఇప్పటికైనను నాకు బుద్ధిసాగరునిపై ననుమానములేదు.

రామ:—(లేచి క్రోధావేశుఁడై) ఛీ! మూర్ఖా! దేశద్రోహీ! రాజద్రోహీ! కులద్రోహీ! బుద్ధిసాగరా!

శా. చండాలాధమ! క్షీరసాగరభవ ♦ జ్వాలావృత క్ష్వేళ పు
ష్పాండంబుంగతి. బ్రాజ్యరాష్ట్రమున ని♦న్నం బొందితే భీమ హా
ద్దండాభీలదురంత దుస్సహాకన♦ద్దండహ్యమానోగ్రమ
చ్చండాసిన్ భవదీయ కంఠమును ను♦ద్యద్దీప్తి ఖండించెదన్
శా. దేశద్రోహి! నృశంసకా! ఘనమదో♦ద్రేకుండవై నీవు వి
శ్వాసం బించుక లేక యాంధ్రజననీ♦ధ్వంసప్రచారుండవై
ద్వేషోద్రేక కృతఘ్నతాపరుఁడవై♦ప్రేరేపణల్ చేసి మ
ద్దేశంబంతయు శత్రుపాల్సలుప ను♦ద్దేశింతువే కూళవై.
మ. అతులఖ్యాతి ధురీణులై సకలరా♦జ్యాంగాంశ నిర్వాహత
న్నతులై నిశ్చలదేశభక్తివశులై ♦ న్యాయప్రభావప్రభా
యుతులై పాల్చిన నీపితామహుల య♦త్యుత్కృష్టవిఖ్యాతి నీ
కతనన్ గల్మషపూర్ణమాయెనిపుడా♦కావించు సత్కార్యముల్
ఉ. ఛీ! కుమతీ! కృతఘ్నక! ప♦సింపిపవిత్రతరాంధ్రదేశమం
దేకడుపార నాధనము నెల్లభు♦జించుచు నన్నుఁగొల్చుచున్
బైకతి భక్తియుక్త సుగు♦ణంబులఁజూపి యడంగి యుండి నీ
వీకరణిన్ ఘటించుటకు♦నెంచితె ద్రోహుఁడవై దురాత్మకా!

ఛీ! ఖలుడా! నీవంటి దేశద్రోహి నేమిచేసినను పాపములేదు. నీకిప్పుడే మరణదండన విధించి నినుఁబోలు ద్రోహుల దేశమునలేకుండఁజేయ నెంచితి. తలారి కటకాధికారీ! ఈ దేశద్రోహి యగు బుద్ధిసాగరునకు మరణదండనను విధించితిని. ఈతని నీ నిమిషమే తలవరు లకప్పగించి వెంటనే ఖండింప నాజ్ఞాపించితినని చెప్పుము:—

బుద్ధి—(తలవంచి కన్నీరుగార్చును.)

నాపంతేనియు జంకఁ గాని మనరాజ్య ధ్వంసకోత్సాహి దు
ర్భావోద్రేకు విరోధికృత్యముల నోర్వంజాల నెబ్భంగినిన్

చక్రి:—(తనలో) ఓహో! ఇతఁడు మామీదికే యెదురుతిరిగినాఁడే.

అదిల్:—(తనలో) తొండముదిరి యూసరవెల్లి యైనదే. ఐనఁ బీనిమాటలు రామరాజు వినఁడని నాకుఁ బూర్ణముగఁ దెలయును.

తారా:—(తనలో) ఇతనికి మరణదండనము విధించియుండిన బాగుగనుండెడిది.

రామ:—ఛీ జాల్మకా? నీవు ద్రోహివై నీవాదోషహత్య మితరులపై నారోపించుచున్నావా? ఇఁక వృథాప్రలాపములు చాలించి నోరుమూసికొనుము.

బుద్ధి:—భూపాలావతంసా! నేను ద్రోహినేయనుకొమ్ము. ఇంచుకనిదానించినచో నీవను ద్రోహులలో ఎవరివలన నాంధ్రమాత తనసర్వస్వముఁ గోలుపోవునో ఎవరు భావికాంధ్రజనుల కపకృతిఁ జేయఁ బ్రయత్నించుచున్నారో మీకే విశదముగఁ దెలియఁగలదు. కాని మీ రెంత వాగవలదనిననూ నాయీ తుదిమాటలుమాత్రము జ్ఞాపకముంచికొనుడు.

సీ. ఈతురుష్కులు మీకు ♦ నెప్పటికైనను
దాయలే యని మీరు ♦ దలఁచికొనుఁడు
వీఁ డాంధ్రసామ్రాజ్య ♦ విధ్వంసమునకు నై
వేచియుండెనని భా ♦ వించుకొనుఁడు
తత్రథయెందు దేశద్రోహినై మిమ్ము
ద్వేషించు సంగతిఁ ♦ దెలిసికొనుఁడు
భావి కాంధ్రులు పడు ♦ పాట్లకీ రంబుకార
ణంబగు విషయము ♦ నమ్ముకొనుఁడు.

గీ. ఈభవద్భక్తియుక్తుఁడ ♦ హీనమాత్రు
దేశసంరక్షణాబద్ధ ♦ దీక్షుపరుఁడు
బుద్ధిసాగరుఁడే మీకు ♦ వృద్ధికొఱకు
దేహ మర్పించెననుచుఁ జిం ♦ తించుకొనుఁడు.

రామ:—ఛీ! మాయావీ! ఇంకను నీదొంగతనము సాఁగునని తలంచితివి కాఁబోలు. నీమోముఁ జూచినఁ బాతకము సంభవించును. ఓయీ రక్షకభటాధికారీ! వీనిని జడవుసేయక చెఱసాలకుఁ దీసికొనిపొమ్ము.

రక్షక:—చిత్తము ఆజ్ఞ (బుద్ధిసాగరుని గొనిపోదురు.)

ద్వితీయాంకము—తృతీయరంగము.

విజయనగరరాజవీధి.

(కొందఱుపౌరులు ప్రవేశింతురు)

1వ పౌ—ఆరే! మంత్రిగారిని ఆడికస్సారయ్యా కొత్తగావచ్చిన నాయిబయ్యా నాతురుని రాజుగోరు కొట్లోయేపించాడంట. యేఁపిచ్చి బుట్టిందో.

2వపౌ—అవునంట్రా! ఆబజారులో బుద్ధిసాగరుడుగారిని కొట్లోకి తీసుకపోతుంటే జనమంతా ఒక లేవార్లబడి సూస్తాండారంట.

3వపౌ—అద్దద్గో యెంత గుంపుతోనో యిక్కడిక్కి బుద్ధిసాగరుడయ్యోరు వస్తుండారు. తొలగండి, తొలగండి.

(బుద్ధిసాగరుడు రక్షకభటాధికారి ప్రవేశింతురు)

పౌరులుకీర్తన.

ఎంతటి క్రూరమ్ము ఎంతటిదోషమ్ము
ఎంతకైన సాహసుండె హంతకుండె రాజుగారు
ఏయపరాధమ్మును జేయని నిన్నిట్లు
నాయమయ్యా కారఁబెట్టె మాయమాటలెల్లపించె
మామంచిచెడ్డల నేమాత్రి యుంకవిను
సామినన్నుఁ బాయలేము మేమిఁకేమి చేయలేము.

బుద్ధి—పౌరులారా!

గీ. మానుమిపట్టులనోసటను ♦ మొదట బ్రహ్మ
వ్రాసినట్టులు జరుగు స ♦ ర్వమ్ము నిజము
విధికి నెవ్వాఁడు వర్తించు భిన్నముగను?
నావిధివిధాన మిట్టుల నున్నయది యేమొ!

1పౌ—అయ్యా! మానోముపంటా! మాపాలిటిదేవరా! మీకీ ఆవస్తొచ్చిందేమయ్యా! మాతండ్రీ! మీరులేకుండా మేమెంతకాలము బతగ్గలము బాబయ్యా!

2పౌ—ఇప్పుడే ఆముండాకొడుకును వరికి ఆడి తలకాయనుదీసికొచ్చి మీపాదాలముందేస్తాము.

బుద్ధి—పురజనులారా! అట్టిదారుణకృత్యముల నెన్నటికిఁదలపెట్టకుఁడు. అదియా పౌరుషము! దౌర్జన్యమా శరణ్యము! పశుబలమా మానవునకు నైతము. [illegible]

ములేకున్న. మనుజులకును కృతార్థ్యసములేదా? సర్వబలములకంటెఁ బ్రబలతరమైనది-అత్యుత్తమమైనది-శ్లాఘాపాత్రమైనది-ఆచరణీయమైనది ఆత్మబలమని యెఱుంగరా! ఆత్మశక్తికి దుస్సాధ్యములెవ్వియైనఁగలవా? మన పూర్వులెల్లరు నేవిధమున నీప్రబలశక్తి మూలముననే యేవిషయముల సాధించిరో మీకుఁదెలియదా? తదితరఖండములకంటె నీప్రబలశక్తి మూలముననే మనభరతఖండమత్యుత్తమమైనదని పలువురచేఁగొనియాడఁబడుట మీరెఱుంగరా?

సీ. ప్రతిదేవలోక నిర్మాణంబుచేయుట
దేహంబుతోడనే దివికేఁ జనుట
ఈపయోనిధులెల్ల నింకింపఁగలుగుట
దవ్వుననున్న చిత్రములఁగనుట
పర్వతంబులఁ గూడ వంపఁగాఁ జాలుట
దైవవాక్కులను సైతమ్ము వినుట
వేరూపుఁదలఁచిన నారూప వహియుట
చింతితార్థములెల్ల సిద్ధియగుట
గీ. మున్నుగాఁగల యద్భుతమ్ముల నొనర్ప
నేమహాశక్తితోడ్పడె నామహా ప్ర
బల విమలసిద్ధ పరిశుద్ధ పరమపావ
నాత్మశక్తియె నమ్ముఁడో యన్నలార.

కలితోనైన దౌర్జన్యమనుమాట దలఁపకుఁడు. సర్వానర్థములకు మూలము దౌర్జన్యమనియె భావింపుఁడు. రాక్షసజనులకుమాత్రమే దౌర్జన్యముసాధనమని యోచించుఁడు. మీపైఁ గఠిన శాసనములు బ్రయోగించినను, మిమ్ము నిర్దాక్షిణ్యముగఁ గారాబద్ధులఁ జేసినను, మీయ ముంగుబిడ్డల మీమోలనే క్రూరముగఁ జిత్రవధచేసినను, మీసోదరీమణుల-మీ పుత్రికారత్నముల-మీమోహంపు సతీతిలకముల మీయెదుటనే మానభంగముచేసి ఖరకరవాలముల నఱుకుచున్నను, మీనిగూఢ గుప్తములగు నాభరణములు-విత్తము-అమూల్యాంబరములు నపహరించి మీగృహములనెల్లఁ జెండాడ్చి కీలలకాహుతిచేయుచున్నను, మిమ్మందఱి నొక్కచో నిలిపి మీపైనలుదెసలనుండి శతఘ్నుల-సహస్రఘ్నుల-శతసహస్రఘ్నులఁ గాల్చుచున్నను. ధర్మసంరక్షణార్థమునకై-యధార్థమునకై-మానవ స్వాతంత్ర్యమునకై-దేశక్షేమమునకై-రాజరక్షణమునకై యావంతయైన జంకక - సుంతయుఁజలింపక-దుస్సాధ్యమని శంకింపక-కష్టసుఖములు పాటింపక-లాభనష్టములఁ బరికింపక అఖండధైర్యముతో-అప్రతిమాన శౌర్యముతో-నిష్కపటహృదయముతో - అపారగాంభీర్యముతో అమిత శాంత

భావముతో నెల్లకష్టముల నెల్లనష్టముల నెల్లప్రచండ శాసనముల నెల్ల యవమానముల నెల్లహింసల నేమరొక్కని సహింపుఁడు. మీరెప్పుడు నిష్కల్మషమగు హింసాపథమున నేవర్తింపుఁడు. నాయీతుదిమాటల మీజ్ఞప్తియందుంచుకొనుఁడు.

సీ. అనయంబు దేశభక్త్యావేశపూరిత
మానసులై మీరు మనుఁడి యింక
నిరతంబు మీరలు నిష్కల్మషాత్ములై
యవనీశభక్తి పాయకుఁడి యింక
సతతంబు మాతృదేశమునకు సత్కార్య
ఘటకులై శ్రేయమ్ముఁగనుఁడి యింక
అహరహంబును మీరలార్యులగౌరవ
నిర్మలకీర్తులు నిలుపుఁడింక
గీ. ప్రత్యహము మీరుసత్య ధర్మములకొఱకు
నెట్టికష్టములైన సహింపుఁడింక
నెల్లకాలము దేశాభివృద్ధికొఱకు
నుసురులను వీడ సిద్ధులై యుండుఁడింక.

పౌరులారా! నాచెప్పిన యాజ్ఞలనతిక్రమించిన మీకు నాయానసుండీ. ఇఁక నా నియమితస్థానమున కేఁగెదను.

(అందఱును వెళ్లుదురు)

ద్వితీయాంకము సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీ రామచంద్రాయ నమః.

తల్లికోట యుద్ధము

తృతీయాంకము — ప్రథమరంగము.

(విజయనగరములోని రహస్యమందిరము.)

తారానాథుడు — (రెండుకమ్మలతో ప్రవేశించి). అహా! రాజుల మనంబులతిచిత్రములుగదా!

ఉ. పుత్రులనైన బాంధవ సమూహమునైన భటాళినైన స
న్మిత్రులనైన నమ్మరు సుమీ! సతతంబు స్వలాభ కాంక్షులై
గాత్రమునం జరింతు రహహా! కృషి చేతురుపూర్ణమైన హా!
రాత్రులు కార్యసిద్ధికయి రాజుల యాశ్మలెఱుంగ శక్యమే.

ఇప్పుడు గోల్కొండ నవాబు రామరాజ రాజ్యనిర్మూలనమునకై యెంతయో శ్రద్ధతో బనిచేయుచున్న యాదిల్ శహాను గూడ నమ్మక రహస్యముగ నాకొకయుత్తరము వ్రాయుచు నందు నీవు కేవలము చక్రధర ఆదిల్ శహాలను మాత్రమే నమ్మక నీ నేర్పెడనము తోడబాటుపడుమని వ్రాసియున్నాడు. ఆ రెండవయుత్తరము వారినుద్దేశించి వ్రాయబడినది. ఇంకేమున్నదో చూడవలయును. (అటుచూచి) ఏమి? యాచప్పుడు.

(చక్రధర విజయసింహులు మాఱువేషములతో ప్రవేశించి దాగియుందురు.)

విజయ — ఆర్యా! ఆతని చేతిలోని దేమియుత్తరమో కదా!

శ్రీధరు — ఇది వారు వచ్చిన గాని చదువడు కాబోలు.

తారా — చప్పుడేమోయని భ్రమపడితిని. అయిన నిచ్చటికెవడిప్పుడు రాగలడు

(ఆదిల్ శహాయును, చక్రధరుడును బ్రవేశింతురు.)

ఆదిల్ — మనకంటె ముందుగనే తారానాథుడుగారు వచ్చియున్నారే!

తారా: — మీరలిట దయచేయుడు.

అదిల్: — చక్ర-(కూర్చుందురు)

చక్ర. — తారానాథా! యేదియో యుత్తరము చేతియందున్నది. గోల్కొండ నుండి వచ్చినాయేమి?

తారా: — అవును, మా నవాబుగారి వద్దనుండియే వచ్చెను.

ఆదిల్: — ఆర్యా! అందలి రహస్యములు మేమెఱుంగ వచ్చునా.

తారా: — అయ్యో! అట్లడిగెదరేల? ఇది మిమ్ముద్దేశించి యే వ్రాయబడినది.

ఆదిల్: — అట్లైన నించుక చదువుడు వినెదము.

తారా: — (కమ్మవిప్పి) ఇదిగో వినుడు.

శ్రీ ఆదిల్ శహా సుల్తానువారికి. గోల్కొండ నవాబు వ్రాయుచుండు లేఖ: —

ఆర్యా! మీరుచేయు సత్కార్యముల నుత్తరముల ద్వారా చదివియు వినియు నానందించియున్నాను, బుద్ధిసాగరుని నాస్థానమునుండి తొలగించిన విషయమును విని యానందపరవశుడనైతిని. ఎట్లైన మనమూనిన కార్యము గట్టెక్కించవలయు. నేనంపిన తారానాథమంత్రిగారు కూడ మీకుదగురీతి సాయపడుచున్నాడని తలంచెద. మహాశయా! మఱియొకవిషయమున నాకు సాయపడుటకు మిమ్ము బ్రార్థించుచున్నాను. అదియేదన తాయమారు దుర్గాధిపతియగు వీరసింహుని పుత్రిక జగన్మోహినియను నొక యువతి గలదు. ఆమె సౌందర్యరూపాతిశయముల బలుమారు వినియుంటియే కాక నాకన్నులార నొకమారు చూచుభాగ్యము నాకు లభించె. నామనంబామెను దగుల్కొని యున్నది. కావున నామెయందు పరిపూర్ణానుగ్రహముంచి యామెను నావశము జేయ ప్రయత్నించుడు. నేనుగొందఱి రాయమారుదుర్గము ముట్టడింప రేపటి రాత్రికంపెదను. మీరుగూడ కొందఱి నంపుడు. దయయుంచుడు.

ఇట్లు

గోల్కొండ నవాబు.

ఆదిల్: — ఓహో! మీనవాబుగారు కామాతురుడై యున్నాడు కాబోలు. పాపము వారికి దోడ్పడుదుములే.

చక్ర: — మనము ప్రస్తుతము చేయవలసిన యవసరములకు పనులేవి?

తారా: — చేయబూనినచో పనులు లేకేమి? బుద్ధిసాగరుని నెట్లైన గడతేర్పవలయు.

ఆదిల్: — ఆహా! మీరు నామనసువచ్చిన మాట చెప్పినారు.

తారా:—నిజముగనే యాతఁడు బ్రతికియున్నంతకాలము మనముసుఖముగ వ్రేఁగాంచఁ గలమా? అతఁడు ప్రజానురాగముఁ బడసియున్నాఁడు. కావున నతఁడేది చెప్పినను నతనివారు వెనుకదీయకలరు. అతఁడు కారాగృహమందున్నను నతని మాటయే చెల్లించుకొనఁగలడు.

చక్ర:—నిజమే అంతదూరమెందుకు! ఆనాఁడాతనిఁ గారాగృహమునఁ బెట్టక మున్నాతఁడు సభాస్థానమున వాడినపల్కులు దలంచుకొనిన నిప్పటికి నాగుండె చెదరును. మనపుణ్యవశమున రామరాజాతనిమాటలు విశ్వసింపలేదు. కాని యొకవేళఁ బాటించిన మన బ్రతుకులింతవఱకు సాఁగగలవా!

తారా:—కాఁబట్టియే యతనిఁ దుదముట్టింపఁ బ్రయత్నింపవలయును.

విజయ:—(పండ్లు పటపటఁ గొఱికి వారిపైఁ దుముకఁ బోవును)

శ్రీధర:—(విజయసింహుని చేయిపట్టుకొని లాఁగును)

ఆదిల్:—సరియే కాని మనమతని నేవిధముగఁ దుదముట్టింపగలము. అతఁడుకడు [illegible]దు. కాన మనశత్రులకుఁ జిక్కుట దుర్లభము.

తారా:—అతనియందు విజయసింహునకుఁ బ్రేమ కలదు. విజయసింహుని యందతని కనురాగము కలదు. ఆవిజయసింహుఁడే యతనిని జెఱనుండి విడిపించి యొక గహ్యస్థానమునకు రమ్మనినట్లొకలేఖ సృష్టించి యతనికిఁ బంపెదము.

చక్ర:—అట్టి[illegible]ములు మాదయువలన నిమేషములో నొకవేయి సృష్టింపఁ గలము.

ఆదిల్:—అది నాకుఁ దెలియదా!

చక్ర:—అంతయు బాగుగనున్నది. నడిరేయి కారాగృహమునకెట్లు పోఁగలము? ఎట్లు వానిని విడిపింపఁగలము?

ఆదిల్:—అపనిఁ శ్రేయోభారము నాది. కాని యతని నెచ్చటికిఁ దీసికొనిపోయి వధింపవలయు?

చక్ర:—తుంగభద్రానదీ సమీపముననున్న యడవిలోనికి రమ్మని వ్రాసిన నుత్తమముగనుండును.

ఆదిల్:—భేష్ మంచిచోటు నేర్పరచితివి. అదియెవరికిఁ దెలియని ప్రదేశము. ఎవ్వ[illegible]డుండరు.

తారా:—చక్రధరా! నీవు సృష్టించు నుత్తరములో విజయసింహుఁ డాప్రదేశమున [illegible]రుని రాకకై కనిపెట్టికొనియున్నటుల వ్రాయవలయునుమీ!

చక్ర:—అట్లే.

ఆదిల్:—అప్పటికైనా నాతఁడు మనవశుఁడగునా? అతఁడా యుత్తరమును నమ్మునా?

తారా:—ఇందువల్లఁ దప్పక యతఁడు మనవశుఁడగును. అతనిని చెఱసాలనుండి విడిపించుచున్నప్పుడే ఢిల్లీకేఁగ భావించును.

చక్ర:—అగును నిజమే! అతఁడు తప్పక యిందువల్లనే మోసపోవును.

తారా:—ఆవిజయసింహుని గుఱించి మనమేమియు యోచించుటలేదు. అతనివలనఁ గూడ ముందు మనకుఁ గష్టములు రాఁగలవు.

ఆదిల్:—ముందతనిఁ గడతేర్చినఁగదా రెండవవాని మీఁదికిఁ బోవుట. మనమిద్దఱ మతనిఁ గడతేర్చుటకు రాయచూరు దుర్గసమీపమునకు భటులఁ గొందఱఁ బంపఁగ నాతని యదృష్టవశమునఁ దప్పించుకొనిపోయె. అట్టితరుణమున రాయచూరు దుర్గాధిపతి యతనికి సాహాయ్యముఁ జేసినట్లు వినియున్నాను. కనుక నావీరసింహుని గర్వమడం[illegible]వే యొక గుంపుఁ బంపెదను.

చక్ర:—నిజమే ముందొకనిఁ దుదముట్టించి రెండవవానికై పిమ్మటఁ బ్రయత్నింపవచ్చును.

తారా:—చక్రధరా! సైన్యములెక్క సిద్ధపఱచితివా!

చక్ర:—ఇంకను లేదు. నేఁడో రేపో సిద్ధముచేసెదను.

విజయ:—(కోపముతో) దురాత్ములారా! బ్రతికిపో[illegible]లేరు.

తారా:—ఏమియాచప్పుడు?

చక్ర:—(అటునిటుఁ జూచి) భ్రమపడితిరి కాఁబోలు. చప్పుడేమియు లేదు. చాల[illegible] పోవుదము రండు.

ఆదిల్:—అదిగాలిచప్పుడు గావచ్చును పోదము రండు.

(నిష్క్రమింతురు.)

(శ్రీధర విజయసింహులు బయటికివత్తురు.)

శ్రీధర:—విజయసింహా! వింటివా వారిదురాలోచనలు?

చ. కటకట! ధర్మవర్తనుని గౌరవనీయుని దేశరక్షణా
ఘటకు నిబుద్ధిసాగరుని కారను జెయఁ బెట్టి వధింప నీమహా
త్కటకలుషాత్ములెంచిరి గదా! దురితంబున రాయచూరుఁ
ట్టుటకును నీవు ప్రేమయసిఁ గనేమిఁ జెఱఁ బెట్టఁదలంచి [illegible]

విజయ:—(తలవంచికొని తనలో) అయ్యో! నా ప్రియురాలి నా గోల్కొండనవాబు కూఁతురు నగాఁ బోలు. హా దైవమా! మాయిరువురకు నింతటితో వియోగము సంఘటింప నూనితివా! హా! జగన్మోహినీ.

సీ. చిలుకపల్కుల సొంపు సీకొట్టఁగాఁ జాలు
ఘనమృదూక్తులను నే వినకమున్నె
నిగ్గుటద్దపు తీవి నిరసించు చెక్కిళ్ళ
నింపొంగ ముద్దు గొలుపకమున్నె
విద్యుల్లతను దూరు విమల తనువల్లి
పొలుపారఁ గౌఁగిలింపుటకు మున్నె
కిసలయంబుల పసగేరు నీ కెంగేలు
మోదంబునను గ్రహింపుటకుమున్నె

గీ. నీరజేక్షణ! తనివార నిన్నుఁ గూడి
తుల్యవిహీనసౌఖ్యములు పొందుటకుమున్నె
అక్కటా! శత్రువకుఁ జిక్కి యమిత కష్ట
ములను జెందఁగ వలయుఁగాఁ బోలు నీవు.

శ్రీధర:—విజయసింహా! ఏమియో దీర్ఘాలోచనచేయుచున్నట్లు గనఁబడుచున్నావు.

విజయ:—ఆర్యా! యొక్క మాయింక నెట్లు బుద్ధిసాగరుని నారాయచూరు దుర్గాధిపతిని సంరక్షింపఁ గలుగుదుమా యని యోచించుచున్నాను.

శ్రీధర:—అట్లైన మనము బుద్ధిసాగరమోచనమునకై యిచ్చట కొన్ని యేర్పాటులు చేసెదము. ఒకవేళ రాయచూరుదుర్గము శత్రులాక్రమించినను గోల్కొండకే పోయి యచ్చటనే యావీరసింహుండున్నను వారిని బంధవిముక్తులఁ జేయుటకుఁ బ్రయత్నింతము లెమ్ము. ప్రస్తుతము మన మిచ్చటఁ జేయఁగల యత్నములకై పోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

తృతీయాంకము—ద్వితీయరంగము.

గోల్కొండలోని కారాగృహము.

(జగన్మోహినియు స్వర్ణకుమారియుఁ గూర్చుండియుందురు.)

జగ:—చెల్లెలీ! స్వర్ణకుమారీ!

చ. పరమదురాత్ము లీ పరుల బారికిఁ జిక్కి యనేక కష్టముల్
పొరసి స్వదేశము న్విడిచి పూజ్యుని తండ్రిని గోలుపోయి హా!
వరమగు స్వైరితా సుఖముఁ బాసి నిరంతము ఘోరదుఃఖసా
గరమున మీఁదఁగావలసెఁ గా గతిమాలిన లీల బేలనై.

ఈవఱకే మాతృశోక వివశురాలనై యుంటిని. అట్టిచో మూలిగెడి నక్కపై తాటిపండు పడుచున్నట్లు నన్ను ప్రేమమై పోషించు నాయనుంగుఁ దండ్రి మాతృశోకమున కృశించుచుండ సర్వదా నాకు సంతసముగూర్ప యత్నించు ప్రియజనకుఁడు—ఎన్నఁడు నన్నే మరనోపని మత్ప్రియపిత—నాకొఱకై నన్ను శత్రులు కొనిపోని పోవుండఁ జేయుటకై—నన్ను నెట్లైన సంరక్షించుటకై పోరాడిపోరాడి తుదకు వీరస్వర్గము నొందెనుగదా. హా తండ్రీ! యిఁక నాకు దిక్కెవరు? నన్నీదురంత దుస్సహపితృశోకాంబుధి ముంచిపోతివా?

స్వర్ణ:—జగన్మోహినీ! సకల మెఱింగియు నీవిట్లు విలపింపఁ బాడియా!

జగ:—సఖీ! మనకు మఱల నత్యుత్తమమైన మహోత్సవమగు స్వేచ్ఛాసుఖము లభింపఁగలదా? హా! స్వేచ్ఛారమాలలామా.

సీ. నినుఁ బొందుటకుఁ గదా రణకేళిఁ బోరాడి
రసపుత్రు లెందఱో గ్రుంగినారు
నినుఁ జెందుటకుఁ గదా నిశ్చలంబునఁ దొల్లి
శూరకాంతలు నగ్నిఁ జొచ్చినారు
నినుఁ గూడుటకుఁ గదా ఘనబాహుదర్పులౌ
నవనీశు లెందఱో యడఁగినారు
నినుఁ జేరుటకుఁ గదా నిఖిలకష్టములోర్చి
మతికర్త లెందఱో మడసినారు

గీ. నిన్ను నంద భావించిగా నిరతమఖిల
జీవకోటి ప్రయత్నించు శ్రీకరాతి
శయవిశేషాభిరామ! స్వేచ్ఛాలలామ!
అక్కటా నిన్ను మగిడి మే మందు టెట్లు

స్వర్ణ:—సఖీ! సుఖదుఃఖములు ప్రతిమానవుఁడును తనజీవితమున ననుభవింపవలసినదే కదా. మనమెల్ల కాలము నీదుఃఖమునే యనుభవింపము. పరమకృపాళుఁడగు [illegible] పింపఁడే. యుదంతమెఱింగిన మనల నెట్లైనఁ గాపాడక యూరకుండునా?

జగ:—మనయదృష్టమిట్లుండ నెవరేమిచేయఁగలరు? ఈ గోల్కొండ నవాబెంత మోసము చేసినాఁడు! ఇతఁడు మనల నెట్టులనైన మోసగించి తనవలలో వేసికొనఁ బ్రయత్నించుచున్నాఁడు. అక్కటా! పరమపవిత్రాంధ్రదేశమునజన్మించి యీనీచున కేలచిక్కితిని. హా! ఆంధ్రసామ్రాజ్యలక్ష్మీ!

సీ. శౌర్యసంయుతులైన ♦ క్షత్రియవీరసం
ఘము లహర్నిశములు ♦ గాచుచుండ
శుభయశంకరులైన ♦ రెడ్డిశూరవరులు
స్థిరదర్పులగుచుఁ బో ♦ షించుచుండ
ఘనబాహుబలులైన ♦ కమ్మమహావీర
వరులు సంతతము కా ♦ పాడుచుండ
విక్రమోక్రములైన ♦ వెలమనాయకులు ని
శ్చింతనెల్లపుడు ర ♦ క్షించుచుండఁ

గీ. ప్రబలదోశ్శక్తియుక్తుండు ♦ రామరాజు
పాలనముఁ జేయుచుండ భ ♦ వత్సుతలకుఁ
గటకటా కీడుసలుపంగఁ ♦ గడఁగినార
లాంధ్రజననీ! పరులు నిర్భ ♦ యంబుతోడ.

(గోల్కొండ నవాబుప్రవేశము)

గోల్కొం:—క్యా! బోల్తెకీ జఘుక్ మోహినీ!

జగ:—(మాట్లాడకుండును).

గో-నవా:—నీకీ గప్ ఓప్ గా వుఁకొ వుంటావ్ కైకూ కొంచెంపల్కరాదూకీ

జగ:—నీతో నిచ్చట నెవ్వరు సంభాషింపఁ దలంపలేదు. అవతలికిఁబొమ్ము.

గో-నవా:—నీకీ నిఖా చెయ్యాలా అనుకుంటే యిల్లాగ్గా బయం గియ్యంకీ లేకుండా మాటల్ సెప్తావ్. మోమంకీవస్తాదీ ఖబడ్దార్.

జగ:—ఛీదురాత్మా!

తల్లికోట యుద్ధము.

సీ. పరమపావనమునై ♦ ప్రణుత పవిత్రమై
ప్రఖ్యాతినింగాంచి ♦ వరలు నెద్ది
గురుయశోజ్జ్వలమునై ♦ పరదుర్గమంబునై
గౌరవార్హంబునై ♦ క్రాలు నెద్ది
వరశూరయుతమునై ♦ బహువిస్తృతంబునై
వీరమాతలఁగని ♦ వెలయునెద్ది
మ్లేచ్ఛదుర్జయమునై ♦ స్వేచ్ఛాభిరామమై
ఘనసన్నుతంబునై ♦ తనరు నెద్ది

గీ. అట్టిశత్రు భీకర నిర్మ ♦ లాంధ్రభూమి
యందునను జన్మమొందిన ♦ యట్టిదాన
జూడుమీ యోరి యస్మదం ♦ తఃపురధైర్య
శౌర్య సాహస మహిమాతి ♦ శయములీవు.

గో-నవా:—మీ దేశంలో ఆడోళ్ళకీ హింతపౌరుషంకీ యెక్కడవుందీ నీకీపాటు పుట్టినావు క్యా!

జగ:—ఎట్లెట్లు?

సీ. తెలియదో సర్వపృ ♦ థ్వీ చక్రమేలిన
ప్రబలరుద్రమదేవి ♦ రౌద్రమహిమ?
ఆలింపవో నిర్జి ♦ తానేకరణరంగ
చటుల నాగాంబికా ♦ సాహసంబు
వినియుండలేదో? పా ♦ వనవీరమాత శ్రీ
మైలాంబికా ప్రసి ♦ ద్ధాహ్వయంబు
ఎఱుఁగవో యతిశయా ♦ హీననిర్వక్ర వి
క్రమ గణపాంబ ♦ పరాక్రమంబు

గీ. ఘనతరావక్ర విక్రమా ♦ ఖర్వశౌర్య
ధైర్యదోర్వీర్యచటుల దు ♦ ర్దాంతసాహ
సాంధ్రనారీమతల్లుల ♦ స్థైర్యపటిమ
నెఱిఁగి యసువులఁగాచికొ ♦ నెంచికొనుము.

గో-నవా:—వీన్కి భడా జూటావుంది. సుల్తాన్కి లచ్చం సెయ్యకుండా మాటలు శేస్తాది. దీన్కి ఎట్లాగైన మోహం జేసి వశంపర్సుకోవాల (ప్రకాశముగ) నాకీ నేసుకుంటే నీకీ మా బేగంగార్కి కంటే యక్వగా సూస్తాం.

జగ:—ఛీ! జాల్మా! నీకు నిక్కముగా మరణకాల మాసన్నమైనది. నీకెన్ని సారులు చెప్పినను సిగ్గులేదేల.

సీ. మానరక్షణముకై ప్రాణముల్ తృణముగా
ఎంతుమటంచు నూహించుకొనుము
ఆంధ్రనారీమణుల్ అన్యులకుం దక్కి
వశమౌదురనునాశ వదలుకొనుము
బలిమిమై జెనకినఁ బ్రాణాలతో నిన్నుఁ
బోనీయమని యెంచి బుద్ధిగనుము
ధనముకై యాసించి నినుఁ గూడుటకును జే
లను గానటంచుఁ దలంచుకొనుము

గీ. ధరణిపైఁ గొన్నినాళ్లుండఁ దలఁచితేని
ప్రాణములఁ బ్రోచికొనుటకై వలఁతువేని
నిహసుఖంబును బొందంగ నెంచితేని
ఎప్పటికి మమ్ముఁ జేపట్ట నెంచకోరి!

గో-నవా:—మాటల్కి జాస్తిగా రానిస్తుండావు. నోటికి జెబ్బుద్ధి శేప్పకో. హిక్క పర్వాగిర్వ దక్కనీయక. పాడ్నాన్కి కూడా మోహం వచ్చేలాగ శేసోక్బాక. నా మాట క్కి ఏమి శేస్తావ్ బేగిబోలో.

జగ:—ఛీ! తుచ్ఛా! యెక్కువగాఁ బ్రేలకుము.

సీ. నీవైభవముఁ జూచి నిన్నుఁ జేపట్టఁగఁ
బరువుమాలిన క్షుద్రవనితఁ గాను
నీధనంబునుగోరి నీమీఁదఁ బడుటకు
నతిలోభియగు వెలయాలిఁ గాను
నీవిక్రమముఁ జూచి నివ్వెరఁ జెంద నీ
వనికొనినట్టులబలఁ గాను
నీదాంభికముఁ జూచి నిన్ను మోహింపఁగ
నత్యల్పదేశస్థురాలఁ గాను

గీ. ఎవ్వతెగ నన్ను మదిని భావించినావో?
వీరరసపూరితాఖర్వ ధీరశత్రు
ఘోరకాంతార భస్మీకృతోరుపావ
కోపమాంధ్రనారీ మణినోరి పాపి.

స్వర్ణ:—సఖీ! వీనినోటికి బుద్ధివచ్చునటుల సమాధానమిచ్చితివి.

గో-నవా:—నీకీ హింతాపాగురువుందే బద్మాష్ నీకీనవాబుకీ చూడకుండా మాత్రలో దూకిస్తావ్ మరంకీ భయంకీలేదూ?

జగ:—నీవు నవాబువైన నాకేమి. పాదుషావైన నాకేమి, సర్వసర్వంసహాచక్రవర్తులు చక్రవర్తివైన మాకేమిభయము. అయినను నేను నీకేల భయపడవలయును.

సీ. దేశనాశము చేయఁ దివిరెడి ద్రోహులఁ
గఱకు శత్రులచే నణఁకవలయు
దుండగంబులొనర్చు దుష్టసంఘంబుల
శంకింపక యొకింత చంపవలయుఁ
బరభామలను బట్టు భవదీయతుల్యులఁ
గ్రూరంబుగాఁ దలల్ గోయవలయు
కుగుప వాక్కులఁ బ్రేలు పరమ కిరాతుల
జిహ్వాగ్రములఁ బట్టి చీల్పవలయు

గీ. ఇంచుకంతయు నెదను శంకింపకుండఁ
బాపమని సంశయింప కీప్పట్టునందుఁ
దులువ! నినుఁబట్టి ఖండింపవలయుఁ గాని
వెంగలీ! నీకు నే నేల వెఱువవలయు,

స్వర్ణ:—తులువా! నీకిదియే తగును.

గో-నవా:—ఇప్పుడు మీకీసఫయిసేస్తే మీకుదిక్కు మొక్కు యేవరుండాల్. ఇక ఆలశ్యము చెస్తే పానాల్ దక్కవు.

జగ:—ఆ! ఏమి నాకు దిక్కెవరును లేరుగా.

సీ. సద్యశోధామమై సౌఖ్యాభిరామమై
  తనరారు శ్రీయాంధ్ర జనని దిక్కు
నిరతనిశ్చలములై నిర్హేతుకంబునై
  భాసిల్లు మద్దేశభక్తి దిక్కు
జాజ్వల్యమానమై చటులమహోగ్రమై
  పరగుమామక శౌర్యవహ్ని దిక్కు
విబుధసన్నుతము నై విదితపావనమునై
  వఱలునస్మత్ప్రభావంబు దిక్కు

గీ. ప్రకటితంబగు నాదు సుపుత్రంబు దిక్కు
ప్రచురితాఖండ మత్ప్రతాపంబు దిక్కు
ప్రణుతమగు నస్మదీయవర్తనమె దిక్కు
సామజాభీలమగు కృపాణంబె దిక్కు.

ఇంతియే గాక,

మ. ప్రణుతాంధ్రావని జన్మమొందిన సతీరత్నంబు లత్యంతముగా
దృణతుల్యంబులుగాఁ ద్యజింతురసువుల్ నిర్భీతిమై మానర
క్షణకై సాహస విక్రమప్రకటితోత్సాహ ప్రపూర్ణాత్మలై
అణుమాత్రంబును జంకఁ బ్రాణములఁ బోనాడంగమానంబుకై

గో-నవా:—(తనలో) దీనికిబడా ధైర్యంవుంది. యింకా కొన్నాళ్లు సూస్తాం (ప్రజా) [illegible] నీకీ ఒకవెలరోజులు గడ్వుతుంది. అప్పుడు దా కాయిట్లుజవాబుసెస్తే నీపానాస్కి (వెళ్లును).

స్వర్ణ:—ఈదురాత్మగునకు బుద్ధివచ్చునట్లు చేసితి వే?

జగ:—ఇంకనునయము. ఇంతటఁ బ్రాణముతోఁ బోనిచ్చితిని. ఇంచుకసేపు శయనింతమా?

(శయనింతురు.)

(ఫకీరు వేషముతో శ్రీధర విజయసింహులు ప్రవేశము.)

శ్రీధరు:—విజయసింహా! చూచితివా! కాలానుగుణ్యముగ వేషములు మార్చుట చేగలుగు లాభములు.

సీ. విరటుపురంబున వివిధవేషములచే
  నలపాండుకొమరులు మెలఁగలేదొ
ఋతుపర్ణునొద్ద వికృతవేషధారియై
  శ్రీనలరాజు చరింపలేదొ
అసురాళి భంజింప నవతారములు పది
  తామరసాక్షుండు దాల్పలేదొ
విప్రవేషంబును బీయూషమును గొన
  నింద్రుండు మున్ను ధరింపలేదొ,

గీ. ఈఫకీరు వేషముల మన మిపుడు కార్య
సిద్ధికై గోలకొండకుఁ జేరలేదొ
కాలమానంబులును స్థితిగతులఁబట్టి
స్థానములఁబట్టి వేషముల్ దాల్పవలయు.

విజయ:—శ్రీధరమహాశయా! త్వరితముగ మనము సంకల్పించికొన్న కార్యముఁజేయఁగడగిన బాగుగ నుండును గదా?

శ్రీధరు:—ఇప్పుడు మనము గోల్కొండ బేగము వారివద్దనుండి సంపాదించిన యీ నవాబుగారి ముద్రికను నీ కారాగృహాధికారికిఁ జూపించి జగన్మోహినీ స్వర్ణకుమారులఁ దీసికొనిపోవలయును. నే నే ముద్రికను నాతనికిఁ జూపి వెంటఁగొనివత్తును. అంతవఱకు నిచ్చటనే యుండుము. (వెళ్లును).

విజయ:—హా! యెట్టి సర్వసంపదలతోఁ దులఁదూగు మత్ప్రియ యెట్టియిక్కట్టుల ననుభవించుచున్నది!

సీ. మహనీయవనసీమ విహరించు సుశ్యామ
  కటకురా నేలపైఁ దిరుగవలసె
మృదుతల్పములపైని నిదురించు భువవేణి
  వట్టి యొయ్యెద మీఁద వ్రాలవలసె
కలకంఠములసాటిగను పాడెడి వధూటి
  కృశియించి యెపుడు శోకింపవలసె
కలహంసికలతోడఁ గలసియాడెడు ప్రోడ

యెంటమ్మో జెయిసాలనుండవలసె
గీ. మృగమదము మేననలఁదెడి యిందువదన
అకట! కారాపరాగంబు నలఁదవలసె
అతిభయంకర కారాగృహంబు నందు
మన్మనోహారి బాధలొందఁగ వలసె.

(శ్రీధరుఁడు కారాగృహాధికారి ప్రవేశింతురు.)

కారా:—(తనలో) అరేహల్లా! మా నవాబ్కి హెంతపిచ్చినువ్రె అవల్ యీళ్లని ఖైదులో హెయ్యడంయెంద్కు వదలడం హెంద్కు. నాకీఅయితే యింతఅచ్చాగవున్న వాళ్ళని సావంతో పోనిస్తానా (ప్రకా). నీకీ యీ ఫర్మానా యెవరిచ్చారు ఫకీర్జీ.

శ్రీధర:—నవాబుగారు యిచ్చినారు.

కారా:—(కవాటముతెఱచి) అమ్మాయీ! మీపంట పండింది. మీకీనవాబుగారు ఛోడ్దేవుచేసినారు. యీ ఫకీర్లు మీకోసంవచ్చినారు.

(జగన్మోహిని స్వర్ణకుమారులు బయటికిరాఁగనే కవాటముబంధించి కారాగృహాధికారి వెళ్ళును.)

జగ:—(స్వర్ణతో) ఎవరీఫకీర్లు. మనపాలిటి భాగ్యదేవతల వలెనున్నారే?

స్వర్ణ:—మనపాలిటి భాగ్యదేవతలో మృత్యుదేవతలో!

జగ:—స్వర్ణకుమారీ! చక్కఁగ నాలోచింపుము, వీరలెవరై యుందురు.

స్వర్ణ:—బహుశః వీరలు శ్రీధర విజయసింహులు లగుదురా! కానిచో నవాబుచే మనలఁ గడతేర్పుటకుఁ బంపఁబడిన దుష్టులగుదురా యని సంశయించు చున్నాను.

జగ:—నిశ్చయముగ వీరెప్పటికిమనకుప కారముచేయుటకువచ్చినవారు కానేరరు. ఇది తప్పక యాకపటియగు నవాబుచేసిన కుట్రయని యెంచు చున్నాను. ఇప్పుడు మనము వీరితోఁ బోయెదమా?

స్వర్ణ:—ఇచ్చటనుండి యెట్లయినఁ దప్పించుకొని పోవుటయే శ్రేయస్కరము. ఒకవేళ వీరలు మనలఁ దునుమాడింపఁ దలంచిన ఖడ్గములు మనదగ్గఱనే యున్నవిగదా!

జగ-స్వర్ణ:—(ప్రకా) మహాత్ములారా! మీకు మిగులఁ గృతజ్ఞులము.

శ్రీధర:—ఇక్కడ మాటల్ గీటల్ మాట్లాడఁబోకండి. పోదాం వేగిరండి.

(వెళ్లుదురు.)

తృతీయాంకము—తృతీయరంగము.

(శ్రీధర విజయసింహులు జగన్మోహినీ స్వర్ణకుమారులును ప్రవేశము)

జగ:—యోగీంద్రా! బేగముగారియొద్దకు ఫకీరువేషములతోఁ బోయి మీ రేమి చేసితిరి?

శ్రీధ:—అమ్మా! నేనుగొప్పజోస్యుఁడననియు విజయసింహుఁడు నా శిష్యుఁడనియుఁ జెప్పితిని.

స్వర్ణ:—అటుపిమ్మట.

శ్రీధరు.—ఆమె తన్నుగుఱించి చెప్పుమని యడుగ నవాబామెకంటె నందమగు నొక యన్యదేశస్త్రీని వరించియున్నాఁడనియు నావరింపఁబడిన కాంత గోలకొండయువతి జెయిసాలలో నున్నదనియు నామెయే యాబేగముకంటె నవాబునకుఁ బ్రియురాలు కాఁగలదనియుఁ జెప్పితిని.

స్వర్ణ:—తరువాత తరువాత.

శ్రీధరు:—తరువాత బేగము తానిదివఱకే సౌందర్యవతియగు నొక రాజపుత్రికనుఁ బ్రేమించెనని యెఱిగియుంటిననియు గోలుకొండనుండి యామెను బంపివేయ నేదైన నుపాయము కలదాయని నన్నడిగె. అందులకు నేను నవాబుగారి ముద్రికఁగల యుత్తరువు మాకిచ్చినచో మేమామెను నచ్చటలేకుండఁ జేసెదమని వాగ్దానముఁజేసితిమి. అట్టివే నాఁటిరేయిమాకు నుత్తరువు నిచ్చెను. అంతటఁ జెయిసాలనుండి మిమ్ము విడిపింపఁ గలిగితిమి.

స్వర్ణ:—యోగీంద్రా! మరలనొకమారు జగన్మోహినీ విజయసింహుల నొక్కచోటఁ గన్నులపండువుగఁ జూడఁగల భాగ్య మమరఁ జేసిన మీ ప్రభావము స్తవనీయముఁ

జగ:—(తలవంచుకొనును).

శ్రీధ:—విజయసింహా! మీరు నొండొరులపైఁ గల యనురాగము నిదివఱకే విని యున్నాను. ఇప్పుడు మీరు గాంధర్వవిధిని వివాహము నిరభ్యంతరముగఁ జేసికొనవచ్చును.

విజయ:—(మాటాడకుండును).

స్వర్ణ:—ఉండుఁడు! ముందుమా చెలియిష్టమునుగనుఁగొనవలయును. చెలీ! నీకిష్టమేనా?

జగ:—(తలవంచుకొని కనుసంజ్ఞ చేయును)

శ్రీధ:—(తనలో) వీ రొండొరులపైఁ బ్రసరించుకొనఁ జేయు నిర్మల దృక్ప్రసారములచే వారియనోరథములు విస్పష్టము లగుచున్నవి. (ప్రకా) విజయసింహా! వాగ్దానము నెఱవేర్చుము.

విజయ:—(తనలో) ఆహా నేటికిఁగదా.

శా. ఏసంపూర్ణ శరచ్ఛశాంకముఖకై యే నవ్య హేమాంగికై
ఏ సంఫుల్లసితాంబుజేక్షణకునై యే చారువక్షోజకై
గాసిం జెందితినో వరించి పడయంగా నింత కాలంబు నేఁ
డా సారంగ జాక్షిం బొందఁగల నవ్యాజానురాగంబునన్.

(ప్రకాశముగ) ఇదిగో జావాద్గానము వినుఁడు.

ఉ. ఈమహిళాంగి పాణిని గ్రహించెద నీశ్వరుసాన కూఁడదు పూ
జ్యామల పాదసారసములాన మదీయ కృపాణ మాన తా
రామహి చంద్రులాన దినరాజ నభంబులయాన యింక నీ
భామిని సంతతంబు నెడఁబాయను నీప్సిత సత్ప్రవర్తినై.

ఇంక నో మహాశయా!

మ. అలఘు ప్రజ్వలమై వినిర్మలమునై యవ్యాజమై శుద్ధని
శ్చలమై మోదకమై యఖండమగు నస్మత్ప్రేమ కేతన్వి యీ
విలసత్పూర్ణ శర చ్ఛశాంకముఖ యీ బింబోష్ఠి యీ నిలకుం
తల మీసాక్షిగఁ బాత్రురా లితర కాంతల్ గారు ముమ్మాటికిన్.

స్వర్ణ:—జగన్మోహినీ! ఇప్పటికి నీయనుమానములన్నియు దీరెనా?

జగ:—ఇంక నీ పరిహాసోక్తులు చాలించి నోరుమూయుము.

స్వర్ణ:—ఇంక మాచెలి ప్రతిజ్ఞ చేయును.

శ్రీధరు:—అమ్మా జగన్మోహినీ! నీవుకూడ ప్రతిజ్ఞచేయుము.

జగ:...అట్లే (విజయసింహుని పాణిగ్రహించి)

చ. అనయము మిమ్ము నీశ్వరుని సాక్షిగ నేను వరించియుంటి నో
యనఘ! మదీయపాణిని దయామతితోడ గ్రహించి కావునన్
వినయ విధేయతల్ గలిగి విస్తృతభక్తిని గల్గి సంచరిం
తును నను నేలికొమ్ము కృపతోఁ గరుణాకర శత్రుభీకరా!

స్వర్ణ:...ఈ నూతన వధూవరుల కిరువురకు శుభమగుఁగాక. ఇదిగో మదనురాగ
చిహ్నములుగ మీకు నేనిచ్చెడి పుష్పమాలికలు. (ఇరువురి కంఠములయందు వేయును).

శ్రీధరు:—చేతులుజోడించి హే పరమకృపాళూ! జగదీశా!

ఉ. ఓ నిగమాంతవేద్య! మహితోజ్జ్వలపావన నిర్మలాత్మకా!
ఈ నవయౌవనోన్నతుల నీ మృదుగాత్రుల నీ పవిత్ర స
న్మానిత నూత్నదంపతుల నవ్యసుఖంబుల నెల్లఁ గూర్చి దే
వా! నిరతంబుఁ బ్రోవుమి యపార దయారస పూరితుండవై.

(తెరపడును.)

శ్రీ రస్తు.

శ్రీరామచంద్రాయ నమః.

తల్లికోట యుద్ధము.

చతుర్థాంకము—ప్రథమరంగము.

(బుద్ధిసాగరుఁడు ప్రవేశము).

ఆహా! కలకాల మొక్కతీరున నే జరుగ నేరదుగదా. హా! పావన సర్వైశ్వర్య ప్రాబల్య జాజ్వల్యమాన సద్యశోపేతాంధ్రమాతా!

సీ. శ్రీశాలివాహనుం డేలిన సమయాన
విలసిల్లితివి స్వచ్ఛ విపులకీర్తి
అలవిష్ణువర్ధనుం డలసిన కాలానఁ
గాంతిల్లితివి భూరి గౌరవమున
నన్నెచోడునిఁ గూడి యున్న వేళలయందుఁ
జెన్నొందితివి వైభవోన్నతులను
మనుమసిద్ధిప్రభుని జెనకిన తరుణాన
శోభిల్లితివి మహాప్రాభవమున

గీ. శ్రీగణపతిదేవునిఁ బొంది చెలఁగినపుడు
తేజరిల్లితివి విజితాన్య దేశ వగుచు
ఇఁక దురుష్కులఁ బొందంగ నిచ్చగింతె?
సద్యశోవల్లి యాంధ్ర దేశామతల్లి!

ఈ తుచ్ఛప్రాణములు మత్కంఠమునుండి యింకను వెరిగిపోక యున్నవే. ఆహా! పూర్ణ శరచ్చంద్రికా ప్రబలామల సంకాశాంధ్రదేశ యశోలతికల నీక్షించిన యీనా నేత్రములతో మాయాంధ్రసామ్రాజ్యానర్ఘ వైభవ ప్రాభవశోభలఁ గాంచిన యీనానయనములతో నుద్దేశాగణితాత్యుచ్ఛస్థితిఁ బరికించిన యీ నాకన్నులతో మ దాంధ్రమాతృ దుస్థితిని నా ప్రేమాస్పద దేశవినాశమును అస్మత్ప్రాణాధిక సామ్రాజ్యోన్మూలమును మా మహాత్యుత్తమరాష్ట్రవిధ్వంసమును జూడవలయుఁగాఁబోలు హా! రిక్తరామరాజక్షితీంద్రా!

మ. అకటా చేసితి చేతులార నిటు యుక్తాయుక్త విజ్ఞాన మిం
చుక లేకుండఁ బవిత్ర కీర్త్యలఘు రాజ్యోన్మూలనం బీవు భా
వికసర్వాంధ్రులు నీవశంబునను నుద్వేగాత్ములై ఖిన్నులై
యిఁకఁ గష్టంబులనెన్ని పొందఁగల రెం తేనిన్ను దూషించుచున్

తెలియక మోసపోవుచుంటివని యెన్నిమాఱులు చెప్పినఁ గొంచెమైన నామాటలు విశ్వసించితివా? భావి కాంధ్రులస్థితి యేమగునోయనియించుకైన యోచించితివా. ఆ దేశద్రోహి ఆవంశనాశకు ఆ పరమ దుష్టాగ్రేసరుఁడా చక్రధరుని పలుకు లంతరయ్యములా! నీ మహాపరిశీలనాజ్ఞాన మేమాయె. వినాశకాలే విపరీతబుద్ధిః అనునటుల నీవు బాగుపడఁదలఁచియున్నచో నిష్కల్మషములగు అవ్యాజభక్తియుక్తములగు నా మంత్రము తెలఁగినవు. ఆ ద్రోహి యదిల్షహా నీకెక్కడదాఁపరించెను. హా! ఆ విషధర సమానుని క్రూరహస్తములు పవిత్రాంధ్రరాష్ట్రము నంతయు బుగ్గిపాలు చేయుఁగాఁబోలు. ఓరీ! ఛండాలా. అదిల్షహా!

శా. నా కంఠంబునఁ బ్రాణమున్న యెడలన్ దంభాత్మకా ద్రోహకా
ఓ కాలాహిసమాన యోనుమతి మత్రోద్వృత్యుత్కారాహతిన్
నీ కాయంబును జీల్చి రక్తమును శోణిన్ జల్లి నీమాంసమున్
గాకుల్ గ్రద్దలు మ్రింగ వేయుదును మత్రౌర్యంబు పోనాడఁగన్.

ఏమీ రిక్తనై యేమేమో యనుచున్నాను. ఈ చెఱసాలలో నున్న నేనా—బేలనై సర్వస్వమును గోలుపోయిన నేనా—అనాథనై దరిఁగానక పలవించుచున్న నేనా—ఆంధ్రసామ్రాజ్య సర్వస్వము విదేశీయుల పాలగుచుండ నేమిచేయుటకు శక్తిలేక సాధ్యముగాక వీలులేక ధీరుఁడనై అసహాయ్యుఁడనై దిక్కులేక కారలో మూలఁగూర్చుండి దుఃఖించుచున్న నేనా—నేఁడో రేపో దివికేఁగ సిద్ధముగనున్న నేనా! ఈ చెరసాలనుండి తప్పించుకొని యాకూర్తిరని గునుమాడుట. ఆలోచించి. ఓ విజయసింహా! ఇఁక నీవే యీ యత్యున్నత సామ్రాజ్య రక్షణమునకు గతి. ఓ శ్రీధరమహాశయా! యీపవిత్రాంధ్రదేశమును రక్షింప నిఁక నీవే సాయపడవలెను. విజయసింహ శ్రీధర మహాశయులారా!

చ. కడపటిరింతికాలము నకారణమైన స్వదేశభక్తి నీ
చెడుగునిఁ గూడి యింక తమ స్నేహితుఁ డీతఁడు లేకపోయిన
విడువక యాంధ్రరాష్ట్రమును నిల్పెడి భారము మీఁదికావున
గడఁగి స్వదేశరక్షణముకై యసువుల్ విడఁజూడ నెంచుఁడీ.

(ఒకభటుఁడు ప్రవేశించును)

భటు:—అయ్యా! విజయసింహుఁ డీయుత్తరమును తమకిచ్చి వెంటనే మిమ్ము నా వెంటఁ గొనిరమ్మనెను. (ఉత్తరమునిచ్చును).

బుద్ధి:—(ఆశ్చర్యముతో నుత్తరమందుకొని) ఏమీ! విజయసింహుఁడా! యీ యుత్తరమంపినది.

భటు:—అవును.

బుద్ధి:—(ఉత్తరము విప్పిచదివి తనలో) ఏమీ ఇందు విజయసింహుఁడు కారాగృహాధికారితో మాట్లాడితిననియు నాకొఱకై యీభటుఁడు తెచ్చిన బండిమీఁద నన్నుఁ దుంగభద్రానదీప్రాంతముననున్న యటవికి రమ్మనియు నాకొఱకై తానచ్చట వేఁచియుందుననియు వ్రాసియున్నాఁడు. ఇదినిజమా. ఆద్రోహులు నన్నుఁగడతేర్చుటకై పన్నిన పన్నుగడయా! ఇట్లువిజయసింహుఁడు వ్రాయునా? ఈయుత్తరమందలివ్రాఁతవిజయసింహుని వ్రాఁతవలెనే యున్నది. నాచేవ్రాలు సృష్టించినతుచ్ఛులావిజయసింహునిచేవ్రాలు మాత్రము సృష్టింపనేరరా? ఇదితప్పక యాద్రోహులు చేసిన కృత్రిమము. ఏమైన నిప్పుఁడు వీనినివెంబడించుటయుక్తమా? అయుక్తమా! (ఆలోచించి) కానిమ్ము. ఏమైననువీనినివెంబడింతును. ఇచ్చటనుండిననెట్లో మరణదండనతప్పదుకదా. ఆభగవానుఁడు నాయందున్నచో నన్ను నిజముగ శ్రీధరవిజయసింహులువచ్చి రక్షింతురేమో! ఒకవేళ వారురాకపోయినను నామేనఁ బ్రాణములాడువఱకు ఆకులద్రోహుల ఆదేశద్రోహుల ఆతుచ్ఛులకొందఱనైనఁజంపకవదలుదునా? (ప్రకాశము) బండి యిచ్చటనే సిద్ధముగనున్నదా?

భటు:—ఇచ్చటనేయున్నది. ఇదిగో చెఱసాలతలుపులుతెఱచుటకుఁ దాళపుఁజెవి. (కారాగృహ కవాటముతెఱచి) ఇఁక రండుపోదము.

బుద్ధి:—(తనలో) ఏమైనఁ గానిమ్ము.

ఉ. ఆపరమాత్ము నిర్మల దయాపరతన్మనియుంటినేని యా
హా! పరిమార్చి శత్రువులనందఱ శ్రీకలితాంధ్రరాష్ట్రని

ర్వాపణి కారులం దునిమి రక్షణసేయఁ గడంగువాఁడ నే
యాపద లేకయే యఖిలాంధ్రులఁ బ్రోవఁదలంతు దక్షతన్.

(ప్రకాశముగ) ఇదిగో వచ్చుచున్నాఁడ రమ్ము.

(నిష్క్రమింతురు).

చతుర్థాంకము—ద్వితీయరంగము.

అరణ్యము.

(శ్రీధర విజయసింహులు ప్రవేశించుచున్నారు.)

విజయ:—శ్రీధరయోగీంద్రా! యీప్రదేశ మెంత భయంకరముగనున్నది.

సీ. తుంగభద్రానదీతరంగదభంగ త
రంగ తుంగార్భటారావములును
క్ష్వేళ మహాభీలకీలి కీలోద్రిక్త
కాకోదరోరు ఫూత్కారములును
ఘనతుండ చండ భీకర గండభేరుండ
తతభయోద్దండ విధ్వానములును
ఆగ్రహ పూరితవ్యాఘ్రోగ్ర కర్ణని
గ్రహభూరిగర్జనారావములును

గీ. గురుమహీరుహ చ్ఛాయా ద్విగుణిత చటుల
తిమిర సంఛన్న ఘోర ప్రదేశములును
ఖర్వహీనాతి భయదాయకంబు లగుచు
హృదయపుటముల నెల్ల భేదించుఁగాదె.

ఇంతియేగాక.

సీ. రక్తాస్ర వలల సంసిక్తభయంకర
ఘనపర్వతస్థితగహ్వరములు
ఘన పర్వతస్థితగహ్వార నివసిత
కంఠీరవాత్యుగ్రగర్జనములు

కంఠీరవాత్యుగ్ర గర్జన కంపిత
గజషండ చండ ఘీంకారములు
గజషండ చండ ఘీంకార పలాయిత
భయకర భీషణ వ్యాఘ్రములును.

గీ. వ్యాఘ్రములఁ గాంచి పరువిడు హరిణములును
హరిణముల వెంటఁ జెంగునఁ బన్వలిడుచుఁ
జెవులు నిక్కించి చూచుచుఁ జెదరి చూచు
శశములును నెల్లమెడల గోచరములగును.

ఇట్టి భయంకరమగు వరణ్యమున నొంటియే కాంబోలు ఆ దుర్మార్గులు నాప్రహావీరుడైన శ్రీ సర్వశోధాముఁడగు బుద్ధిసాగరుని నిచ్చట వధింప నెంచినారలు.

శ్రీధరు:—ఆదుష్టశ్రియము చేయు ఘోరకృత్యములకు మేరలేకయున్నది. వారు మనదేశము నెంతేని భింపఁజేయుచున్నారు. ఎందఱు నిరపాయకరుల వధించియున్నారు. ఎందఱు దేశభక్తుల నిర్మూలనముచేయఁ బ్రయత్నము చేయుచున్నారు. ఇఁకజరుగనున్న మహోత్పాతముల మన మెఱింగియున్నంతవఱకు నాఁపియే తీరవలయు. లేనిచో మన యసువుల సామ్రాజ్య రణమునకై విడవాడవలయు (అటు చూచి, అదిగోనొక బండి యిటు వైపునకే వచ్చుచున్నది. అందు బుద్ధిసాగరుని వధించుటకై యాదుష్టులచేఁ బ్రేరేపింపఁబడి వవారు తెచ్చుచున్నట్లున్నారు. ఇంతలో మన మీ ప్రాంతమునన్న తమాలవృక్షముల ప్రాంత దాఁగియుండి మనవిధికృత్యము నెఱవేర్తము రమ్ము (దాఁగియుందురు).

(సింగన్న సివన్న యను తలవరులు ప్రవేశింతురు).

సివన్న:--అరే సింగన్నా! మనరామన్న వంట్రి బండితోలుకొచ్చేది.

సింగ:—ఓరి సీతన్నగోయ్యా! ఆబుద్ధిసాగరుడ్ని ఒకదెబ్బలో సంపితిమా ఒకరెండు సంవచ్చరాలికి చారాయికి డబ్బుకేమ్బ్లుకు లేకుండా వస్తాదిగాదంట్రా.

శివ:--అవునైతే మన ఇత్తుల్కి బాగా పదును పెట్టుకొందాం. ప్రక్కనున్న బండపై పదును పెట్టుదురు.

(రామన్న బుద్ధిసాగరునితో ప్రవేశము)

సింగ:—రామన్నా! తీసుకొచ్చావంట్రా యీ అయ్యోర్ని?

రామ:—నాపని నేజేసినాను. మీపని మీరు సెయ్యండి.

బుద్ధి:—(తనలో) ఓహో నే నేమియూహించితినో తుదకట్లేయాయెనే. నేటితో నాకు పుడమిఋణము తీరిపోవునుగాఁబోలు. నాకీ నిర్మలాంధ్రభూమితో ఋణముతీరిపోవునా! హా! పుణ్యతమాంధ్రమాతా!

సీ. పటుబాహుదర్పుఁడై ప్రబలిన శాతవా
హనుని జన్మావనివైతివీవు
పరరాష్ట్రములఁ గెల్చి పరఁగు సముద్రగు
ప్తుని రాజ్యలక్ష్మివై తనరితీవు
ద్రవిడాది దేశ విధ్వంసకారకునివి
క్రమచోడదేవునిం గాంచితీవు
ప్రణుత దోశ్శక్తుఁడై వఱలు సోమేశ్వర
ప్రభునిచేఁ బోషింపఁబడితివీవు,

గీ. స్వచ్ఛసంపూర్ణ చంద్రికా సదృశలలిత
విలసితఖ్యాతిఁ బూతవై వెలసితీవు
నీకు సత్కారములసల్ప నేరనట్టి
యిట్టి ననుబోంట్ల ఖలుఁడు నీకేల మాత.

హా! సంస్తవనీయ మహనీయాంధ్రదేశ మతల్లీ.

సీ. అలఖడ్గ తిక్కన్న అరులకొన్నెత్తుటఁ
దానమాడిన బలితంపుఁజోటు
చెలరేఁగి రణకేళి శ్రీబాలనాయకుల్
డసువుల విడనాడినట్టిచోటు
తన ఖడ్గమునకుఁ బ్రతాపరుద్రేశుండు
యవనుల బలియిచ్చినట్టిచోటు
తొలియుగంధరుఁడు శత్రుల రుధిర ప్రవా
హంబును వెదజల్లినట్టిచోటు

గీ. అట్టి పరమపావనమైన యట్టిచోటు
ఘోరులౌ ద్రోహకులఁ గాంగ ద్రొక్కనెంచఁ
గాంచి హర్షించి యబలనై కట్టకడకు
నమరపురికేఁగుచుంటి నో యాంధ్రమాత.

రామన్న:—అరే! యింకా ఆలస్యం సేస్తావెందుకురా?

సింగ:--అయ్యోరు! దేవుణ్ణి తల్సుకోవయ్యా!

శివన్న:—అయ్యోరు! ఆ తురకాయన మిమ్మల్ని సంపుతన్నాడు సిద్దంగా యుండండి.

బుద్ధి:—అక్కటా! శ్రీ ఆంధ్రరాష్ట్రమా! నిన్నుఁ గాపాడుభారము నాకిఁకఁ దప్పిపోవుచున్నదా! హా! రామరాజేంద్రా! నీకు రానున్న యధోగతి నెవరు తప్పింతురు. ఓరీ. దుర్మార్గా చక్రధరా! దేశద్రోహీ! మన పూర్వుల స్వచ్ఛ విపులకీర్తి నంతయు బూదిపాలుచేసి అన్యదేశీయులఁ జేరితివా? ఓరీ దుర్మార్గా! అదిల్ శహా! ఇఁక నీకుతంత్రములను నిరభ్యంతరముగ సాగించుకొమ్ము. హా శ్రీధర మహాశయా! నీ ఆంధ్రసోదరులను ఆంధ్రసామ్రాజ్యమును రిపులబారిపడకుండ రక్షింపుము. ఓ అవక్రవిక్రమోద్భాసీ విజయసింహా! నిశ్చలదేశభక్తివివశుండవై మాతృదేశ సంరక్షణాబద్ధ దీక్షాపరుండవై, అనఘ దేశోపకార పరాయణుండవై దేశద్రోహ నిర్మూలనావేశుండవై దుష్టారాతి సంఘధ్వంసీకృతోత్సాహివై శోభిల్లుము.

శా. స్థైర్యోద్యద్ధృతి నాంధ్రమాతకొఱకై సర్వస్వముం బీడి దో
ర్వీర్యప్రక్రియ యుష్మదీయ నిశితాభీలోగ్ర ఖడ్గంబునన్
శౌర్యస్ఫూర్తిని శత్రులం దునిమి దేశద్రోహులం గూల్పుమీ
ఆర్యస్థాపిత సద్యశోలతిక సంత్యాసక్తిం బోషింపుమా!

శింగ:—అరే చూస్తూ యూరుకుంటావేందిరా?

(శివన్న కత్తినెత్తి నఱుకఁబోవును. విజయసింహ శ్రీధరులు ప్రవేశించి తలవరుల నఱికి బుద్ధసాగరుని వద్దకు రాఁగా శ్రీధరునకు బుద్ధిసాగరుఁడు నమస్కరించును).

శ్రీధరు:—దేశభక్తాగ్రేసరా! బుద్ధిసాగరా! శుభమస్తు శుభమస్తు.

విజయ:—(బుద్ధిసాగరునికి నమస్కారము చేయుచు)

చ. అతిశయమైన నిర్మలమునై తనరారెడి యాంధ్రమాతకై
యతులిత భక్తి సర్వమును త్యాగము చేసి ప్రశస్త సిద్ధజీ
వితమున గ్రాలు మీ పరమభృత్యుఁడు యుష్మదనుజ్ఞవర్తియై
శ్రితజనపాల! యీ విజయసింహుఁడు మ్రొక్కుచునున్నవాఁ డొగిన్

(బుద్ధిసాగరుఁడు కౌఁగిలించుకొనును).

బుద్ధి:—కళ్యాణమస్తు. కళ్యాణమస్తు. నీ యపారానురాగము స్తవనీయము.

శ్రీధరు:—ప్రఖ్యాతదేశోపకారీ! ప్రబలాంధ్రసామ్రాజ్యసంరక్షకా! బుద్ధిసాగరా!

మ. అనయంబీ వచనప్రపూర్ణమగు భక్త్యావేశయుక్తుండవై
నన సామ్రాజ్య మపారదర్పమున సన్మానించి కాపాడ నీ
కు నపూర్వ ప్రబలాయురున్నతుల నాగోవిందుఁ డీయంగఁ జే
తు నసంఖ్యాకములైనవందనముల త్యుత్సాహముం బొందుచున్

అమాత్యావరా! మన మిచ్చట నుండఁదగదు. నా యాశ్రమమునకుఁ బోవుదము.

(అందరు నిష్క్రమింతురు.)

చతుర్థాంకము—తృతీయరంగము.

రామరాజు దర్బారు.

(రామరాజు విజయసింహుఁడు చక్రధరుఁడు తిరుమలరాయుఁడు వెంకటాద్రి దేవరకోట నారాయణరెడ్డి పాపినేని కృష్ణచౌదరి తాకిచర్ల రాఘవరావు, నాసీనులయి యుందురు.)

రాఘ:—చక్రధరా! విజాపురమునకేఁగి తిరిగి యప్పుడె వత్తునని చెప్పిన యదిల్ శహా యింకను రానికతం బేమి?

ఉ. ఆతఁడు లేని యున్న నొకయామము వత్సరమౌచుఁ దోచుఁ జే
యూఁత యతండు నాకఖిలయోజనలందు నతండుపూర్ణని
ష్ఠాత వివేకి నీతిమతి సర్వరహస్య విచారభేది నే
నాతనిఁ జూడకుండఁగలనా క్షణమేని? యమాత్యశేఖరా!

చక్ర:—భూపాలోత్తమా! అతండు సన్మిత్రుఁడు. మహమ్మదీయులలో నిట్టిసత్పురుషుఁ డుండఁబోఁడు.

విజయ:—నరపాలా! అక్రూరుని, మూర్ఖుని విశ్వాసఘాతకుని సన్మార్గపరుఁడని మీ రింకను దలంచుచున్నారా! అతఁ డింతవఱకును రానికారణ మేమో యోచించితిరా?

ఉ. ఇచ్చటి సర్వవార్తలెఱిఁగించి తురుష్కమహీశ పాళికిన్
మచ్చరమూర్తులో గొలిపి మాయలచే మనసర్వరాష్ట్రముల్
జిచ్చువిధానఁ గాల్చుటకుఁ జిత్తమునందుఁ దలంచి దండుతో
వచ్చును రేపొ మాపొ సకలపాలక యింతవిచారమేటికిన్.

రామ:—విజయసింహా! నీవుబుద్ధిసాగరునివలె వాత్సల్యతిరేకోక్తుల నాడినఁ గీడగునుసుమా! ఇన్నినాళ్ళ నుండియు నీవాతని నెఱింగియు నిట్లుపలుకుట శోచనీయము.

తిమ:—అతఁడు సదాచారుఁడని నాయభిప్రాయము.

(ప్రవేశము రాయబారి.)

రాయ:—మహారాజ్! మాఅదిల్‌శహ సుల్తానువారు యీ ఖత్ కీ పంపించారు

రామ:—చక్రధరా! ఆయుత్తర మందుకొని చదువుము.

చక్ర.—(లేఖవిప్పి చదువును).

స్వస్తి శ్రీరామరాజసార్వభౌమ సాన్నిధ్యమునకు అహమ్మద్‌నగర విజాపుర బేదర్ బీరార్ గోల్కొండ నవాబులు వ్రాసికొన్న విజ్ఞాపనము.

విజయ:—నృపాలాగ్రణీ! ఇంతకుముందు నేఁ జెప్పిన మాటలఁ ద్రోసిపుచ్చితిరిగదా మీపుత్రుండగు అదిల్‌శహా మీగర్భశత్రుఁ గలసి సందేశ మంపుచున్నాఁడేల.

రామ:—మనకు నేదో దీనమగు విజ్ఞాపనము ననుకూలముగ వ్రాయును గాని ప్రతికూలవిషయంబులు వ్రాయ సాహసించునా! చక్రధరా! చదువుము.

చక్ర:—(చదువును) మహారాజా! పూర్వము నీవు మమ్మందఱ మోసగించి మాలో మాకు భేదములు పెట్టి కపటస్నేహము చేసి మారాజ్యంబులనన్నింటిని జాలవఱకు నాక్రమించుకొని యున్నావు.

రామ:—చక్రధరా! ఆయుత్తరమందలి వ్రాఁత వారిలో నెవరివ్రాఁతను బోలి యున్నది.

చక్ర:—ఇది నిక్కముగ నదిల్‌శహా వ్రాఁత వలెనే యున్నది.

రామ:—ఓరీ! పరమఛండాలా!

మ. అరరే యెంతటి ద్రోహివీవు సుతతుల్యప్రేమఁ జూపించి నా
పరమప్రీతిని బొంది యంత్యమున విశ్వాసంబు పోనాడి నా

యరిసంఘమ్ములఁ జేరి మామక రహస్యంబు ల్వెలారించి దు
ర్భర కష్టంబుల పాలుసేయఁదలఁతే పాపీ! కృతఘ్నుండవై

విజయ:—ఇప్పుడు తమరాగ్రహించు టేల? ఇంకను ముందు వ్రాయు సంశయములను నాలకించి మీపుత్రుని పరిజ్ఞానమున కానందింపుఁడు. నేనును బుద్ధిసాగరుఁడును ననేకవిధంబుల నాపరమ దుష్టునిఁ జేర్పవలదని చెప్పినను వినరైతిరి. వానికృత్రిమబుద్ధి యిప్పుడైనను మీరు గ్రహింపఁ గల్గితిరా!

రామ:—విజయసింహా! ఇంకను నీతుచ్ఛఁ డేమి వ్రాయునో విందము.

చక్ర:—(చదువును) నీవు మున్ను మావద్ద నుండి తీసికొన్న రాజ్యములు మాకొసంగిన సరే. లేనిచో మేమందఱ మేకీభవించి నీరాష్ట్రము మీఁదికి నరుదేర సన్నద్ధులమై యున్నారము,

రామ:—ఏమీ. పిటికిపందవలె జంకి మీ రాజ్యములు మీకు నివ్వవలయునా గా! పరిపంధిరాజమత్తేభకంఠీరవుండగు నీరామరాజు సామర్థ్యము తెలియదు కాఁబోలు.

మ. భువనవ్రాతము లేకమైనఁ బ్రళయాంభోరాశి ఘూర్ణిల్లినన్
శివుఁడుగ్రుండై సరవీందు తారకలు క్షోణిన్ వ్రాలినం గాని యీ
యనవీశోరు మృగేంద్రుఁడీ ప్రళయకాలాభీలమార్తాండుఁ డీ
స్తనవీయోర్జిత రామరాజు రిపుసంతానంబుఁ జెండాడఁ డే-

విజయ:—రామరాజసార్వభౌమా! చూచితిరా! తుదకా దురాత్ముఁడు చేసిన మోసము. ఆహా సకల మెఱింగియు మీరిట్లేల చేసితిరి.

సీ. కల్పాంత కాభీల కాలాహిసము శత్రు
శ్రీయాంధ్ర మండలిఁ జేర్పనేల
చేర్చిన నేకీడు చేకూఱె? నాతుచ్ఛ
మిక్కుటంబుగను ప్రేమింపనేల?
ప్రేమించినంత నే యేమొనరించె నా
చెనటివాక్కులు విశ్వసింపనేల?
విశ్వసించిన నేమి విగళితాదరుఁడవై
శ్రీమంత్రివర్యు శిక్షింపనేల?

గీ. కటకటా! ముష్కరతురుష్కకుటిల చటుల
తంత్రమంత్ర బోధితపరతంత్ర! వాని
జిత్తులెఱింగిన పిదప యోజింపనేల?
వానిమూలంబునను ముప్పువచ్చుటేల?

వేంక:—విజయసింహా! జరిగినదానికి వగచినఁ బ్రయోజనమేమి.

చక్ర:—(చదువును) నీవు మహమ్మదీయుల విడిచి మోసగించినందులకు శాస్తిగ మాలో బిజాపుర నవాబగు ఆదిల్ శహాయును గోల్కొండ నవాబుగారిమంత్రియగు తార్ఖానాఘుఁడును నిన్నెదుఱుటకు అన్ని విధములఁ గనుపాటొనరించియున్నారని యెఱుంగఁ గలయును.

ఇట్లు,

ఆదిల్ శహా, గోల్కొండనవాబు, బేదర్ నవాబు,
బీరార్ నవాబు, అహమ్మద్ నగర్ నవాబు.

రామ:—ఏమీ! వానికంత కావరము, మోసపుచ్చితినని వ్రాసి తనవాచాలత్వము జాటుచున్నాఁడా. ఓరీదురాత్మా ఆదిల్ శహా! నీగతియేమికానున్నదో యించుక విదారించుము. ఓరీ మీనవాబును యుద్ధమున కాయత్తపడి రమ్మనుము పొమ్ము పొమ్ము.

రాయభా:—సలాం మహారాజ్కి సలాం (వెళ్లును).

రామ:—విజయసింహా! నీయుద్దేశమేమి?

విజయ:—యుద్ధమే కర్తవ్యము.

(సేవకుఁడు ఆతురతతోఁ బ్రవేశించును.)

చక్ర:—ఓరీ! యేలయింత యాతురత! త్వరగా సర్వమెఱింగింపుము.

సేవ:—అయ్యా! కృష్ణానదికి నుత్తరదిశనున్న తల్లికోటకడ మహమ్మదీయ సైన్యములు విడిసియున్నవి. నిన్నటిరేయినుండి యింకను బ్రవాహములవలె వారిసైన్యము నలుదిక్కులనుండివచ్చి క్రమ్ముకొనుచున్నది. మనవారికుల కొందఱి నిర్బంధించి వధించినారు. నేనీవార్త దేవరవారి కెఱింగించుటను బ్రతికితిని గాంబోలు బాబూ!

రామ:—ఔరా! యెంతదౌష్ట్యము చేసినారు. ఓసభ్యులారా! యోధవరులారా! అమాత్యవరులారా! వింటిరా యీదుర్వృత్తాంతము.

సీ. ఇదిగదా తరుణంబు బహిఁ నాంధ్ర మాతకై
మోదంబునను బ్రాణములు త్యజింప

ఇదిగదా సమయంబు స్వేచ్ఛాసుఖంబుకై
క్షితిరక్తధార వర్షింపఁజేయ
ఇదిగదా కాలంబు హిందూమతంబుకై
శత్రురక్తమున శస్త్రములుగడుగ
ఇదిగదా యగను సౌవానుల మానంబుకై
తూర్ణఖడ్గమ్ముల దూసిపోర

గీ. ఇదిగదా వైరిరిపుల జయించి మించి
ఆంధ్రవీరుల నిర్మలఖ్యాతి నిలుప
వాఁడివాలుల వైవేగఁ బదను బెట్టి
కదనభూమికి నిటనుండి కదలి రండు.

ఆంధ్రవీరులారా!

సీ. ఏమరకుండుఁడి సుఁడీ భీమసేనుని మహా
బలధైర్యవిక్రమప్రాభవములు
మఱువకుండుఁడి సుఁడీ మహితగాంగేయుని
కార్ముక విస్ఫార కౌశలంబు
ఎంచుచుండుఁడి సుఁడీ కృష్ణరాయోజ్జ్వల
ప్రణుత దోస్సార పరాక్రమంబు
తలఁచుచుండుఁడు సుఁడీ పలనాటివీరుల
శౌర్యప్రతాపాగ్ని సాహసములు.

గీ. ధ్యానమొనరింపుఁడీ యర్జునాదియోధ
వరులవితతప్రభావంత బాహుబలము
నిలచి కీర్తింపుఁడాత్మల నిశ్చలమునఁ
బరశురాముని శితబాణపాటవంబు.

చ. ప్రకాశరుఁడాంధ్రదేశమునం బాహువునందున ఖడ్గమూని య
ప్రతిహతశక్తి దేశమును రక్షణసేయఁగ నెత్తురేర్లలో
సతతము నీది యెమ్ముకలసంగడులూఁతలు గాఁగఁగొంచుఁజీ
వితమును ధారవోసి మనవీరుల కీర్తిని నిల్పఁగావలెఁ!

సీ. కార్తవీర్యార్జును కాలంబు నుండియు
　వెలిఁగెడి క్షత్రియ వీరులార
వెల్లగొడ్గులఁ దాల్చి వెలిగోటి వారన
　వతిఁ గన్న వెలమ సేనానులార
కాకతీయుల నంగ ఘనకీర్తి నార్జించి
　స్తుతి కెక్కు శ్రీకమ్మ శూరులార
తొలి మాతృభూమికై దోర్దర్పమునఁ బోరి
　యసువు లిచ్చిన రెడ్డి యోధులార
గీ. మీ విసితఖడ్గ పాళికి మెఱుఁగుఁ బెట్టి
అంపవొనలమై ధరియించి యరుగుఁ డెందు
రిపుల మార్కొని పోరి నిర్జింప లెండు
చండ తేజః ప్రసిద్ధులై రండు రండు

అర.— రాజా! మీ యాజ్ఞానువర్తులమై యున్నారము.

చక్ర:— భూపాలాగ్రణీ!

చ. రణమున శత్రుసైన్యములఁ బ్రాభవ మొప్పఁగఁ దాఁకి పోరి యిం
ధనమును బోలెఁ గాల్చి యతిధైర్యముతోఁ గడులావుమాపుచున్
మన కులనామమిప్డు క్షితిమండలి నిల్పెద నాదు జీవితంబు
ను విడనాడువాఁడ మన పుణ్యవసుంధరఁ బ్రోవ నుద్ధతిన్

తావి నేని:— మాకు సాధ్యమయినంతవఱకు శత్రుల నిర్మూలింప నెల్లరము సిద్ధులమై యున్నారము.

[illegible]:— ఆంధ్రసామ్రాజ్య చక్రవర్తీ! నిమేషమాత్రమున నా మంపక్కురు సీటుడాగింపమా.

విజయ:— శ్రీయాంధ్రసామ్రాజ్య ధురంధరా! నిఖిల పృథ్వీమండల వశంకరా! భయంకరా!

మ. పృథగంగంబుల శత్రుసంఘముల తృష్ణాప్రపీడ్యాగ్ర[illegible]
[illegible] ద్వేజ గజ[illegible]ర్జిత దళత్కంఠీరవం బుద్ధతిన్

మదవంతావళ మస్తకంబుల పయిన్ లంఘించి జృంభించి
ప్రదసంరంభమునన్ వధించు క్రియతోఁ గర్జించి చెండాడెదన్

రామ:— యోధవరేణ్యులారా! మీ సామర్థ్యములకుఁ గడుంగడు సంతసించితిని (విజయసింహుని దగ్గఱకు వచ్చి) విజయ సింహా!

మ. అరివిచ్ఛేదన! ఆంధ్రభూపులకు పేరావేశముం గొల్పెదు
స్త్వ పూజ్యాంధ్ర వసుంధరన్ మనుటకై సైన్యాధిపత్యంబు దా
ల్చు రిపువ్రాతము కంపమొందునటులన్ సమ్మానంబుతో నీవు శ్రీ
కరమౌ నీమహోదామకంబును భవత్కంఠంబునన్ దాల్పుమీ.

(నుఱులదండ మెడలో వేయును).

విజయ:— నాకన్న నన్నిటను గల మిన్నయగు విజయనగర సామ్రాజ్య రక్షణా దీక్షితుండగు చక్రధరున కీపదవి నిచ్చిన సర్వోత్తమముగ నుండును గదా.

చక్ర:— యోధాగ్రేసరా!

ఉ. భారతవీరవర్య ప్రతిభాతిశయుండవు యాంధ్రమండలో
ద్ధారక దీక్షితుండవు ప్రతాపపరాక్రమ శోభితుండ వీ
వీ రణపాలనన్ నెఱపి హేయుల శత్రులఁ జెండి నాకు నీ
భారము మాన్పవే డెదఁ గృపామతి నీపదవిన్ గ్రహింపుమా.

(అందఱు అంగీకారము సూచింతురు).

విజయ:— విజయనగరసామ్రాజ్య చక్రవర్తీ! ఆమాత్య గ్రామణీ! ఆంధ్ర[illegible] గ్రేసరులారా! ప్రస్తుతము నేనుఁ బడసిన పదవికి నేనర్హుండఁ గాకపోయినను [illegible] ప్రాయముల ద్రోసిపుచ్చఁజాలక యియ్యకొంటి. ప్రచండాంధ్ర వీరవర్యులారా! మహోత్కృష్ట భాగత శూరాగ్రేసరులారా! ఆంధ్ర దేశోద్ధారకులారా!

మ. ఇదియే మీ కగు రాజభక్తిని నిరూపింపంగ కాలంబు; ని
య్యదియే మీ యసువుల్ స్వదేశమునకై యర్పింపఁగా వేళ యీ
య్యదియే మీకుల కాంతలన్ మనియ కాంక్షింపఁగా[illegible]
యుధముల్ దాల్చిన యోధులందఱును యుద్ధోత్సాహమున్ బెంపు[illegible]

సీ. మున్నలగ్జాండరు పోటడఁగించిన
పురుషోత్తముని భూరి భుజబలంబు
గ్రీసుదేశీయుల కీటడంచిన యల
చంద్రగుప్తుని మహా శౌర్యగరిమ
ఘోరీమహమ్మదు గారించినట్టి యా
పృథ్వీరాజేంద్రుని పృథులశక్తి
మొగలాయి ప్రభునితోఁ దెగి పోరు సల్పిన
సంగరాణా ఘన సాహసంబు
గీ. పోర్చుగీస్ వారి నెల్లఁ బోకార్చినట్టి
కృష్ణరాయల కీర్తిచంద్రికను మీఁరు
నిశ్చలంబున నెదలలో నిలిపి పోరి
యరులఁ దెగటార్చి బిట్టుకీర్తి నరుగుడెందు.

తిరుమలరాయఁడు ముప్పదివేల కాల్బలమును నలువదియైదు వేల యాశ్వికులను దీసికొనిపోయి నాయకత్వము చేయుచుండవలయును. వేంకటాద్రియు నిరువదియైదువేల కాల్బలమును ముప్పదిరెండు వేల గుఱ్ఱపుదళమును దీసికొనిపోయి యుద్ధరంగంబున మధ్యభాగమున శత్రులనిరోధింపవలయును. చక్రధరుఁడు రామరాజు నొద్దనే యుండవలయును. తాకిచెర్ల రాఘవరావు నలువదియారువేల కాల్బలమునకును డెబ్బదివేల యాశ్వికులకు నధిపతియై దక్షిణదిశ రిపుల నరికట్టవలయును. పాపినేని కృష్ణరాయఁడు ముప్పదియైదు వేల యాశ్వికులను దొంబదివేల కాల్బలమును దీసికొని పశ్చిమభాగమున శత్రువుల నెదుర్కొనవలయును. దేవరకోట, నారాయణరెడ్డి యిరువదివేల కాల్బలమును నేఁబదివేల గుఱ్ఱపుదళమును గొని తూర్పుననున్న యరుల నడ్డగింపవలయును. మిగిలిన సైన్యమును నేనును భూపాలుఁడును జెరిసగముఁ దీసికొని యవసరమైన చోటులకువచ్చి సాయముచేసెదము. ఇంకనో యాంధ్రయోధులారా!

సీ. దుందుభి పటహాదుల తూర్య కాహళముల
నెల్లవేళలను వాయింపవలయు
ఘోరశతఘ్నుల గుబెలించి క్రొత్త తు
పాకులఁ గొల్లగా వాడవలయు
శరశస్త్రి ఖడ్గముల్ ఝళిపించి జృంభించి

సింహనాదంబులఁ జేయవలయు
పగతురు పాఱిపో వలనుగా నట్లు న
ల్గడల నెట్టన నరి కట్టవలయు.
గీ. పగఱు క్రొవ్వెత్తు ఫిరంగులోఁ బడి ప్రయాస
మింతయే నెంచకుండంగ నీఁద వలయు
నిలచి నిశ్చలమునఁ బ్రాణములఁ ద్యజించి
యరుల మార్కొని పూన్కిఁ బోరాడవలయు.

రామ:—ఇంక మనమెల్లరము యుద్ధసన్నద్ధుల మవుదము రండు.

(అందరు నిష్క్రమింతురు.)

చతుర్థాంకము—తృతీయరంగము.

తల్లికోట యుద్ధభూమి.

(నవాబుల పటకుటీరమున ఆదిల్ శహా గోల్కొండనవాబు అహమ్మద్ నగర్ నవాబు బేదర్ నవాబు బీరార్ నవాబు నుచితాసనములపై నధిష్ఠించియుందురు.)

ఆదిల్:—(లేచి) సుల్తానులారా! మీయందరికి ఒకసలాము. మనమంతా యిక్కడికి ఒకసారిగా చేరటము బహుకష్టము. ఈ విజయనగర కాఫర్ సుల్తాన్లంతా ఏకమయి అన్ని నాశనము చేసి మనదేశాల్ మనము ఫరాఖత్ గా యేలుకోవాలా. ఇది ఆలోచనాకు సుంచి సమయమ్. ఆ రాజు మైస్వాంవచ్చి చేసింది. రేపు యుద్ధం సూరు చెయవాలా. మీవు దేమంటేమి.

గోల్కొ:—మన ఆదిల్ శహాగారికి సాలాశ్రమ తీసుకొని మన రాజ్యాలు కాపాట్టానికి కాఫర్ సుల్తానుకి మోసం చేసి అక్కడ మంత్రివేషం వేసుకునివుండాన్. మన ముఖాన రుణం చేతీర్చుకోలేం రేపు తప్పక యుద్ధం జర్గితీర్వాలా. విజయనగరంకి నాశనం చెయవాలా.

అహ:—రేపు యుద్ధం చెయటానికి నాకు యభ్యంతరం యేమీలేద్. అయితే ఒక దేశంలోవున్న హిందూ ముసల్మాన్లకి యిట్లాగ నోసునంలడాయి సేస్తే మనదేశంకి నాశనం అవుతాది. కాని అకస్మాత్ రామరాజ్ మా అహమ్మద్ నగరు అంతా ఖరాబ్ చేశాడ్ అడ్కి నాశనం నాకియిష్టం.

బేదరు:—మా బేదరుదేశం హల్లకల్లోలంచేసి దుంపదెచ్చినార్. ఆడ్నిఖుద్దీసఫయి చెయవాలా కాని ఆడ్కిసఫయి నేసి యికనుంచి హిందూముసల్మానులకీ బరాబర్ దోస్తిగా వుంటుంఫసంద్.

బీరారు:—మా బీరారు దేసంలో మసీదులన్ని సాప్ సీదాసేశార్. ఆడ్కితప్పక పంపవాలా.

ఆదిల్:—మీకీ అంతాబాగానే చెప్పినార్ ఆడిశేనల్కి బరాబరు మన ఫక్రు హామన్కోని గెల్వటానికష్టం మనమ్ కుట్రశేసి నాశనంచేయవాలా మనకీ యిప్పుడు అల్లా దయ బాగావుంది. ఫర్వానై. మీకీ అందరు ఏంచెప్తార్.

గోల్కొ:—మాకీ చెప్పేకంటె మనదగ్గిరవుండే బొమ్మన్ తారానాధుడ్కిపిల్పిస్తె ఆయన మంచిఆలోచన శెప్తార్ కోన్ హై. రేహాజర్ మే.

(బంట్రోతు ప్రవేశించును.)

బంట్రో:—హాజర్. సర్కార్ సలాం

ఆదిల్:—అరే జల్దీబొమ్మన్ తారానాధుడ్కి బులావ్.

(త్త్రైల్లి తారానాధునితోఁ బ్రవేశించును,)

(నవాబులందరు సలాముసేయుదురు)

తారానాథ్ పండిత్ జీ! ఇదర్ బైఠో.

తారా:—(కూర్చుండి) నన్నుఁ బిలిపించుటకుఁ గారణమేమి.

ఆదిల్:—మనమ్ యుద్ధంచెయ్యకుండ బల్ యుక్తిపన్ని రాజ్ సైన్యంకీ నాశనం ఏమిచేస్తె అవుతుంది?

గోల్:—బొమ్మన్ మంత్రీ! మీకీ అచ్చా ఆలోచన చెప్పాలీ.

తారా:—(ఆలోచించి) నాకొక్క యాలోచన తట్టుచున్నది. అది యేదంటిరేని మనమిప్పుడాతనికి మిగుల ననుకూలముగఁ గొన్ని యొడంబడికల వ్రాసినచో నతఁడు సంధి చేసికొనుటకుఁ దప్పక యంగీకరించును. మనము తిరిగి యుద్ధము మానుకొని యెవరిదేశమునకు వారు పోవునట్లు నటించి యీరాత్రికే ప్రమత్తులయి నిర్భయముగ నిదురనున్న విజయనగరసైన్యముపైఁబడి అందఱి నొక్కమారు చీల్చి చెండాడి జయశ్రీల నొందవచ్చును.

ఆదిల్:—అచ్ఛా మంచియుక్తిచెప్పినావ్ మీఅందర్కి తోచిన షరత్తుల్ చెప్పండి తారానాధుడ్. నీకీ వ్రాయాలీ.

(తారానాథుఁడు వ్రాయును.)

గోల్కొ:—రామరాజు చక్రవర్తిగారి సన్నిధికి. తల్లికోట యుద్ధములోవున్న నవాబులందరు సలాములుసేసి వ్రాయుసంధి షరాయత్. మాకీ ముందు పొరపాటుగామీతో యుద్ధంచెయ్యటానికి వచ్చినామ్. మాకీ మీ తోలడాయ్ చెయ్యడం మంచిదిగాదని తోచింది. మీకీ వృథాగా ఖర్చుల్ తగిలిందికాబట్టి ఖర్చుల్ కీయిస్తామ్. మీగోల్కొండదేశంలో మీకీ హక్కువున్న దేశాల్కియిస్తామ్.

తారా:—ఆ వ్రాసితిని తరువాత.

అహమ్మ:—మీ దగ్గరనుంచి వచ్చినరాయబారులు మాకీ ఎట్లా చూస్తార్ కూడా అట్లానూడవాలీ. హిందువుల్కి తురకల్కికి బరాబరు దోస్తిమే మిలాఖత్ అయి వుండాలి.

తారా:—వ్రాసితిని తరువాత.

బేదరు:—అడిగిన గ్రామాల్ బేదరు నవాబు వశం చేయడానికి తయారు వున్నార్.

తారా:—వ్రాసితిని.

బీరారు:—మీదేశంలోకి ఎప్పుడురామ్. మీదేశంలోగోవుల్కి చంపకుండా చూస్తామ్ అని వ్రాయండీ.

ఆదిల్:—మీకీ మోసంచేసినందుకు తన దేశంలో కొంతభాగం యిస్తార్ అని వ్రాయండీ.

తారా:—అంతయు వ్రాసితిని. మీరొకమారుచూచి చేవ్రాలు చేయుఁడు.

(అందరును అట్లుచేయుదురు)

ఆదిల్:—మనదగ్గిర షుబేదార్ లక్ష్మీభట్టు యీసంధినడపటంకీ తగివుండాడ్.

గోల్:—ఇంక దర్బార్ చాలించి సంధిజెండాల్ యెత్తించి మనము తయార్గావుందాము చెలో చెలో.

(తెరపడును.)

శ్రీరస్తు.

శ్రీరామచంద్రాయనమః.

తల్లికోట యుద్ధము

పంచమాంకము—ప్రథమరంగము.

తల్లికోటయుద్ధభూమి.

శ్రీధర బుద్ధిసాగరు లాతురతతోఁ బ్రవేశించుచున్నారు.

బుద్ధి:—మహాశయా! ఆక్రూరు లింత దారుణకృత్యము చేయసాహసించుచున్నారు! ఎంతమోసము చేసినారు!

ఉ. కృత్రిమసంధిపత్రము సురేంద్రుని యొద్దకుఁ బంపి సంగర
క్షేత్రమునుండి యెల్లెడల సేన మరల్చినటు ల్నటించి యా
రాత్రిఁ బ్రమత్తు లౌచు నిదురం గనుచుండిన యాంధ్రమాతృ స
త్పుత్రుల నందరన్ దునుమఁ బూనిరి క్రూరులు శత్రు లక్కటా

ఈసంధి కొసంగగూడదని మనవిజయసింహుఁడు చాలవఱకు వాదించినను చక్రధరునిమాటలే వృద్ధనృపాలుఁడు విశ్వసించి యిట్లుచేసి యున్నాఁడు.

శ్రీధరు:—ఓరీ పరమదుష్టాగ్రేసర చక్రవర్తీ! చక్రధరా! నీకంత్యకాలము దాఁపురించుచున్నది. నీద్రోహత్వంబునకుఁ దగినఫల మనుభవింతువు గాక.

బుద్ధి:—యోగీంద్రా! ఆదుష్టాత్మునిమూలమున నేమనపవిత్రసామ్రాజ్యమున కిన్ని యిక్కట్టులు చేకూరినవి.

చ. సకల రహస్యవార్తలను జారులచేత విదేశభూమినా
యకులకుఁ బంపి ద్రోహకుల నాంధ్రవసుంధరయందుఁ జేర్చి మ్లే
చ్ఛకులకు సాయమున్ సలిపి చక్రధరుండు మదాంధుఁ డాంధ్రమాఁ
తకుఁ గడగండ్లఁ దెచ్చెను గదా యతిలోభముచేత ద్రోహుఁడై

శ్రీధరు:—వానిలోపము సుంతయైనను లేదు. ఆగర్వాంధుఁడును బరమ పాపియు నగు రామరాజున కేల బుద్ధిలేదు.

మ. పరదేశీయులఁ జేర్పఁగూడదనుచున్ భావింపఁగా లేఁడొ? సు
స్థిరదేశావన దీక్షితుండవయి వాసింగాంచు శ్రీబుద్ధిసా
గరమంత్రీ! భవదీయచిత్తమెఱుఁగం గాఁజాలఁడో? ఆంధ్రరా
జ్యరమన్ సర్వము జేరంగి రామవిభుఁ డన్యాయంబుగాఁ బించెడిన్

గతించినదానికై దుఃఖించు టేల! ఇకనైనను గొంచెము జాగరూకతతో మెలఁగిన ప్రయోజన ముండు నేమో.

బుద్ధి:—సర్వము ముగించికొని వచ్చినపిమ్మటఁ బ్రయోజన మెట్లుండును. ప్రయోజనముండుటకు నవకాశమున్నచో నిట్లేల జరుగును. హా విజయనగర సామ్రాజ్యలక్ష్మీ!

సీ. చనుదెంచ నేఁటికే సైనికుండొకఁడైన
రక్షింపనిన్ను సామ్రాజ్యలక్ష్మి
ఖడ్గంబుదూసి నిన్గాపాడ నొకఁడైన
రాఁడేల ఆంధ్రసామ్రాజ్యలక్ష్మి
సాహసింపరె యేము శత్రుల నిర్జించి
రక్షింప నిన్ను సామ్రాజ్యలక్ష్మి.
మా రామరాజు దుర్మార్గంబునకు రోసి
మమ్ముఁ బాసెదవె సామ్రాజ్యలక్ష్మి

గీ. కృష్ణరాయ యుగంధర విష్ణువర్ధ
నాది పుత్రులఁ బోలు స్వచ్ఛాంధ్రసుతుల
నరయఁ జాలమి మనువీడి తరుగుచుంటె?
రాజిత విజయనగర సామ్రాజ్యలక్ష్మి.

శ్రీధరు:—బుద్ధిసాగరామాత్యా! అటుల వెఱగందెదేల.

మ. ధరణీచక్రము క్రుంగినన్ విపుల సప్తాంభోనిధుల్ పొంగినన్
గిరివర్గంబులు వంగినన్ బగిలినన్ వీక్షవీధి యీబుద్ధిసా
గరుఁడున్ శ్రీధరుఁడున్ సజీవులగుచు సంగ్రామంబునన్ నిల్చినన్
హరియింపంగఁ గలారె యీ యతులిత ప్రాజ్యాంధ్రసామ్రాజ్యమున్

బుద్ధి:—(అటుచూచి) యోగీంద్రా! యోగీంద్రా! యోగీంద్రా! అటుచూడుము అటుచూడుము. అయ్యో యింకేమున్నది.

మ. ఖరఖడ్గాముల ఘీనసంచయముతో ఖాంఖాణ సంఘాత
భీకర సోద్యస్ఫుటతుంగ భంగములతో గంభీర దుర్వారదు
ర్భర దుర్ధాంత భయంకర ప్రళయ పాథావారపుం భాతి ము
ష్కర దుశ్శాత్రవసైన్య సంఘ మదిగో గాన్పించెడిన్ శ్రీధరా!

అయ్యో! ఆ! దుష్టులసైన్య మెటుల నలుదెసలనుండి క్రమ్ముకొనుచున్నదో చూడుము.

శా. వ్యాలారాళకరాళ ఖడ్గముగ యుగ్రారణ్యమున్ జుట్టి యా
భీలాత్యాగ్రహ జృంభమాణవిలసద్వీక్షాహుతాశన్ గొల్పు నా
కాలాగ్నిక్రియ శత్రుసైన్యము మహోగ్రారాగ్ని దీపింప ను
ద్వేలోగ్రంబున నాంధ్రసైన్యమును నావేష్టించెడిన్ గాంచితే.

శ్రీధరు:---బుద్ధిసాగరా! ఇంక నాలస్యము చేసిన లాభములేదు. మనము శీఘ్రమె ఆంధ్రయోధుల నందఱి మేల్కొల్ప వలయు. ఓ! ఆంధ్రయోధులారా?

సీ. సమయమా యిది రణశ్రమఁదీర్చికొన మిమ్ముఁ
గన్నఁ బ్రామిశత్రులు దురము నెంచ
తరుణమా యిది క్రూరఖరకరాంశుల
నెఱిలలో నుంచి సైమమఱచియుండ
కాలమా యిది బుస్సనూని నిద్రింప మీ
తలలపై భారముల్ దలఁచికొనక
వేళయా యిది మీరభీతులై యాంధ్రసా
మ్రాజ్యంబు రక్షింప మఱచిపోవ

గీ. ఇంక ప్రమత్తులై నిదురింపనేల లెండు
మ్లేచ్ఛసైన్యంబు డాసెను మేలుకొండు
నిలచి భీష్మాది వీరులఁదలఁచికొండు
ప్రాణముల మీఁద భయమేల రండు రండు.

(అనుచు శ్రీధరుఁడు ప్రవేశించును.)

బుద్ధి:—ఓ విజయనగరసామ్రాజ్యపోషకులారా! ఓ ప్రఖ్యాతాంధ్ర పుత్రులారా!

మ. మనస్వాస్థ్యాంగ పవిత్రనిర్మలినసామ్రాజ్యంబుకై ప్రాణముల్
తృణముల్ గాఁగ వ్యజింపుఁ డీరిపులిదే యేతెంచుచున్నారు రె
గ్గొనుఁడీ! యాంధ్యలకీర్తినిన్ నిలుపుఁడీ క్రూరారులన్ గూల్పఁగా
కణిమన్ దాల్పుఁడు లెండు మేలుకొనిమీ ఖడ్గంబులన్ దూయుఁడీ

ఓ వీరరసపూరిత యోధవరులారా!

సీ. ఆంధ్రమాతృయశస్సు నవని పైస్థిరముగా
స్థాపించుటకు మాదిఁదలతురేని
రణకేళి ప్రోహులమనుమాడి మీ దేశ
భక్తినిఁ బ్రకటింపఁ దలతురేని
స్వాతంత్ర్యమును వీడి పగలకు లోఁబడి
యిడుమఁ బొందుటకు నూహింపరేని
మన యాంధ్రవీరుల మహితరక్తంబు మీ
ప్రతినాళమందునఁ బాఱునేని.

గీ. ఆంధ్రసైనికులార మహాత్ములార
ఖరకుఠారములను బూని యరుగుఁడెండు
ఏల యోచింతు రింక సైనమేలుకొండు
భండనోద్దండులై నిద్రనుండి లెండు.

ఛీ ఇంకను నుమత్తులై నిద్రించుచున్నారా!

మ. జననంబందరో యాంధ్రదేశమున శస్త్రాస్త్రంబులం బొందమం
బున హస్తంబులఁ దాల్పరో! మనల నిర్మూలింప నూహించి శ
త్రు నికాయంబు నరుదెంచుచున్న దదె విద్రోన్మత్తత న్మానిమే
ల్కొనుఁడీ నిశ్చలులై యరాతులను నిర్మూలింప నేగావుఁడీ.

(వెళ్ళును.)

పంచమాంకము—ద్వితీయరంగము.

యుద్ధభూమి దక్షిణదిశ

(తెఱలో రామరాజు)

చ. నిలునిలు పాఱిపోవలదు నీచుడ యోరి యవాంధ ద్రోహి నా
యలఘు పవిత్రరాష్ట్రము నంతము చేయఁదలంచి మోసపుం
జెలిమి యొనర్చి నమ్మకము చే నిటు సల్పిన నీ ఖరాసికిన్
బలియిడువాఁడ నోరి తులువా! నిలు వాగక కాచికొమ్మికన్.

అదిల్:---(ఆతురతతోఁ బ్రవేశించి తనలో) అరెరె అల్లా ఆముదుసలి రామరాజు నన్ను సమీపించుచున్నాఁడే. ఇఁక నాప్రాణములు దక్కవు. అయినను నీచెంతనే చక్రధరుఁడున్నాఁడు కదా. అతఁడు నాకు సాయపడక పోవునా! ఇప్పుడు నేను పాఱిపోవుట పౌరుషమా! అగున దేదియుఁ గాకమానదు. (ప్రకా) ఓవృద్ధరాజా! నీబలమునకుఁ దోడు వృథా ప్రలాపములేల ప్రేలెదవు.

(రామరాజు పైపద్యము చదువుచుఁ బ్రవేశించును).

అదిల్:—రామరాజా! అధికముగ మాటలాడిన నీగౌరవము దక్కదుసుమా.

రామ:—ఛీ పాపాత్మా! యింకను సిగ్గులేక తలయెత్తుకొని తిరుగుచున్నావా!

సీ. నమ్మించి నన్ను మోసమ్ముచేసిన నీకృ
తఘ్నతావృత్తికిఁ దగిన ఫలము
అనురాగమున్ జూపినను గూల్పనెంచు నీ
ద్రోహంబునకు దగ్గ మప్ఫలంబు
అవ్యాజమునను నాయాంధ్రసామ్రాజ్యంబు
ధ్వంసంబుఁ జేసిన పాపఫలము
దయవీడి గాఢని ద్రావేశులగువారిఁ
దునుము నస్త్రాహీనాళి సంసులకు ఫలము
గీ. అనుభవింతువు చూడుము యవాంధ నీవు
కాలమాసన్నమైనది కాచికొమ్ము

ప్రభుకృపై నింక నాసలు వదలుకొమ్ము
విష్ణుదేవుండు వచ్చిన విడువనుమ్ము.

(అనుచు మీదికిఁ దుముకును.)

అదిల్:---ఓరి రాజాధమా! ఇదియేటి పౌరుషము? ఒంటరిగఁ జూచి నామీఁదఁ బడుట ధర్మమా? అయినను నీవు పెద్దవాఁడవని చూచుచుంటినిగాని యితరులనైనచో నిదివఱకె తెగటార్చియుండును. నాతోడి కయ్యమునకు నీవే ముందుకాలుద్రువ్వితివి గావున నిన్నిత్తఱిఁ గడతేర్చినను దోషము కానేరదు.

(ఇరువురును యుద్ధముసేయ అదిల్‌శహా క్రిందఁ బడును.)

రామ:---(అదిల్ మీఁదికెక్కి) ఓరీ దుర్మార్గా! దుష్టాగ్రేసర చక్రవర్తీ!

ఉ. పుత్ర సముండనంచు నిను మోసము చేయనటంచుఁ జెప్పి యే
మాత్రము కొంకులేక యెవమాత్యశిఖామణిఁ బుద్ధిసాగరున్
గృత్రిమ యుక్తిఁ గూల్చి నిదురించెడి యాంధ్ర భటాళినెల్ల నీ
రాత్రివధింప నెంచిన దురాత్మ నినున్ బలిమార్చెదన్ వెసన్.

(అని నఱుకబోవును)

అదిల్:—చక్రధరా! చక్రధరా!

రామ:—చక్రధరుఁడు నీకేలసాయము చేయునురా! బుద్ధిసాగరునివలె నతనిని జంపింపఁదలచితివా? ఇంకను నీమాటలేనమ్మవలెనా. (అనినఱుకబోవును).

చక్రధరుఁడు:—(ప్రవేశించి) (రామరాజెత్తిన కత్తిని బట్టుకొని ఛీ కుచ్ఛితరామరాజా! తుచ్ఛా!

చ. క్రమముగ నాకుఁ దగన రాజ్యమునంతయు దొంగిలించి లో
భమునఁ దురుష్కరాష్ట్రముల ధ్వంసము జేసి దురాత్మ క్రూరవి
త్తమున నిజాధికారిని సదాశివరాయలఁ జంపి నిక్కు నీ
జముకడ కంపు నిక్కముగఁ జక్రధరుండు క్షణంబులో ఫలన్.

(అని భుజముపైఁ గొట్టును)

రామ:—ఓరీ ద్రోహీ! యెంతపని చేసితివిరా! ఇదిగో వచ్చి నీపని పట్టెదను, (అదిల్ శహాను మాచి) ఓరి దుర్మార్గా! నీహితుఁడు చక్రధరునికంటె నిన్నే ముందుగ యమపురికంపెదనురా! చూడుము (అని నఱకును).

అదిల్:—అల్లా అల్లా [అని చనిపోవును.]

రామ:— (చక్రధరునివంకకుఁ దిరిగి) ఛీ ద్రోహీ! చక్రధరా! యెంత పాపకర్ముఁడవురా! [అని లేవబోవును.]

చక్ర:—ఛీ వృద్ధపిశాచీ! [అనినఱుకును].

రామ:—హా ద్రోహీ చక్రధరా! [మూర్ఛిల్లును]

బుద్ధి:—(ప్రవేశించి) ఓరీ దుష్టాత్మా! చక్రధరా! యెంతపాపకృత్యము చేయు సాహసించితివిరా?

శా. రాజద్రోహీ ఖలా! శఠాత్మ! తులువా! భ్రష్టుండ మూర్ఖుండఁ స
త్తేజ శ్రీకర రాజ్యపాంసన! మదోద్రేకుండవై శుంఠవై
మా జన్మావని నాంధ్రరాష్ట్రమును దుర్మార్గంబునంగాల్చి మా
రాజున్ మోసమునన్ వధింతువుర క్రూరా! నిన్ని దే కూల్చెదన్.

అని చక్రధరుని నఱుకును.

చక్ర:—ఛీ తుచ్ఛా యెంతద్రోహము చేసితినిరా! హా పాతకీ [క్రిందపడును.]

బుద్ధి:—మదాంధా! ఇంకను చావక సిగ్గుమాలి బ్రతికియున్నావా!

సీ. జన్మావనింగూల్చు దుర్మార్గమునఁ దురు
ష్కుల మదాంధుండవై కూడినావు
దేశోపకార సందీప్తాపరు విజయ
సింహు స్వధింపఁ యోజించినావు
దు[illegible]త్రములఁబన్ని దుష్టత్వమున నన్నుఁ
జెఱబట్టఁ బెట్టుటకుఁ బ్రయత్నించినావు
దుర్మంత్రముల నరేంద్రునకీవుబోధించి
కృత్రిమసంధిఁ జేయించినావు

గీ. సదురఁగనువారిఁ ద్రుంప యత్నించినావు
ఇపుడు మోసాన నృపుఁ జంప నెంచినావు
చాలుఁ గులపాంసనా! నృశంసా! దురాత్మ!
పల్లజీవింతు [illegible] బుద్ధి మాలినీవు.

చక్ర:—హా అమాత్యశిఖామణీ! విస్తృతదేశోపకారీ! బుద్ధిసాగరా! నిశ్చయముగ నేను నా ద్రోహత్వమునకుఁ దగిన ఫలితమనుభవించుచున్నాను. అయ్యో! స్వదేశీయులేయని భావింపక నా సోదరాంధ్రులేయని కరుణలేక బుద్ధిమాలి నీతిమాలి జాలిలేక [illegible] ద్రోహినై పాపినై జనులకందఱకు నెట్టియిక్కులఁగూర్చితిని. హా ఆంధ్రమాతా! నీ సర్వస్వమును విదేశీయులచేఁ గట్టిపెట్టనెంచిన యాదుష్టుఁడితఁడే. నిన్ను ధ్వంసము చేయఁగాంక్షించిన యాక్రూరుఁడితఁడే నీ సల్లలితయశోలతికల సంహరించిన యాస్తెనుఁడితఁడే. నీపుత్రులనందఱి వంచించి వధించి నిన్ను నిర్మూలించిన యాపాపకర్ముఁడితఁడే.

హా! ఆంధ్రజననీ!

సీ. ఏద్రోహి యన్యులఁ హితులని భావించి
నినుఁ బరిమార్పయత్నించినాఁడో
ఏలోభి నిన్నుఁ గాంక్షించి నీపుత్రుల
సంపదఁ గతిసెడ నడఁచి నాఁడో
ఏపాపి నిన్నుఁ దాఁ గాపాడుటకు మాని
కుటిలచిత్తంబునఁ గూల్చినాఁడో
ఏకోపి పడి నిదంతించుసీభక్తుల
భీకరుఁడై నిశను జంపించినాఁడో

గీ. అట్టిద్రోహి లోభి యతిపాపి కోపి యీ
చక్రధరుఁడు నిన్నుఁ సంహరించి
యముని సదనమునకు నరుదెంచుచున్నాఁడు
శ్రీసమేత ఆంధ్రదేశమాత!

శ్రీ బుద్ధిసాగరా! నేనుజేసిన నేరములన్నియు క్షమింపుము. నేఁజేసిన పాపకృత్యములకు నన్ను శపించుము. మఱియొకమారు నీఖడ్గముతోఁ బొడిచి నన్ను బవిత్రుం జేయుము. తల్లీ! ఆంధ్రదేశామతల్లీ! ఇఁక నైనఁ దావాళచే మాతృదేశమును ధ్వంసించు నావంటి ద్రోహిని [illegible] గర్భమున జనింపకుండుఁగాక, ఇఁక నైన లోభమున విదేశీయులఁజేరి స్వరాష్ట్రము నిర్మూలించు నావంటి పరమచండాలురు నీ కుదయింప కుందురుగాక.

బుద్ధి:—చక్రధరా! ఇప్పుడు పశ్చాత్తాపమొందిన లాభమేమి? నీవు సర్వమెఱింగియు యిట్లు చేసితివి. ఇప్పుడు నిందించుకొనిన లాభమేమి?

చ. తెలియదొ ద్రోహి నీకు మన దేశముఁ బ్రాణములిచ్చి [illegible]గా
వలయు నటంచు నీ వెఱుఁగవా పరరాజులఁజేరి [illegible]

ధ్రులఁ బరిమార్పఁగూడదని ద్రోహముఁ గూడదటంచెఱుంగవో
తెలిసియు సర్వమీవు మన దేశము నాశముచేసితక్కటా.

చక్ర:—హా-నా-ప్రా-ణ-ము-లి-నే-యె-గి-రి-పో-వు-చు-న్న-వే-న-మ-స్కా-ర-ము-లు-(చనిపోవును).

బుద్ధి:—రామరాజు చెంతకుఁ జేరి కూర్చుండి హా రామరాజసార్వభౌమా! ఇంక మమ్ముఁ గరుణించి కాపాడువారెవరు; ఇంక మాకు దిక్కెవ్వరు. హా! సర్వసర్వంసహాచక్ర మేలు రామరాజచక్రవర్తీ! ఎన్ని రాజ్యములనో జయించి ఎందఱపరదేశీయులనో నిర్మూలించి యెంతవిమల యశస్సునో యార్జించి ఎంతకాలమో నిరంకుశముగ ధర్మానుసారముగ రాజ్యము పాలించి నీశక్తి సామర్థ్యములనెల్ల దేశక్షేమార్థమై వినియోగించి మించియున్న నీవు [illegible]దకు నీయస్థానములోనున్న యొకద్రోహిని వాతఁబడితివా! ఎన్నిసారు లీకంటకుని నమ్మఁగూడదని చెప్పినను నామాటలు వింటివా?

చ. కటకట రామరాజనృప కౌశికభానుసమానతేజ! ఈ
కుటిలుల ద్రోహవర్తనము గాంచెదు నైన నెఱుంగలేకయు
క్కటా ప్రతీపదాంధ్ర వసుధాస్థలి కీడొనరించి పెక్కుసంకట
ములఁ జెందె మత్స్మృతిసి గాంచితి దుర్గతినొంది కుందుచున్.

హా విజయనగర సామ్రాజ్య చక్రవర్తీ! నిన్ను నీడి మేము బ్రతుకుటెట్లు? అక్కటా [illegible]కాంధ్రులగతియేమి చేసితివి? (రామరాజు కళేబరము స్పృశించి హృదయముపై చేయి వేసి) ఓహో ఇంక నీతఁడు జీవించియే యున్నాడు. ఇప్పుడైనను నీతనికిఁ దగు పరిచర్యల నొనర్చినచో జీవింపఁగలఁడని తోఁచెను ధైర్యమున్నది.

రామరాజునకు విసరును.

రామ:—(మెల్లగా) దాహము దా—హము.

బుద్ధి:—మహారాజా! తెచ్చెద సేపాగుఁడు. ఇదిగో మీ భృత్యుఁడిప్పుడే స్వచ్ఛోదకము దెచ్చియిచ్చుచున్నాఁడు (వెళ్లును.)

రామ:—హా! యీ-నా-ప్రా-ణ-ములు-పో-వే-ల. ఇంక నే నేల బ్రతుకవలెను. బుద్ధిసాగరా! నాయనా విజయ సింహా! ఇంక నే నేమి చేయుదును హా! దాహము.

బుద్ధి:—ప్రవేశించి నరేంద్రా! ఇందలి జలంబు త్రాగి మీ తృష్ణ నపనయించుకొనుడు

రామ:—(నీరు త్రాగి) నాయనా! నీవెవరో నాపాలిటి దేవునివలె నున్నావు. నా ప్రాణము లింకఁ గొన్ని నిమిషములకంటె నెక్కువకాల ముండవు. నీవంతలో నాకొక సాయము చేయఁగలవా?

బుద్ధి:—భూపాలా! తమకే సాయము చేయవలెను.

మ. ధరణీచక్రము దెమ్మటన్న గ్రహసంతానంబు బంధించి మీ
చరణాబ్జంబుల ముందుఁ బెట్టుమనినన్ జండాడి ఖండించి త
చ్ఛిరకాండంబులఁ జేర్పుమంచనిన మజ్జీవంబు లిమ్మన్నఁ జె
చ్చెరఁ జేయంగలవాఁడ ధాత్రివర సీచిత్తంబెదో దెల్పుఁడీ.

రామ:—మహాత్మా! నీయనురాగము స్తవనీయము. నిర్హేతుకము. నిశ్చలము. నిష్కళంకము. నాకోరికను విశదీకరింపమందువా? ఇదిగో వినుము.

సీ. ఏపుణ్యాత్ముని దివ్యహితబోధ వినక నా
కొలువునుండి వెడలఁ గొట్టినాను
ఏమహాశయుని సత్కృత్యముల్ దెలియక
దుశ్చేష్టలని యెంచ దూఱినానో
ఏమహాత్ముని పూజితామల దేశభ
క్తి నెఱుంగలేక శిక్షించినాను
ఏయమాత్యవరుని శ్రీయాంధ్రసామ్రాజ్య
విధ్వంసి యంచుఁ గోపించినాను

గీ. అట్టియనురాగ విస్ఫూర్తి యమలమూర్తి
పుణ్యపథవర్తి గుణపూర్తి భూరి విపుల
కీర్తి శ్రీబుద్ధిసాగరమూర్తిఁ గాంచి
విడుతుఁ బ్రాణంబు లతనిఁ జూపింపుమయ్య.

బుద్ధి:—(మోకరించి) హే రామరాజభూపాలచంద్రా! అతులపరాక్రమనిస్తంద్రా.

సీ. పరమదయామతిం బఱఁగి పుత్రునివలె
విద్యాదిదానము ప్రేమమించి నారో
యీ ద్రోహకారుల మాటలే నిజమని నమ్మి
యేమిని మంత్రముల్ దూషించి నారో
తత్ప్రాణముల నైన త్యజియించి దక్షత

ఏవఁడు దేశము ద్రోహ మొనరించినాఁడో
మత్సర ద్రోహుల మోసంబుఁ గనలేక
యెవ్వాని జెలిని ద్రోహించి నాఁడో
ఏవాఁడు గాఢనిద్రావేశులైన యాం
ధ్రుల నండఱను మేలుకొలిపి నాఁడో
ఎవ్వాఁడు మిమ్ము ఖండించిన యీపాపిఁ
జక్రధరాధము జంపి నాఁడో

గీ. అట్టి ద్రోహుండు మూర్ఖుండు హంతకుండు
పరమదుష్టుండు స్వైరుండు పాతకుండు
క్రూరకర్ముఁడు కఠినుండు మీరలిపుడు
గాంచఁ గోరు నా బుద్ధిసాగరుఁడు వీఁడె.

రాము:—హా! బుద్ధిసాగరా! అమాత్యశిఖామణి! నిష్కారణముగ నీప్రవర్తన సందేహించి నిన్ను దూషించిన యీపాపిని, నిష్కల్మషుఁడవగు నిన్నుఁ గ్రూరముగాఁ గారాగారమందుంచిన యీనీచుని, యతులిత రాజభక్త్యావేశుఁడవని తెలిసికొనక సభామధ్యంబున నిన్నుఁ దూలనాడిన యీ మూర్ఖుని నింకను విడవక వెన్నంటి కాపాడఁ బ్రయత్నించుచున్నావా? ఓ మంత్రిసత్తమా!

ఉ. చండరిపుప్రకాండముల సంహరణం బొనరించి యాంధ్రభూ
మండలి బుద్ధిచేత సుసమాపము చేసిన నిన్నుఁ బాపినై
దండన చేయఁబూనిన మదాంధుఁడ ద్రోహుఁడఁ బాతకుండఁ గ్రూ
రుండఁ గృతఘ్నుఁడన్ సచివగోత్తమ! నన్నుఁ క్షమింప వేడెదన్.

బుద్ధి:—అయ్యో! మీరట్లనెదరేల! నిర్భయముగ నే సేవకుండవ్వఁడను. శిక్షార్హుఁడను. ఏలనన

తమఁ బ్రాణంబులు గల్గియుండఁగ రిపుల్ ధ్వంసింప మా [illegible]
గని కాపాడఁగలేని యీఖలుని కన్నన్ దానుజీవించి [illegible]
డి నృపుఁ గోల్పడుచున్న యాకఠినుకం [illegible] బాపి య [illegible]
త్రిని శోధించిన లేఁడు లేఁ డిలనిషృఘ్నీ! వసించఁ [illegible]

రాము:—[illegible] దోషములేక పరితపించుచున్న నాహృదయము మఱింత కల్లోలిత [illegible]! నన్ను సామ్రాజ్యమును దోర్కట్టుచుఁ గాపాడి వచ్చినది [illegible] మహానుభావుఁడవు. నీవేయట్లు నిందిం [illegible]

సీ. నీసాయమునఁ గదా నిఖిలవీరవిపక్ష
వ్యక్తుల జయింపఁగాఁ జాలినాఁడ
నీసాయమునఁ గదా నిర్మలోజ్జ్వలకీర్తి
సర్వదిక్కుల నిండఁ జల్లినాఁడ
నీసాయమునఁ గదా నిస్తులశక్తినే
ఘనరాష్ట్రములఁ గాంచఁగలిగినాఁడ
నీసాయమునఁ గదా నేఁ బ్రమై పగతుల
[illegible] ధ్వంసించనాఁడ

గీ. నీదుసాయంబు నను గదా నిర్వహించి
వేళమల్లము వృద్ధిఁ దెచ్చినాఁడ
అట్టి నిను పూరి బంధించి యంతు కేమ
ఫలిత మనుభవించితి నిధీవర్య నేఁడు.

బుద్ధి:—నరేంద్రా! మీకు నాపైఁజూపిన యమరాభ గౌరవము [illegible]!

సీ. విత్త్రైన మిమ్ముఁ గోపించిన మిన్నక
[illegible]గ యుండిన అలనాఁటి తొమ్ము
శాసనినిర్మాణ సభలందు నన్నున
న్మానంబు జేసిన నాఁటి ప్రేమ
ననుగౌరవింపంగ నా యందలము నెత్తి
నన్ను స్తుతించిన నాఁటి భక్తి
అలఘు సైకత తలంబున శయనించి యా
నందంబు నొందిన నాఁటి [illegible]

గీ. నాపు రాకృతి వక్షపుణ్యాబు వేళ
నదుభవించితి [illegible]

అహహా! మీయొప్ప ప్రేమ మీయత్యుల భక్తి
మీదు చెలిమిని మఱువ భూమిలోనయింక.

రామ:— బుద్ధిసాగరా! ఇక నాకాశ్వాసయిమ్ము. ఈలోకమును వదలుచున్నాను. హితముల్లారా! మీరెక్కడనున్నవారలోకదా? నాయనా విజయసింహా! నీవేమైతి వను న్నావో. నీదేశభక్తిని మఱువఁజాలమతల్లీ తల్లీ! ఆంధ్రసామ్రాజ్యలక్ష్మీ! నేను నీకుఁజేసిన ద్రోహంబునకు నన్నింక శిక్షింపవేల. నేనునీపుత్రులమొదలఁ జూపిన కాఠిన్యమునకునన్ను ఘోరముగ దండింపవేల? నేను నీయాకాంక్ష నిర్మల యశస్సును, నీసకల సౌభాగ్యమును నీయగణ్యసంపదలను ధ్వంసించినందులకు నన్నుఁదీవ్రముగ శాసింపవేల? శపింపనేల! ఇట్టి పాపినింకఁజీవింపనేల? ఇట్టిపరమ దుర్మార్గుడింకను మేనుదాల్పఁగనేల? హా నాపాపము.

(క్రిందఁబడును)

బుద్ధి:— హా రామరాజా! హా! విజయనగర సామ్రాజ్య పూజ్య చక్రవర్తీ! హా విమల యశోవిశాలా. హా! అపారపారావారగంభీరా! హా! సకలకళావిశారదా! హా! సజ్జన సమ్మత సన్మార్గానువర్తీ! అంతరించితివా! కనులెత్తి యొకమాఱు చూడవేల. ఇంకనునన్ను ద్రోహియని సంశయించుచున్నావా! నాయందనురాగములేదా! ఇంక మాయాంధ్రసామ్రాజ్యమునకుఁ గతియేమి యోచించితివి? ఇంక నాంధ్రుల గతియేమి. ఇంకమాపూర్వుల కీర్తి వన్నెతెచ్చువారెవరు! హా నిర్మలాంధ్ర దేశప్రసూ.

సీ. పూర్వకీర్తిసంస్కార ప్రాజ్యసామ్రాజ్యంబు
ప్రేమించినాఁడ నీ ప్రేమమును
స్వార్థదోషోద్ధతి సత్కార్యముల నైన
ఘటియించినాఁడ సత్కారణమున
దేశనాశము చేయఁదివురు విద్రోహుల
సడఁగించినాఁడ నీయాదరమున
కనుబంటి ప్రశాంతకాంతయశోకాంత
నార్జించినాఁడ నీయాశ్రయమున
అక్కటా కీర్తిసాంద్ర మహాంధ్రధాత్రి
శౌర్య నిర్జితపాశ్చాత్య సన్నుతాంధ్ర

రాజ్యహాగళోద్ధుర రామరాజచంద్ర
అరిగినాఁడవ నను విడిచిమమరపురికి.

హా! ఆంధ్రమాతా! నన్ను శత్రులబారినుండి రక్షించువారెవరు! నన్నాశ్రయించి సేవించువారెవ్వరు!

సీ. పరనృపాలక భయంకరమగు నీవెట్లు
రిపుల పాలనము సైరింతువమ్మ
అఖిల సౌఖ్యంబులనందెడి నీవెట్లు
ప్రాకట శ్రమలకోర్తువమ్మ
విమల యశస్సుచే విలసిల్లు నీవెట్లు
శిథిలరాష్ట్రింబు వీక్షింతువమ్మ
అలఘు సంపదలతో నలరుచుండెడు నీవెట్లు
భూరి దరిద్రమ్ముఁ బొందెదమ్మ
గీ. కటకటా యెట్లు ఘోర సంకటములొంది
ప్రియసుతులఁ గోలుపోయి జీవింతువమ్మ
గౌరవోపేత! సర్వ దిగంత పూత!
అతుల కీర్తి సమేత! ఓ యాంధ్రమాత.

హా! విద్యారణ్యయోగీంద్రా! మీచే స్థాపించఁబడిన యీవిజయనగర సామ్రాజ్యము నేటితో నంతరించుచున్నది. హా హరిహర రాయావనీంద్రా! నీవు ప్రేమమై పోషించిన సామ్రాజ్యము నేటితో బూదిపాలయె గదా! హా బుక్కరాయ రాజేంద్రా! నీవు సకల కష్టంబులకోర్చి సర్వరాజ్యముల గెలచి సర్వసౌఖ్యంబులఁ గూర్చిన యీ సామ్రాజ్యము నేటితో నంతమొందుచున్నది. నరసింహరాయ క్షితీంద్రా! నీ వత్యనురక్తిమై ప్రోచినదేశము నేటితో నస్తమించుచున్నది. కృష్ణరాయ సార్వభౌమా! నీవు పరదేశీయుల నిర్మూలించి గాచిన యీయత్యున్నత సామ్రాజ్యము నేటితో ధ్వంసమగుచున్నది. రామ రాజేంద్రా! నీచేతులార నీప్రాజ్య సామ్రాజ్యమును నిర్మూలించి దివికేగితివా! ఇక నేను బ్రతికిన ప్రయోజనమేమి? తనపంచప్రాణములకుఁ బ్రాణమగుమాత్రు దేశమధోగతియందుండఁగాంచి హర్షించు నావంటిపాపి తనభక్తి ప్రేమల కాస్పదమగు భూనాయకునిఁ గోలుపోయి యింకను జీవించు నావంటిద్రోహి బ్రతికియుండఁగూడదు నాంధ్రమాతకు భారముగా. హా! రామరాజా!

ఉ. సత్యమయాత్మ రాజనృపచంద్రమ రాజ్యరమాధురంధరా
నిత్యము నీదుకీర్తిని గణించి భజించుచునున్న కోర్కెతో
నత్యధికానురక్తి ఘనకార్యంబున మీ వెనువెంట నేడ మా
భృత్యుఁడు బుద్ధిసాగరుఁడు దేవ చనుదెంచుచు నున్నవాఁడొగిన్

(పొడిచికొని చనిపోవును)

పంచమాంకము—తృతీయరంగము.

(ఉత్తరదిశ)

(కోటలో విజయసింహుఁడు)

శా. ఏరా! షణ్డడదేలయాఁగు తులువా! హేయాత్మకా! దంభకా!
క్రూరా! శత్రులఁజేరి నిర్దయుఁడవై ద్రోహుండవై పాపివై
మారాష్ట్రంబును గూల్చ నెంచితివి మద్వాగ్గామదీయోగ్ర దు
ర్వారా భీల ఖరాసి ధారలను తారానాథ ఖండించెదన్.

(తారానాథుఁడు ఆతురతతోఁ బ్రవేశించును)

తారా:—అక్కటా! దైవమా! యెందఱో తప్పించుకొని యెల్లెల్లెడఁబడివచ్చి చూడ విజయసింహునిబారిఁ బడితినే. ఆహా! నాద్రోహమా! యెంత చేసితివే:

[illegible] ఆశావేశ ఘటించి శత్రులకు సాహాయ్యంబు చేయించి మ
ద్దేశంబంతయుఁ గూలిపించి చటులోద్రేకాత్ముఁ గావించి సి
ద్రాసక్తుల్ మహితాంధ్రసోదరులని ర్బంధించి దంపించిన
న్నే స్వన్యాసిని జేసి యంత్యమున ఖండింపింతువే ద్రోహమా.

హా! హృదయమా! యెంతదుష్టురాలవు. ఎట్టిదుష్కృత్యముల నొనర్చితివి.

[illegible] మానసా! స్వేచ్ఛందొరగి మోహమదకామక్రోధలోభాదిదు
ర్గుణపుంజంబున కాస్పదంబనయి గర్వోద్దీప్తతన్ గ్రుడ్డవై
ప్రాణులఁ బ్రాణనాశ చేతులార నిటు విధ్వంసంబుఁ గావించి తే
ధన నిక్లేటికిఁ బొందెదీవు తుద కుత్సాహంబు పోనాడుచున్

(విజయసింహుఁడు, ఏరా షణ్డడదేల అను పద్యము చదువుచుఁ బ్రవేశించును.)

తారా:—(తనలో) ఓహో! మృత్యువువచ్చి రాక్షసబద్ధమే. ఇంక నేమిచేసినను లాభము లేదు. ఇప్పుడు తప్పించుకొని పోవుమార్గము లేదు. కాన నాకుశక్తి యున్నంతవఱకు బోరాడెద (ప్రకాశముగ) విజయసింహా! నీ వృథాప్రలాపము లికమానుము. లేనిచో నీగౌరవము దక్కదుసుమా!

విజయ:—ద్రోహీ! తారానాథా!

ఉ. తుచ్ఛపు విత్తకాంక్షమెయి ద్రోహుఁడవై కలుషాత్ముఁడవై
మ్లేచ్ఛుల జేరి కొల్చి మతిలేక స్వదేశము చేతులారఁ గా
గుచ్ఛతవృత్తిఁ గూల్చితివి క్రూరుఁడవై కుటిలుండవై లస
త్స్వచ్ఛ యశంబు పోవిడుతువా దురితాత్మ వధింతు నిప్పుడే.

తారా:—ఏమి యూరకుంటినని యెక్కువగా వేలుచున్నవు. నోటికి బుద్ధిచెప్పెదను.

చం. బిగతనమున్నదేని యనుమానమదేటికి రమ్ము యుద్ధమా
శుగ నిపుణత్వమిత్తరినిఁ జూపుము విక్రమసాహసంబుల
త్యగణితలీలఁ జూపుమిపుడంతియె కాని వృథాప్రలాపముల్
నగుమురు గట్టిపెట్టుము గునా యిటులూరక రాగబేలవై.

విజయ:—ఓరిద్రోహీ! అధమాధమా! నీవుచేసిన చేతలకు సిగ్గుపడి తలవంచుకొనక యింకను మాటలాడుచున్నావురా! రాగమ్ము.

(యుద్ధముసేయుదురు. తారానాథుఁడు క్రిందఁబడును)

(విజయసింహుఁడు నఱుకఁబోవును)

తారా:—సర్కార్! సర్కార్! నన్నుఁగాపాడుఁడు.

విజయ:—ఓరీ మీ సర్కారెవఁడురా?

(గోలకొండనవాబు ప్రవేశము)

నవా:—(తనలో) అరే తిల్లా బొమ్మకా మంత్రికి కిడ్కి ఏకలో సఫైచేస్తుందాక్. (ప్రకాశముగా) నీకేకాసే)—

(అని విజయసింహుని కొట్టఁబోవును)

(విజయసింహుఁడు లేచును. తారానాథుఁడు పారిపోవును.)

(విజయసింహుఁడు వెంబడించును)

(జగన్మోహిని పురుషవేషముతో ప్రవేశించును)

శా. ఓరీ యెవ్వఁడవీవు మా విజయసింహుల్ మాదుసైన్యాధిపుల్
ఘోరత్వంబునఁ జూపఁగాఁ దలఁతు వీ ఘోరాంధ్ర శార్దూల దు
ర్వార క్ష్వేళ కరాళదంష్ట్రికశిఖాజ్వాలావళిం గాలుఁడం
చేరా నీవు మదించలంపఁబుర ద్రోహీ! రమ్మురాపోరికిన్.

నవా:—(బెదరి జగన్మోహినివంక తిరిగి తనలో) కోసే) వీను బడాసయితాకా ఉల్లేవున్నాడే (ప్రకా) అరేకో నీకే బద్మాష్.

జగ:—ఓరీ.

సీ. కాంతల బలిమిమై కొరఁబట్టుట కాదు
తెలమహా ఘోర యుద్ధంబు గాని
రాత్రులవచ్చి దుర్గముల బట్టుట కాదు
ఘన విక్రమ ప్రకటనము గాని
కుట్రచే శత్రులఁ గూల్పనెంచుట కాదు
శస్త్రి ఖడ్గాస్త్ర[illegible]శల[illegible] గాని
దొంగ మూఁకలఁ బంపి దోఁచుటలు గాదు
గుఱ్ఱ తూరగవరుల ఢీకొనుట గాని

గీ. ఏమటంచును స్వాంతమం దెంచినావొ
ప్రబల దోర్వీర్య శౌర్య పరాక్రమోజ్జ్వ

లాంధ్ర రాష్ట్ర ఘోర సంహారబుద్ధి
దారుణాత్యుగ్ర తీవ్ర యుద్ధంబు నీకు.

నవా:—(తనలో) నిశ్చయంగా సింహంపిల్లవలెనున్నాడే (ప్రకా) జాస్తిగా మా టల్కువస్తే నోటికి బద్ధి చెప్తాకా. నేఁ యుతే లడాయికి రా.

(ఇద్దరును యుద్ధముచేయుచు నవాబు పారిపోవును. జగన్మోహిని వెంబడించును.)

(విజయసింహుఁడు నెత్తుటఁదోఁగిన తారానాథుని జుట్టుపట్టుకొని యీడ్చుకొని వచ్చును.)

విజయ:—ఇంకనైన నీవుచేసిన చేఁతలకు పశ్చాత్తాపమొందవా?

మ. కుమతీ! శత్రులఁ గొల్చి యాంధ్రులను నాక్రోశించి బాధించి ప
త్రిమ వావిధాన్యమటంచు లోఁ దలఁచి యుక్తాయుక్తము ల్లెక్కసే
వివాల్పౌశైన యశస్సు పోనిడది పాపీ! అక్కటా మాతృదే
శము ధ్వంసించితె? చేతులారఁ గను సంజ్ఞామతండవై రిత్రవై.

తారా:—విజయసింహా! నన్ను క్షమింపుము. నేను మహాద్రోహిని. పాపిని. పరమ కిరాతకుఁడను. నాకంటె నీచుఁడు భూమండలి వెందును లేఁడు. అమ్మో ఆంధ్రమాతా! ఇట్టి ద్రోహి నీదేశమున బుట్టనేల. నన్ను పెంచఁబెట్టనేల. ధనాశాపరవశుఁడనై విదేశీయులపంచఁ గాచి యీ భువనైకసోదరసమానుఁడైయుని గ్రహింపఁ జాలక జననిరోధముఁబోవుచున్న నిన్ను పడియింప యత్నించిన యీ తారానాథుఁడు నన్ను తక్కొద్ధారకుఁడౌ గు బుద్ధిసాగరుని ద్రుంపఁ బెక్కు తంత్రములుపన్నిన యీ వీరమద్ధ్యస్తుడు—కృతిఘ్నుండు సంధి గల్పించి మాతృదేశమును ధ్వంసింపఁజేసిన యీ దేశద్రోహికిని ఎన్నటికైన శాశ్వతాంతిగల్గునా? పుణ్యలోకమబ్బునా? జన్మరాహిత్యము గల్గునా? రౌరవాది ఘోరనరక బాధలుతప్పునా? అన్నా! నాజీవము నీపైయే వదలుచున్నాను. నా కడసారి నమస్కారములుగైకొమ్ము హా! నాద్రోహము. హా నాదౌష్ట్యము. హా నాపాపము (చనిపోవును).

విజయ:—(నలుదెసలఁ బరికించి) ఏమీ మహాయాంధ్రవీరులు నలుదిక్కులఁ బరుగిడుచున్నారు! నేను శీఘ్రముగఁ బోయి మా రామరాజు బుద్ధిసాగరులను సాయపడవలె గాక (అనిలేచి) ఓయాంధ్ర వీరులారా!

శా. మేరన్ జీవములుండగానె స్థిరులై యీ శత్రుసంఘాతముం
నానానేక కఠోర శస్త్రములచే నిర్జింపుఁడీ మీరు మీ
ప్రాణాల్ పోయిన జంకకే మనదు సామ్రాజ్యంబు రక్షింపని
ర్వాణంబొందుఁడి స్వేచ్ఛభంగమునకు మీరల్ బోకుఁడీ ధీయుతుల్.

ఓ శత్రుసైనికులారా?

మ. మతితోద్వృత్తులరై మదాంధ్రభటులన్ మ్రింపంగలారే? యిదే
యిటు సింహంబువిధాన నీ జయ సింహుండుగ్రుఁడై క్రోధభీ
కరుఁడై వచ్చుచు నున్నవాఁడు మిముల న్ఖండించి యీ సత్తుటం
బుమపిరితిని నేఁడి మీ తలలు కాల్బంతుల్ కరం బాడఁగన్

(తెరలో)

మ. అకటా రామనృపాలుఁ డీల్గె సరిదుఃఖావేశముం బొందుచున్
వికలాత్ముండగు బుద్ధిసాగరుఁడు ప్రాణ్యాన్ బాసె [illegible]
చ్ఛతు తెల్లన్ జలదేశసాగరక ఘోరచ్ఛసామ్రాజ్యముల్ మీరు చూ
డక పోగానుఁడ యాంధ్రులారరిపుకాంక్షల బుద్ధతిన్ గూల్పుఁడీ

విజయ:—(విని) హా రామరాజా! హా బుద్ధిసాగరా!

(అని మూర్ఛిల్లును.)

విజయ:—(తెప్పరిలి కూర్చుండి) హా రామరాజా!

ఉ. హా! వరపాలచంద్ర! యహాహా విలసన్నుతకీర్తిసాంద్ర నిః
ర్వాణముఁ జెందితే సకలరాష్ట్రము లన్యులకొప్పగించి నిన్
గానక యేవిధాన మనఁగాఁగలవారిక నాంధ్రులెల్లనేఁ
బ్రాణముతోడ నుండఁగలవాఁడ [illegible] నిన్నుఁ బాసి రిత్తనే.

హా! బుద్ధిసాగరామాత్యా! యింక నా [illegible] మునకు దిక్కెవ్వరు!

సీ. ఎవ్వాని కృపచేత నింతటివాఁడనై
సైన్యాధిపతినై గాంచఁగలిగినానో
ఎవ్వాని [illegible] నింతనాలముదాఁక
[illegible] సేవింపఁ దివిరినాను

ఎవ్వాని రక్షింప నెంచి నాయసువుల ల
త్యము సేయు కనయంబుఁ గడఁగనాను
ఎవ్వాని దివ్యమహిత వాక్యముల విని
ఘనకీర్తిఁ బొందఁగాఁ గలిగినాను

గీ. ఎవని జనకునిభంగిఁ బ్రేమించినాను
ఎవని గురునివిధానఁ బూజించినానొ
అట్టి శ్రీబుద్ధిసాగరుఁ డస్తమింపఁ
బ్రతికియుంటిని జీవచ్ఛవంబ నగుచు.

హా దైవమా!

మ. పరదేశీయుల నుక్కడంచి యతిసౌభాగ్య ప్రభాభూరిభా
సుర శోభన్ దనరారు నీవు చటులక్షుద్రోరుదారిద్ర్య సా
గర మెట్లీదెదవమ్మ! స్వేచ్ఛవిడి శోకాక్రాంతవై యింకను
గ్భర కష్టంబుల నాంధ్రమాత! యెటు లోర్వంజాలు దత్యంతమున్

హా! యెంతటి ఘోరవిపత్తు వాటిల్లెను. మా రామరాజేంద్రుఁ డీరణరంగమునఁ గూలెనా? సర్వశత్రుమండల కంఠీరవుండగు రామరాయచక్రవర్తి యీయుద్ధముననే యంతరించెనుగా! నిరుపమాన తేజోవిస్ఫూర్తి రామరాజపృథ్వీశుం డిప్పుడు దివికేగెనా? కటా ఎంతవిపరీతము. ఎంతవిచిత్రము. అతులితదేశభక్తాగ్రామణి బుద్ధిసాగరమంత్రిగూడ మేము విడనాడెనా? ఆంధ్రమాతృప్రియతమపుత్రుండగు బుద్ధిసాగరామాత్యుండు నన్ను విడనాడిపోయెనా? హా విజయనగరసామ్రాజ్యమా! నీ సకలసంపదలం గోల్పోయి, నీ సర్వసౌభాగ్యములం బరిత్యజించి, నీ ప్రియసుతుల విడనాడి వసించుచుంటివా? రామరాజప్రభుండు లేఁడుగా? నా పరమప్రాణము బుద్ధిసాగరుండు లేఁడుగా? లేఁడా? గతించెనా? నేనింక జీవములతో నున్నానా? ఇంక నా ప్రాణము లున్నవా? హా దైవమా! భయంకరరిపుల ఘోరకృత్యముల నేనింక వీక్షింపవలయుం గాఁబోలు. హా సర్వేశా! నేనింక మా యాంధ్రమాతృ హైన్యస్థితి [illegible] లారఁ గాంచి సహింపవలయుం గాఁబోలు. [illegible] జ్వాలాభీలకఠోరనిర్ఘాత మొకఁడు నాపైఁబడి నన్ను మడియింపరాదా? దందహ్యమానోద్యద్బడబాగ్నిశిఖాకల్పితోత్తుంగ [illegible] తరంగ [illegible] భయాంభోనిధి నన్నొక్క

చూడగ ముంచివేయరాదా? కాకోదరేశ్వరోరు ఫూత్కారోద్భవ జాజ్వల్యమాన కాకోలానలజ్వాలలు నన్నుఁ జుట్టుముట్ట రాదా? భీకర క్రూర దుర్వార ఘోరగర్జాపూరిత దంష్ట్రికోజ్జ్వల మృత్యుదేవతాముఖ ఘరట్టఘట్టితుంజేసి నన్ను జర్జరీభూత శరీరుం జేయరాదా! దుర్భర దురంత దుస్తర దుర్దామ సన్నిహితకాలసూచక కాల కాలపాశములు నా కంఠమున దగుల్కొని నన్ను గతాసుం జేయరావా? ఇంకను నాజీవము లున్నదా? హా! నాదేశము. హా! నాప్రభుఁడు. హా! నామిత్రుఁడౌబుద్ధిసాగరుఁడు. (మూర్ఛిల్లును) (చివాలునలేచి) ఓరామరాజా! పోకుపోకు నీపరమభృత్యుఁడునీదాసానుదాసుఁడునీయాజ్ఞాబద్ధుఁడే. విజయసింహుని నొంటిగవిడనాడి పోవలదు. పోవుచున్నావా? నిన్ను వెంబడింపుమని చేసైగచేయుచున్నావా? ఇదిగో వచ్చుచున్నాను. ఆఁగు మాఁగుము (పోఁబోయి నివ్వెరపడిచూచుచు) ఏమది క్రోధమూర్తి భ్రుకుటీకృత వికలతవదనుండవై త్వదీయారుణనేత్రద్వంద్వమున విస్ఫులింగములు రాల నాపైఁ గటకుఁ జూపులు పఱపుచున్నావు. నేను ద్రోహిం జననియా నీ యుద్దేశము. నిన్నుఁ జేరలేననియా నీకుఁగోపము. నేను ద్రోహుండను గాను. నీవెచ్చటికిఁబోయిన నచ్చటికి నీవెన్నంటి వచ్చెదనురమ్ము. అమ్మో! మా రామరాజున కయిమతలకాయలే. ఈయన మా రామరాజుగాఁడా. ఏమీ యాశ్చర్యము. ఈతని మొండెమెక్కడికో యెగిరిపోవుచున్నదే. తలలు గిర్రునఁదిరుగుచున్నవి. రుఁయిమనినాదగ్గరకువచ్చుచున్నవి. ఇవి రామరాజ శిరంబులేనా? రామరాజునకయిగు తలలెక్కడివి? అయ్యో యా తలలుకూడ నెగిరిపోయినవే? ఎచ్చటికిఁ బోయినవి? ఎచ్చటికో! భూపాలా! నీగాంభీర్యభావద్యోతక వదనము నాకొక్కతూరి చూపింపవా! నీ నిర్మల దయారసపూరితనయనములు నాకొక్కమాఱు గనుపఱుపవా? నీ కల్పద్రుమసదృశ భుజములు నన్నొక్కసారి గాంచనీయవా? నీయభయవరద హస్తములు నన్ను వేఱొకతడవ చూడనీయవా? చండోద్దండయుత పరిపంథిపృథ్వీపాలాఖండగళోద్గండ కోటీరస్థాపితధగద్ధగాయమాన నవరత్నప్రజమండనాయమానంబులగు భవత్పాద పంకేరుహంబులు మఱలనన్నుఁ గాననీయవా? రామరాజెక్కడ, మా రామరాజు తలలేవీ! ఏఁడీమా రామరాజు? (వెతకుచున్నాఁడు) హా! రామరాజా! నన్నువీడితివా? (క్రింద పడును) (మఱలలేచుచు) వాకంద్రీ! నా సోదరా! నా సంగడికాఁడా బుద్ధిసాగరా వచ్చితివా! ఏమీ ఎచటికట్లు పరుగులిడుచుఁ బోవుచున్నావు? ఏమి యీయాతురత. నేను నీభృత్యుఁడనే. ప్రియమిత్రుఁడనే. భ్రాతృఁడనే. దాసానుదాసుఁడనే నీచేఁబోషింపఁబడిన విజయసింహుఁడను. [illegible] నెనఁజూడ వేల? ఇంతలోనన్ను మఱచితివా? కాదుకాదు నాపైనేమనుఁ గోపమా? నేను నీకెన నేలోపము చేసితి? నాతో సంభాషింపవదు. కొంచెమునిలువుము. నీమోము చూచెదను. నీపాదములు పట్టుకొనెదను. నిలువవా? పోనీ కొంచెమెల్లగఁబొమ్ము నేను త్వరితగతిని నిన్నుఁ గలిసికొందును (పరుగెత్తును) ఏఁడీ నా బుద్ధిసాగరుఁడు. ఏఁడీ మాయమాత్యశ్రేష్ఠుఁడు. ఏఁడీ నాప్రాణహితుఁడు. ఏఁడీ మాయాంధ్రమాతృ ప్రియతత

నూజుఁడు, ఏఁడీ మా దేశోద్ధారకుఁడు ఎచటికిబోయె? ఏమూలడాఁగెనో. బుద్ధిసాగరుని కత్తి అల్లదియే దేశద్రోహులకంఠనాళముల విలుంఠన మొనర్చి యఖండిత కీర్తి గాంచినది! అల్లదియే మా యాంధ్రమాతృ కంఠమున విభ్రాజితమై నెగడు కీర్తిమాంగల్యము సురక్షితముగఁ గాపాడినది! అల్లదియే దేశవాళవుల యత్యుష్ణరుధిర నిర్ఝర లహరీమాలికలఁదోఁగి తానమాడినది. యల్లదియే విదేశీయ శిరఃకాండోద్దత విస్ఫార సారమేదురసరస మేద్యఃఫలఖండభక్ష్యముల నాప్యాయనముగ భుజించినది. ఇది ఏమియింత ఈఖడ్గము వీఁడెవఁడో ధరించివచ్చుచున్నాఁడే వీఁడెవఁడు! వీనియాకృతి యింత భీకరముగనున్నదేమి? వీని నేత్రముల నగ్నిజ్వాలలు గురియుచున్నవేమి? వీని శిరోజముల నుద్దీర్ణ కాకోలానల సంతతులగు భయంకర పూత్కార సంక్షోభిత మానవానీకంబులగు ఘోరసర్పములు పెనుఁగులాడుచున్నవేల! వీని నాసికాపుటములనుండి రక్తధారలు నిరంతరాయముగఁ బ్రవహించుచున్నవేల? వీనిభీకరవక్త్రగహ్వరమున నొక్క కుసుమకోమలిని దంష్ట్రాంతముల నిఱికించుకొని యప్పళించుచున్నాఁడే (కత్తిచూసి) ఛీ ఎవఁడవురా నీవు. ఇదియా పరాక్రమము. స్త్రీహత్యాదోషమహాపాతకీ! లోకము పాపహీనమైనదని తలంచితివా. ఆర్తత్రాణపరాయణుండగు నీవిజయసింహుని ముక్కరములఁ బ్రాణములాడుచుండఁగ నేయింతటిద్రోహము చేయసాహసించితివా! ఓరీ! సిగ్గులేక నవ్వుచున్నావా! నీవు వధియించుచున్న యీ కాంతయెవ్వరు? ఏమీ యనుచున్నావు. (వినుచున్నట్లునటించి) ఆంధ్రమాతయా ఆ ఏమీ మా యాంధ్రమాత నీచేనెట్లు చిక్కెను నీవెవ్వఁడవు. (నిదానించిచూచి) నీవు చక్రధరుఁడవా! ఛీ నీ మొగము చూడఁగూడదు. ఆవలకుబొమ్ము. నన్ను సమీపింపకుము. నిన్నుఁజూచి నామొదలు కంపించుచున్నది. (వడఁకుచున్నాఁడు). ద్రోహి యిఁక నిన్నుఁ జూడఁజాలను. ఆవలకుఁబొమ్ము. పోవా ఇదిగో నిన్నేమి చేసెదనో చూడుము. (కత్తితోవట్టి పోటుగొట్టుచున్నాఁడు), ఓరీ దేశద్రోహీ! పరమఛండాలా! పొమ్మని చెప్పినను బోక నాభుజములమీఁద నెక్కుచున్నావా! లే లెమ్ము. లేవవా! నిన్నుఁ జీల్చెదను జూడుము. కత్తితో భుజముమీఁదఁ బొడిచికొనుచున్నాఁడు) (స్వప్నముతో మాట్లాడుచు) పాతకీ! యింకను నన్నువదలిపోవా! నా-గొం-తు-క-మీఁ-ద నె-క్కు-చు-న్నా-వా. హా! (క్రిందపడుచున్నాడు) పో-వే-పో-రా-నే-రా-(ఖడ్గముతోఁ గంఠముమీఁద గొట్టుకొని చనిపోవుచున్నాఁడు).

(జగన్మోహిని నిజరూపముతో ప్రవేశము.)

(విజయసింహుని మీఁదఁబడి యేడ్చుచు.)

ఉ. హా సుకుమార మారసదృశాత్యధికోజ్జ్వల చారురూపకా!
భాసుర పేశలాంగ సితపద్మదళాయత నిర్మలాక్ష నేఁ

చేసిన పాపమో కటకటా! త్రిభువనైక గృహనైక యోగతి౯
చేసిరొ౯ దలంతురే? యటుల౯ డెగటాఖ్యంబు నన్నెముందుగగా.

హా నవయౌవన పూర్ణకళాశోభితా! హా భీకరఘోర ప్రళయంకర సంగ్రామరంగ భీమోద్ధామా! హా సుకుమారమూర్తీ! కాంతా.

సీ. ధర్మమా? నాదగు కర్మమా? ఇది యేమి
మర్మమో. చెప్పవో నిర్మలాంగ
న్యాయమా? నాగతి హేయమై పోవను
సాయ మాలోచింప వా యపూర్వ?
క్రోధమా? నాపైని భేదమా? నాయప
రాధమో రయ్య నేమి నాథ కలదు?
క్రూరమా? నేఁ జేయు నేరమా? నే మీకు
భారమా నాకు నాధార మెవరు?
గీ. కోపమా? నాదులోపమా? భూపవంశ్య
పండితమా? నాదురంతమా? శాంత రూప
రోసమా? నా సుదోసమా? పేశలాంగ
అక్కటా వన్నువిడనాడ న్యాయ మగునె.

హా నాధా! యిట్టి నిర్భాగ్యురాలిపై ఆజన్మాంతము కష్టపరంపరలకే గురియగుచున్న యీ దీనురాలిపై మీరు యుద్ధరంగమునకు రావలదని యాజ్ఞాపించినను మాట వేయక మనఃప్రవేశించి మిమ్ముఁ దునుమాడ నెంచు నా గోలకొండ నవాబును బరిమార్చి మీకుఁ దగు రీతి సాయమొనర్ప నెంచి ప్రారబ్ధవశమున మిమ్ము - నా జీవితేశుని - నా ప్రాణాధిపుని - నా దైవ స్వరూపుని - నా ప్రేమాస్పదుని - నా నాధుని గోల్పోవుచున్న యీ పాపాత్మురాలిపైఁ దయ కావంతయైన దయలేదా? ఇంక నాకు దిక్కెవరు? ఇంక నాగతి యేమి? హా ప్రాణాధిపా! నా తో భాషింపరేల? నా వెతలెల్ల మాన్పఁ బ్రయత్నింపరేల? హా పేశలశరీర కుసుమ కోమలగాత్రా! వీరరసోద్రేక యోధాగ్రేసర సన్నుతగాత్రా!

సీ. పుష్పాయుధాకార! పూర్ణభక్తిని నిన్ను
గొలుచు భాగ్యంబింకఁ గలుగునొక్కొ?
సాగర గంభీర సన్మూర్తి నినుఁ జూడ
నెప్పటికైన లభించునొక్కొ

అత్యంత సుకుమార అనురక్తి నీతోడ
ముచ్చటించెడి వేళ వచ్చునొక్కొ?
కనకాద్రి సమధీర కలకాలమును నిన్ను
నెడఁబాయకుంటఁ బ్రాప్తించునొక్కొ
గీ. సద్గుణస్ఫార మీతోడ సరసఫణితిఁ
గూడి భోగింప నిక నోన[illegible]ను నొక్కొ?
బాహుబలసార యింక [illegible] నంపు
నైన నిన్నుఁ జేపట్టంగ నబ్బునొక్కొ.

కట్టా! నా మనోహరుండు లేని యీ జగంబు నాకేల? సౌఖ్యంబేల. భోగములేల ఈ శరీరమేల ఈ ప్రాణమేల. హృదయమా! నీ యుద్రేకము మానుకొనుము. పంచేంద్రియములారా! యింక మీ విధి కృత్యంబులఁ బరిత్యజించుఁడు. కాయమా యింకను సిగ్గులేక బ్రతికియున్నావా. ప్రాణములారా! నా దేహము వదలుడు. ఓ యాంధ్రయోషిద్రత్నములారా! మీ యతిపవిత్రములగు దేహములను మీ పరమపావనములగు జీవితములను మీమానసంరక్షణమునకై మీ జీవితేశ్వరారాధనమునకై మాతృదేశ పోషణమునకై దేశద్రోహసంహారణమునకై వినియోగింపుడు. స్వైరితాసుఖ సంపాదనమునకై (కత్తినిఁ జేఁబూని) ఓ కరవాలమా!

ఉ. ఎంతపవిత్రురాలవో మదీశుని రక్తకణాభిషిక్తవై
కాంతిఁ దనర్చి మించితి వకారణపూర్ణకృపారసోజ్జ్వల
స్వాంతము నూని మద్రుధిర పానము సల్పి పవిత్రఁ జేసి నా
కాంతునిఁ జేర్పవే గూరు సుఖంబులఁ గూర్పఁగదే కృపాణమా.

(పొడిచికొని పడిపోవును.)

స్వర్ణ:—(ప్రవేశించుచు) హా జగన్మోహినీ! అఁగు! మాఁకుము. నన్ను వదలి దివంబున కేఁగుచుంటివా! ఇఁక నే నీలోకమున నెవరినిఁ జూచి యానందింతును. ఎవ్వరికి నా రక్త మాంసములు వ్యయపఱచితినో, ఎవరి పరిచర్యకై నా సుఖదుఃఖములఁ జూడక మజ్జీవితము వినియోగపఱచితినో, ఎవ్వరి సౌఖ్యమునకై పడరానిపాట్లు పడితినో అట్టి నా నెచ్చెలి, జగన్మోహిని నన్నీలోకమున నొంటి విడనాడి పోయెనుగదా! నెచ్చెలీ! ఇప్పుడే కదా గోలకొండ నవాబును దునుమాడుచుండఁ గనులారఁ జూచి యానందించితి. ఇంతలో నాదురదృష్ట మెట్టుల ఘటించెను. హా సర్వేశా! నన్ను నా సఖియొద్దకుఁ గొనిపొమ్ము! నేనుబేల నై జీవింపఁజాల?

(జగన్మోహినివద్దనున్న ఖడ్గము తీసికొని) ఖడ్గమా జగన్మోహినీ విజయసింహాలం బ్రాణములం దీసితివిగదా! నీవే నా ప్రాణములను గూడం దీసివేయవద్దుగదా. గానిపొమ్ము. (అనిపొడిచికొని పడిపోవును.

(శ్రీధరస్వామి ప్రవేశము)

(విజయసింహునిపైం బడి యేడ్చుచు)

ఉ. హా విబుధేంద్ర చంద్ర సు[illegible]ర హా దురితారిమర్దనా
శ్రీవినుతోన్నతా విజయసింహసమాఖ్యనుతాంధ్ర పుత్రకా
నీవును గూలినావ? ధరణీతలమందున నాంధ్రమాతని
కేవిధినైన దర్పమున నించుక గావగ జాలవక్కటా

హా శూరాగ్రేసరా! నీవు బుద్ధిసాగరునివలె నేనన్నువిడనాడి స్వర్గమలంకరించితివా.

ఉ. హా ధరణీశచంద్ర సచివాగ్రణి హా ప్రణుతాంధ్రమాత ప్రో
త్సేకయశోధరా విజయసింహమహాశయ హా మహోజ్జ్వల
ద్యోతపరేఖలార ప్రభలొందతిప్పి దిగతించి నార్యలీ
శ్రీధరుఁ డుర్విపై బ్రతికి చేయునదెద్ది సహాయమీవుఁ డై

హా! విజయనగర రాజ్యలక్ష్మీ! యింకఁ గంటివా? నీ యీదురవస్థకు [illegible] దుష్కర్మమునకు తామ సాక్షిగదా. అనేకము భారతమాతృపుత్రులకు మహమ్మదీయ సోదరులం గూడ సోదరాంధ్రులవలెనే ప్రేమించినందుకు నీకట్టియాపద రావలెనా! నీకెట్టి దుర్దశ వచ్చెను. నీసకల భాగ్యశోభాప్రభావములెల్లఁ గోల్పోయి కంటకులగు విదేశీయుల పాలంబడితివా?

(తెరలో) హా శ్రీధర యోగీంద్రా! యింక మనయాంధ్రుల గతియేమి?

యనుచు తిరుమలరాయలు ప్రవేశించును.

శ్రీధరు:—హా! తిరుమలరాయా! నీవైనను జీవించియున్నావా? నాయనా! భయపడకుము. దుఃఖము ప్రమింగికొనుము. దుఃఖించిన లాభమేమి.

తిరు:—అయ్యా! ఇప్పుడు శత్రులు విజయనగరముఁ బ్రవేశింపఁ బోవుచున్నారు నే నేమి చేయవలెను?

శ్రీధరు:—హా విజయనగరమా! ఎన్నిదినములనుండియో సర్వైశ్వర్యంబులం బొంది జగద్విఖ్యాతిం గాంచి నానారత్నకనక సౌధాకరంబవై వెలసిల్లి నేఁటితో పరరాష్ట్రీయుల యధీనవగుచున్నావా. తండ్రీ తిరుమలరాయా! నీవు శత్రుసైన్యంబులు విజయనగరము ప్రవేశింపకమున్నె నగరముఁ జొచ్చి అందు నీకుఁ జిక్కిన యాభరణంబులు లొట్టియలపై నెక్కించుకొని యచ్చటనున్న కొలది సైన్యమును దీసికొని శత్రువులకంటఁబడకుండఁ బెనుగొండ దుర్గముఁ జేరుము. నాయనా! నా యాకడపటి వాక్యములు హృదయంగమించికొనుము.

సీ. ఈయాంధ్ర సామ్రాజ్య మెప్పటికైనను
వృద్ధికిఁ దేఁ బ్రయత్నింపవలయు.
ఆంధ్రసోదరులకు నామానసమునకు
స్వేచ్ఛనునిచ్చి రక్షింపవలయు
మనపూర్వ రాజుల మహిత యశోలత
వివిధ దేశముల స్థాపింపవలయు
గ్రహచారవశమునఁ గలిగినయట్టి యీ
మన దురవస్థను మాన్పవలయు.

గీ. ఎన్నటికిఁగాని ముసలిమానులు హిందుప్రజలు
భ్రాతృభావానురక్తులై పరఁగు వరకు
శ్రమములొందిన మనస్వరాష్ట్రమ్మునిక
వృద్ధిఁ జెందలేదనుచు భావింపవలయు.

తిరుమలరాయా! నీవిఁక నిక్కడ నిలువకుము. నేఁ జెప్పినట్లు ప్రవర్తింపుము.

తిరు:—చిత్తము సెలవిందు పోయివత్తును. (వెళ్ళును.)

శ్రీధరు:—ఏలయాంధ్రరాష్ట్రమునకిట్టి యధోగతి సంభవించె? ఏటికి నా పవిత్రాంధ్రసోదరులకిన్ని యిక్కట్టులు వాటిల్లె? మా యాంధ్రులేమి యపరాధులుకారా? నాకేదేని యొకరియెడ ద్రోహము దలంచి యెట్టి పాపము చేసిరో దివ్యదృష్టిం దెలిసికొందుఁ గాక! (ఆలోచించి) ఓహో తెలిసినది. తెలిసినది. ఓ భారతవీరులారా! ఓ దేశోద్ధారకులారా! మాతృదేశభక్తులారా! మీరు చేసిన దుష్కృత్యములు దెలియఁజేయుదు వినుఁడు. నా విన్నపము నాలించుఁడు. మీరుచేసిన ద్రోహము పాపఁగరికించిన మీకు స్వప్నమునందైనఁ దెలియుచున్నదా? మీ యపరాధములు మీకుఁ దెలియుచున్నవా? మీకింతగాను రక్తు

[illegible] నేల్చోనము తెల్పియుంటిని మీకు బోధ సేయుచున్నా! మన దేశము [illegible]
[illegible] భావించి యత్నించుచుంటిరా? [illegible]
[illegible] గావించితిరో [illegible] గ్రహించితిరా! [illegible]
[illegible] భారత మాతృసంతతి కాదా! మీ కులము [illegible]
[illegible] పవిత్ర భారతదేశమున జనించలేదా? [illegible]
[illegible] మీరు వారిని [illegible] జూచుచున్నారా? మీ సోదరుల [illegible]
[illegible] నివసించుచుంటిరా! మీ ప్రభుడగు రామరాజు గారికి [illegible]
ర్చను. తప్పుల మాతవిప్రజలకు మీరమరలిపించుచున్నారా! [illegible]
వున మీ మహమ్మదీయ సోదరులను ద్వేషించనందులకు [illegible] మీ దేశీయుల
[illegible] భావించనందులకు [illegible] తప్పదు.
అందువల్లనే మగిడి [illegible] ఇంక నైన
[illegible] ఇంక నైన [illegible]
[illegible] పశ్చాత్తాపమొంది [illegible] నోరుచున్నాము.

[illegible] ఇంతియే కాక మీరొనర్చిన మహాపాపము [illegible] మీ
[illegible] చెప్పెదను [illegible] మీ
[illegible] మీ దేశీయసోదరులగు [illegible]
[illegible] పవిత్రమానవులకో [illegible] మీరతి హీనముగా జూచుటలేదా?
[illegible] సంఘమునుండి [illegible] మీ దగ్గరకు జేరనీయక వారిని [illegible]
[illegible] వారికి [illegible]
[illegible] గణించి సర్వజీవకోటి [illegible] నీచాతినీచ
[illegible] బహిష్కరించుటలేదా! వారిని జండాలురని [illegible]
పిలుచుట లేదా! మీ గ్రామములోనికి [illegible]
[illegible] జీవహింస [illegible] మీ గ్రామములు మీ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

స్వాతంత్ర్యమునకై భగవంతుడు పలుమారవతారములెత్తిన యీ [illegible]ర్తమున
నుద్భవించిన మీరాయిట్టి [illegible]. అత్యద్భుతశక్తియుక్తులగు ధర్మ[illegible]
[illegible] మీరొ [illegible] మార్గమువల్ల [illegible], అ
హింసాధర్మ విరోధకుండగు గౌతమబుద్ధుండవతరించిన దేశమున జనించి అద్వైతమతస్థాప
కులగు శంకరాచార్యులుద్భవించిన పుణ్యభూమిని నివసించుచు వైష్ణవమతప్రచారకుండ
గు రామానుజాచార్యుడు జన్మించిన రత్నగర్భయందావిర్భవించి, సర్వమత సమానుండగు నా
నక్ ప్రముఖుడు సంచరించిన పావనవసుంధర విలసిల్లుచున్న మీరాయిట్టి దుష్కృత్య
ములొనర్చుటకు నొడిగట్టుకొనవలసినది. మీరొనర్చిన యీ దురితములకు మీరు తెలి
సియో తెలియకయో చేసిన యీపాపములకు మీరుగాక మీసంతతివారుగూడనెన్ని
యిడుమల గుడువవలయునో మీకు తెలియునా? [illegible]ంపర చే హింసింపబడవలయు
నో యోచించితిరా! [illegible]ండలకు దాస్యమొనర్పవలయునో గ్రహించితిరా? ఎంతకాల
ము దుఃఖవారాశి మునుగవలయునో విచారించితిరా? మీరింకఁ గనీసము [illegible]
బది సంవత్సరములు గాని దాస్యవిముక్తులు గారు. అంతవఱకు మీరొనరించిన పాప
ఫల మనుభవింపక తప్పదు. అప్పటి భరతవర్షమున నూతనశకమొం దుదయింపగల
దు. అప్పుడే మీదాస్యవిముక్తికై భగవంతుడు వేఱొక యవతారము దాల్చును. మీ
పాపముల నిప్పటికైన మీకన్నీటితో గడుగుడు. మనుజనింపబోవు నాభగవా
నుని యనుగ్రహము వడయుటకై యిప్పటినుండియైన మీరుచేసిన చేతలకు సిగ్గుపడి
ధర్మపథమున జనుటకు యత్నింపుడు. మీ మహమ్మదీయ సోదరుల ప్రేమింపుడు. మీ
పంచమ భ్రాతలను ప్రేమతో దగ్గఱించుటకు బూనుకొనుడు. మీ రెప్పటికి నన్యుల
మాటలవిని మోసపోకుడు. మీరాప్తపాంసనుల మీ ఖరకరవాలబలము [illegible].
దేశద్రోహులు దేశమునచేర్పకుడు. ఇదియే నాదివ్యదృష్టికి గోచరించుచున్న రహస్య
ములు. నాయెంపుల కిలోకమున నుద్భవించితినో యాపని యిదివరకే సమాప్తమైనది. ఇం
క నేనుండియు మా దేశీయులకేరీతిని సాయముచేయ జాలను. కావున నా భౌతి
కదేహము నిష్ప్రయోజనము. ఇంక నే బ్రతికి లాభమేమి? ఓ ఖడ్గమా? (కత్తిని
[illegible]బూని).

మ. గురుతర మాతృదేశమును గూల్చెడి ద్రోహుల సైచు నాంధ్ర
దర్శుల యవస్థఁ జూచి వసుధాధిపు దుర్మరణంబుఁ గాంచి దు
ర్భర పరితాప మొంది ధృతిఁ బాయక పొంపిరిపోవుచున్న యీ
పర మనికృష్టు శ్రీధరుని స్వర్గముఁ జేర్పఁగదే కృపాణమా!

(పొడుచుకొని పడిపోవును)

సమాప్తము.

శ్రీరామచంద్రార్పణమస్తు.

Saraswata Niketanam Vetapalem
Acc. No.

కళాకల్పవల్లి గ్రంథమాల.

వెలకు సిద్ధముగ నున్న [illegible] గ్రంథములు.

బ్రహ్మాండపురాణము [illegible] పద్యకావ్యము	1—4—[illegible]
[illegible] విజయము. [illegible] నాటకము, [illegible] కథ.	0—3—[illegible]
[illegible] చరిత్ర [illegible]	0—[illegible]
[illegible] పద్యకావ్యము.	0—[illegible]
[illegible]	0—2—[illegible]
[illegible] నాటకము.	0—3—[illegible]
[illegible] శతకము.	0—1—[illegible]
[illegible]	0—1—[illegible]
[illegible]	0—1—[illegible]
[illegible]	0—[illegible]
[illegible]	0—5—0
[illegible]	0—4—[illegible]
[illegible]	0—2—0
[illegible]	0—2—0
[illegible]	0—4—0
[illegible]	0—10—0
[illegible]	0—[illegible]
[illegible]	0—8—[illegible]
[illegible] విజయము, [illegible]	0—8—0

[illegible] కళాకల్పవల్లి గ్రంథమాల,

[illegible] అని వ్రాయవలెను.

END OF TITLE